Sri P. V. G. Raju : When the Deputy Inspector of Schools, Kanakal, visited the Higher Elementary School, Guntakal, on 2-5-1963,the students on roll were 3,5 and 1 respectively in ClassesVI,VIIandVIII and as the strength was very uneconomical he recommended immediate closure of those classes. But he was asked to watch the position with the hope that the strength will improve, and to submit another report in the matter. The Deputy Inspector again visited the school on 10-7-1963 and found that the position had not improved. Further, there is another Middle School at Bommonaval within a distance of one mile running with equally uneconomic strength and not a single pupil was being sent to appear for the VIII Standaad Public Examination for the last five years. It was considered by the local District Educational Officer that continuance of Higher Elementary classes at Guntakal was a sheer waste of public funds and the Zilla Parishad was therefore asked to close down those classes. But as it was the middle of the school year the closure of the classes was not actually given effect to and the Secretary, Zilla

Parishad, has asked the District Educational Officer to consider the position and send a report again in the middle of June, 1964. The question of closing these classes will therefore be considered by about the beginning of next school year according to the then existing conditions.

Re: The Water-supply and Drainage Scheme for Eluru Town.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : అధ్యక్షా! ఏలూరు వాటర్ supply డ్రైనేజీ స్కీము విషయాన్ని ఇప్పుడు మీద్వారా తెలుపుతున్నాను. ఈస్కీమ్ ప్రపోజల్స్ పంపించి estimate కోసం తాపత్రయపడటం అనేకసార్లు అయింది. ఈ స్కీమ్ ప్రధాన భాగం పూర్తి చేయకుండా చాలవరకు కాలయాపన జరుగుతోంది ముఖ్యంగా మంచి నీటికి సంబంధించిన స్కీమ్. ఇది 1942 సం॥రం 60వేల జనాభా కలిగివున్నప్పుడు సృష్టించబడింది. అయితే ఈనాడు ఒక లక్ష జనాభావరకు దాటిపోయింది 63 సం॥రం వచ్చింది. అందుచేత నీరులేక ఎంత ఇబ్బంది వుంటుందో, ఎంత అవస్థ వుంటుందో వేరే స్పష్టముగా చెప్పవలసిన అవసరములేదు. అందులో ఈనాటి అంచనా ప్రకారము మనిషికి 9 గ్యాలనులవస్తే అవికూడా ఎందుకూ సరిపోదు. అందుచేత ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా Grants కోరకుండా వాటిని ప్రత్యేకంగా అభ్యర్థనచేయకుండా మునిసిపాలిటీ తనంతతాను డబ్బు ఇస్తానని పదేపదే వ్రాసినప్పటికిని ఆ స్కీమ్ విషయంలో ఏమీ శ్రద్ధ తీసుకోకుండా వున్నారు: ఒక సం॥రం Sanction వస్తుందని మరొక సం॥ ఆలోచనలో వుందని ఇట్లా ఒక్కొక్క ఆలోచనకు ఒక్కొక్క సం॥రం జరుగుతోంది. ఎప్పుడైతే టెక్నికల్ Sanction అయినదో రెండు నెలలలో 4 లక్షల రూపాయలు కట్టివేసినాము. మరొకసారి డబ్బు కట్టమంటే వెంటనే డబ్బుకట్టినాము. ప్రభుత్వము డబ్బు కట్టమన్నప్పుడు కొంత ఒకనెల అటుఇటు కట్టినప్పటికికూడ అస్కీమ్ ఎక్కడిది అక్కడనే వుండిపోయింది కనుక ఈ విషయాన్ని మీదృష్టికి తీసుకరాదలచినాను. ఒక సం॥ క్రితం Tenders పిలిచారిన్నారు కాని ఆ Tenders ఏమైనవో తెలియదు ప్రధానభాగమైన ఫిల్టర్ బెడ్ వుంది. ఆ Filter bedకు ఇంకా విఘ్నేశ్వరు పూజకాలేదు ఎప్పటికప్పటికీ మట్టి తీసి analysis చేస్తున్నామని analysis analysis అనే శ్లోకం తప్ప ఇంతవరకు ఏమీ జరగలేదు. ఈ పద్ధతి ప్రకారం చేసినట్లు అయితే ఒక శతాబ్దము అర శతాబ్దము పడుతుందేమో తెలియదు. చుట్టు ఏరులు వున్నవి, కాలువలు వున్నవి. There is water every where but not a drop to drink there. That is the real position. అందుచే ఈ విషయాన్ని మంత్రిగారిదృష్టికి తీసుకరాదలచినాను. డ్రైనేజి చాల పెద్ద స్కీము దీనిమీద ప్రత్యేకంగా పన్నులువేయడం జరిగింది, ఈ విషయం ప్రజలంతా చాల

గోలచేయుచున్నారు. ఊరంతా కంపువాసనతోను రోడ్లన్ని నానావిధాల పాడైపోవడం జరుగుతోంది. అందువలన ప్రజల ఇబ్బందులు చెప్పవీలులేదు. అయితే ప్రజలు ఈబాధ లన్నీ పడుతూకూడ పన్నుకట్టుతున్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఈ స్కీము complete చేస్తుందని అడిగితే స్కీమ్ completed అయినదని మాత్రము reply వస్తుంది. ఆ reply నాదగ్గర వుంది. దీన్ని బాగ భూతద్దములో చూస్తె ఆ reply లో completed అని అర్థము వస్తుందికాని complete కానేలేదు. Treatment works వున్నవి. Treatment works కానప్పుడు అవి మునిసిపాలిటీకి hand over చేయనప్పుడు complete అనే అర్థముకూడ తెలియదన్నమాట కనుక ఈ స్కీమ్ ఇంకా పూర్తి కాలేదు. Main work, Treatment work అవిధము గానే వుండిపోయినవి సంక్రితము టెక్నికల్స్ అన్ని వచ్చినవని చెప్పినారుగాని ఇంత వరకు ఒక పుల్లకూడ పెట్టకుండా అలాగే వుంది. ఇప్పుడు అదనపుపన్ను ప్రజలు ఇస్తున్నారు కాని ఏ విషయంకూడ ప్రయోజనములేకుండ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందుచేత దీన్ని ఒక Gravityగా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రజలలో ప్రతియొక్కరిలో భయం కలుగుతోంది. ఈ స్కీమ్ fail అయి పోయిందనీ, ఈ స్కీమ్ జరగదని ఈ స్కీమ్‌లో చాల లోపాలువున్నవని ప్రజలలో భయం కలుగుతోంది. ఈ సందర్భములో పెద్ద పెద్ద Engineerలు తమ నైపుణ్యా న్ని ప్రదర్శించినారు గాని ఇక్కడ బెజవాడలో water స్కీమ్ fail కావడం అక్కడ డైనేజి స్కీమ్ విషయం అను మానాన్నిగూర్చి Paperలో రావడం జరుగు తోంది. ప్రజలకు నమ్మకము పోయింది. కనుక వాళ్ళకు ధైర్యం కలుగజేయడానికి ఈ స్కీమ్ తొందరగా చేయడానికి తగిన చర్యలు వెంటనే తీసుకొనవలసిన అవసరము ఎంతైనావుంది. ఈ ప్రసవవేదనను దాదాపు ఏడు సంవత్సరములనుంచి ప్రజలు అనుభ వించుచున్నారు. ఇకముందు పడడం చాల దుర్లభము. ఇక భరించడం చాల కష్టము అని అర్థము చేసుకోవలయును. మంత్రిగారుకూడా ఈ విషయాన్ని అర్థముచేసుకొని ప్రజలయొక్క వేదననుండి తప్పిస్తారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆలపాటి వెంకటరామయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విష యములో మామూలుగా ప్రసవవేదన పడినతరువాత చక్కని బిడ్డ పుడుతాడని తెలిసి కొనవలెను. ప్రస్తుతం ఏలూరు మునిసిపాలిటీలో అమలులోనున్న మంచినీటి సరఫరా పథకము రోజుకు 9 లక్షల గ్యాలన్ల నీటిని సరఫరా చేయగలుగుచున్నది. కాని ప్రస్తు తము వున్న జనాభాకు సరిపోవుటలేదు. అందువలన రోజుకు 6 లక్షల గ్యాలన్ల నీటిని సరఫరా చేయగలుగు rapid gravity filteration plantను ఏర్పాటుచేసి ప్రస్తు తపు నీటి సరఫరాను రోజుకు సుమారు 15 లక్షల గ్యాలన్లకు పెంచవలయునని ఉద్దేశింప బడినది. ఏలూరు పట్టణ మంచినీటి సరఫరా అభివృద్ధి పథకమునకుగాను 5 లక్షల రూపాయలకు ప్రభుత్వం 1960 సంవత్సరం డిసెంబరునెలలో ఎడ్మినిస్ట్రేటివు శ్యాంక్షను ఇచ్చినది ఏలూరు మునిసిపల్ కవున్సిలు వారిచే 30—3—1961 తేదీన ఒక లక్ష

రూపాయలు 25—8—1962 తేదీన ఒక లక్ష రూపాయలు ఏలూరులోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేయబడినది. మొట్టమొదటిసారిగా మంజూరు చేయబడిన ఎస్టిమేటును ఏర్పాటుచేయుటకు ఉద్దేశింపబడిన మోడల్ కు పైపు ఫిల్ట రేషను ప్లాంటు ఇంకనూ అభివృద్ధి పరిశోధన స్థాయిలోనే ఉండుటవలన దానిని కన్వెన్షనల్ పైపు ఫిల్టరు ప్లాంటుకు మార్చవలసివచ్చినది. ఈ కారణంచేత పై మొత్తం చెల్లింపబడిన తక్షణమే ఈపనిని ప్రారంభించుటకు వీలుపడలేదు.

చీఫ్ ఇంజనీరుగారు Conventional type filters ఏర్పాటు చేయుటకు గాను మరల రివైజ్డు ఎస్టిమేటును 6 లక్షల 26 వేల రూపాయలకు పంపడం, దానిని ప్రభుత్వం 1962వ సంవత్సరం నవంబరు నెలలో మంజూరుచేయడం జరిగినది. ఫిల్టరు బెడ్సుకు అవసరమైన యంత్రపరికరములకు సంబంధించిన టెండర్లు "క్యాండీ ఫిల్టర్సు" అనే కంపెనీవారిని నిర్ణయించబడినది. ఫిల్టరుబెడ్సుయొక్క సివిలు పనులను చేయుటకు టెండర్లువచ్చినవి. కాని వాటి అదనపు పెర్సెంటేజి (ఎక్సెస్ పెర్సెంటేజి) చాలా ఎక్కువగా నున్నందువలన రెండు పనులనూ ఒకేసంస్థ చేసినచో ఆలస్యంలేకుండా పనులు జరుగుననే ఉద్దేశముతో, సివిల్ పనులను నిర్వహించుటకుగాను తమ రేట్లను తెలుపవలసినదిగా "క్యాండీ ఫిల్టర్సు" కంపెనీవారికివ్రాయడం అందుపై వారు సివిలు పనులను నిర్వహించుటకు ముందుకు రాకపోవడం జరిగింది. ఈ కారణంవల్ల 26—12—1963 తేదీ ఆఖరుతేదీగా నిర్ణయిస్తూ సివిలు పనులను చేయుటకు మరల టెండర్లు పిలువబడినవి. పబ్లికు హెల్తు ఇంజనీరింగు డిపార్టుమెంటు వారు ఆ టెండర్లను పరిశీలించి తుదినిర్ణయం చేసినతరువాత ఈపని ప్రారంభింపబడును. ఇకమాత్రం ఆలస్యం కాకుండా పనిని ప్రారంభించవలసినదిగా చీఫ్ ఇంజనీరుగారిని అడగడం జరుగుతున్నది. ప్రభుత్వం ఏలూరు పట్టణ మురుగునీటి పారుదల పథకపు మొదటి స్టేజికిగాను 35 లక్షల 4 వందల రూపాయల ఎస్టిమేటుకు 1956వ సంవత్సరం జూలై నెలలో ఎడ్మినిస్ట్రేటివు శాంక్షను యిచ్చియున్నారు. ఈ పథకం 1964 సంవత్సరం మార్చినెలాఖరుకు పూర్తి చేయవలయునని తమ కార్యక్రమము ప్రకారం ఉద్దేశింపబడినదనియు, ఒక్క ట్రీట్ మెంటు పనులుతప్ప ఈపథకమునకు సంబంధించిన మిగతా పనులన్నీ పూర్తియై పోయిన వనియు చీఫ్ ఇంజనీరుగారు నివేదించినారు. ట్రీట్ మెంటు పనులకు సంబంధించిన మెకానిక్కు సామగ్రికిగాను టెండర్లు పిలువబడినవి. ఒక టెండరుమాత్రమే వచ్చినది. అది ప్రభుత్వ పరిశీలనలో నున్నది. మెకానికల్ సామగ్రికి సంబంధించిన టెండర్ల విష యంలో తుదినిర్ణయం చేయబడినతరువాత ట్రీట్ మెంటు పనులు ప్రారంభించబడును. భూసేకరణ సందర్భములో కొంత ఆలస్యం జరుగుటవలన ఈపనిని త్వరలో ప్రారంభిం చుటకు అవకాశం లేకపోయినది. ఏవిధమైన ఆలస్యం లేకుండా ఈపనిని నిర్వహించ వలయునని చీఫ్ ఇంజనీరుగారు కోరబడినారు.

re :- Construction of Thatipudi Reservoir on the Gosthani River

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : అధ్యక్షా, విశాఖపట్టణము జిల్లా లోని గోస్తనీ నదిమీద ఒక ప్రాజెక్టు నిర్మాణము చేసి ఆ ప్రాంతములో వున్న ప్రజల

అవసరాలు తీర్చాలని చెప్పినాము.గత 30.40 సం.ల నుండి ప్రజలు కోరుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. కనుక అక్కడ గోస్తని నది మీద ఒక రిజర్వాయర్ నిర్మాణం చేసేందుకు గాను ప్రభుత్వం నిర్ణయం చేసింది. నిర్ణయం చేస్తామని చెప్పడంతో సరిపోదు అనేక సం.ల నుండి అనగా తాత ముత్తాతలనుండి ఏ పొలాలకు నీటి సదుపాయాలు కలుగుతున్నవో ప్రస్తుతం ఆయన భూములకు కూడ నీరు లభించకుండా వుండే పరిస్థితి ఏర్పడిందన్న భయం ప్రజలకు కలుగుతోంది. అందులో దీనికి తోడు మంత్రిగారు ఆ ప్రాంతము దర్శించిన సందర్భములో ఒక public meeting లో మాట్లాడుతూ Existing ఆనకట్టకు నీరు సక్రమముగాని పరిస్థితి ఏర్పడవచ్చునని చెప్పినారు కాని Existing ఆనకట్టకు నీటి సదుపాయాలు చేసే పూచి ప్రభుత్వానికి వుందని మనవి చేస్తున్నాను. అందుచేత రిజర్వాయర్ నిర్మాణము చేసేటప్పుడు కొన్ని కాలువలు మునిగి పోయే పరిస్థితి ఏర్పడుతుంది. గనుక వాటి ఏర్పాట్లు చేయాలని ప్రజలు ఆందోళన పడుతున్నారు. అందుచేత మంత్రిగారు ప్రజలలో కలిగిన ఆందోళన తగ్గించుటకు తగిన ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటరామయ్య : అధ్యక్షా ! విశాఖపట్టణం నీటి సరఫరా అభివృద్ధి తాడిపూడి రిజర్వాయరు పథకము 1961 మార్చి నెలలో మంజూరు చేయబడినది. దానికి అయ్యే ఖర్చు 4 కోట్ల రూపాయలు అంచనా వేయబడింది. ఈ పథకము తాడిపూడి వద్ద గోస్తని నదికి అడ్డముగా ఒక dam నిర్మించి వర్షాకాలములో అనవసరముగా వృథా అయ్యే వరద నీటిని మాత్రము రిజర్వాయరులో నిలవ చేయడానికి ఉద్దేశింపబడింది. ఆ విధంగా రిజర్వాయరులో నిలవ చేయబడు నీరు విశాఖపట్టణానికి రోజుకు 100 లక్షల గ్యాలన్ల చొప్పున మంచినీటి సరఫరా చేయడానికి ఉపయోగపడుతుంది. నిలవచేయబడే వరద నీటితో సాగుచేయబడే భూములు గోస్తని నది క్రింద లేవు. మామూలుగా ఎప్పుడు వున్నటువంటి ప్రవాహపు నీటితోనే ఈ నది క్రింద కొన్ని భూములు సాగుచేయబడు చున్నవి. ఈ వరద నీటిని నిలవ చేయడమే గాని, మామూలుగా నదిలో ప్రవహించే ప్రవాహపు నీటితో ఈ పథకానికి ఎట్టి ప్రమేయము వుండదు. అందువల్ల ప్రస్తుతము ఈ నది క్రింద భూమిని సాగుచేసుకొనే వారి హక్కులకు ఏమీ భంగము కలుగదు. మొదట 282 అడుగుల ఎత్తు గల రిజర్వాయరు అని నిర్ణయింపబడి దర్మిలా 297 అడుగులకు దానిని పెంచడానికి నిశ్చయింపబడింది. అట్లా చేయడం వల్ల ఎక్కువ నీరు నిలవచేయ బడి అత్యవసర పరిస్థితుల్లో అనావృష్టి తదితర క్షామములు సంభవించినప్పుడు ఉపయోగ పడగలదు. ఈ ఎత్తు పెంచడానికి నిర్ణయించబడిన తర్వాత 4 కోట్ల 57 లక్షల రూపా యలు రిజర్వాయరు Estimation దాని నిర్మాణానికి గాను Administrative Sanction ఇవ్వబడింది. అందు నిలవ చేయబడిన నీరు నానాట పెరుగుతున్న విశాఖపట్టణానికి చుట్టు పట్ల వున్న ప్రదేశాలకు మంచినీటి సరఫరాకు ఉపయోగపడు తుంది. విశాఖపట్టణము పరిశ్రమల స్థాపనకు కావలసిన మంచి సౌకర్యములు కలిగినటు వంటి పెద్ద రేవు పట్టణము. పట్టణము పెరుగుతున్నది. సరిపడునంత త్రాగు నీరు లేక

పోవడము విశాఖపట్టణానికి ముఖ్యమైన లోపాలలో ఒకటై వున్నది. ఈ రిజర్వాయరు నిర్మాణము పూర్తిఅయి నీటిని నిలవచేయడానికి సిద్ధము చేయబడిన తరువాత ప్రస్తుతము గోస్తవి నది క్రింద భూములను సాగుచేసుకొనుచున్న రైతుల హక్కులకు భంగము వాటిల్లని విధంగా నదిలోని నీటిని నిలవచేయడానికి అవసరమైన నిబంధనలు జారీ చేయబడును.

PAPERS LAID ON THE TABLE

Amendment to the Andhra Pradesh Khadi and Village Industries Board Rules, 1968 made in G. O. Ms No. 1643 Industries dated 17-10-62.

The Minister for Industries (*Sri M N. Lakshminarasaiah*)

I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Khadi and Village Industries Board Rules, 1958, made in G. O. Ms. No. 1643 Industries dated 17 th October, 1962 as required by clause (h) of sub-section (2) of section 28 of the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958 (Act IV of 1959)

Amendments to the Andhra Pradesh Housing Board Rules, 1959 under Section 70 (3) of the Andhra Pradesh Housing Board Act, 1956

శ్రీ ఎ. వెంకటాృమయ్య : అధ్యక్షా ! 1956 వ సంవత్సరము ఆంధ్ర ప్రదేశ్ Housing Board చట్టము, 1956 వ సంవత్సరము చట్టము నెం 46, దీని 70 వ సెక్షన్ యొక్క Sub-Section (3) ప్రకారము 1959 వ సంవత్సరములో తయారుచేయబడిన ఆంధ్రప్రదేశ్ Housing Board నిబంధనలకు జారీ చేయబడిన కొన్ని సవరణలను ఈ సభ ముందు వుంచడానికి మీ అనుమతిని కోరుతున్నాను.

Mr. Deputy. Speaker : Papers laid on the Table.

Presentation of the Report of the Committee on Estimates (Second Report of the Third Legislative Assembly) on the Co-operative Sugar Factories for the year 1963-64.

Sri T. V. Raghavulu : I beg to present the Report of the Committee on Estimates (Second Report of the Third

Legislative Assembly) on the Co-operative Sugar Factory in for the year 1963-64"

Mr. Deputy Speaker : Report presented.

GOVERNMENT BILLS

The Andhra Pradesh Criminal Law Amendment Bill, 1963.

Sri K Brahmananda Reddy (On Behalf of the Chief Minister) :

I beg to move for leave to introduce the Andhra Pradesh Criminal Law Amendment Bill, 1963.

Mr Deputy Speaker : (Pause) Motion moved.

Mr. Deputy Speaker : The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Criminal Law Amendment Bill, 1963"

The motion was adopted.

The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1963.

Sri K. Brahmanda Reddy : I beg to move.

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1963 be read a first time."

Mr. Deputy Speaker : Motion moved.

(Pause)

You would like to say any thing.

Sri K. Brahmananda Reddy :— It is a formal matter.

శ్రీ టి. నాగిరెడ్డి : ఇది formal matter అని చెప్పారు మినిష్టరుగారు. Final Stage కి వచ్చాం కాబట్టి formal matter యే ఆ sense లో final stage కి వచ్చినప్పటికి నేను ప్రభుత్వమువారి దృష్టికి కొన్ని ప్రధానమైన విషయాలను తీసుకురావలెననే ఉద్దేశ్యంతో ఈ సందర్భములో మాట్లాడాలని కోరుకుంటున్నాను. మనము ఇప్పుడు ప్లానింగులో Third year లో వున్నాము. Third year లో వుండే అప్పటికి ప్లాను ఏ విధంగా అమలు జరుగుతుంది ? అందులో మనము ఖర్చుపెట్ట వలసిన విషయాల్లో వేటివేటికి మనము ఖర్చుబెట్టి ఏమి సాధించబోతున్నాము? ఎందులో మనము కొదవబడుతున్నాము ? ఈ కొదవ బడుతున్నటువంటి ప్రధాన విషయాలను, ఏ విధంగ పూర్తిచేసుకోగలము. అందుకుగాను ఏ విషయాలకు ఏ సందర్భములో prioity ఇవ్వాలి అనేది చర్చించవలసిన సమయము—ప్లానింగు మధ్యలో వున్నటువంటి ఈ సందర్భములో వున్నదని నా అభిప్రాయము. ప్లాను వేయడం ఒక వంతు. పాను అమలు జరపడము మరొక వంతు. అమలు జరుపుతుండగా వచ్చిన సాధక బాధ కాలను, మన experience ను దృష్టిలో పెట్టుకొని మన బడ్జెటులో తీసుకరావలసిన మార్పులకు జాగ్రత్తగా పరిశీలించడము అన్నిటికన్నా ప్రధానమైన విషయమని నేను అనుకుంటున్నాను. ఈ నాడు మనకు దేనికి కావాలన్నా సాధారణంగా వినవచ్చేది డబ్బు లేదని అది Industries కు కానివ్వండి—చాలా ప్రధానమైన విషయము ఆంధ్ర దేశానికి—అది విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి కానివ్వండి లేక Irrigation బడ్జెటు కానివ్వండి Most important productive sectors కు వచ్చేసరికి సాధారణంగా మనము ఎన్నో యిబ్బందులను ఎదుర్కొంటున్నాము.... సెంట్రల్ గవర్నమెంటుద్వారా ఇతరత్రా, ఆ యిబ్బందులకు తోడు మనముకూడ వాటికి అవసరమైన కొంత thought ఇచ్చి మనము చేస్తున్న expenditure లో వీటిని తగ్గించి దీనికి increase చేసినట్లయితే, in the course of time ఒక 3 years తరువాతనో 4 years తరువాతనో మనము ఇప్పుడు పెడుతున్న expenses ద్వారా వచ్చేటటువంటి Income for greater development ఏ విధంగా వుంటుందనేది దృష్టిలో పెట్టుకొని Supplementary Budget అయిన prepare చేయబడుతుందని నేను ఆశించాను. దురదృష్టవశాత్తు నా ఆశ నెరవేరలేదు. దీనిని చూస్తుంటే మనకొక tendency బయలు దేరిందని నా అభిప్రాయము—"ఎప్పటి కెయ్యది ప్రస్తుతము అప్పటికయ్యది చేస్తూ" పోతున్నాము. తరువాత సంగతి దేముదెరుగు అనే దృష్టితో మనము Budget తయారు చేస్తున్నామని నా అభిప్రాయము. జవహర్ లాల్ నెహ్రూగారు సంవత్సరము క్రితము మనకు Emergency వచ్చినప్పుడు దేశభద్రతను గూర్చి దేశమంతా ఆందోళన పడుతున్న సందర్భములో కొన్ని కొన్నిచోట్ల వచ్చినటువంటి ఊహలను గురించి ఒకసారి ఒక మాటన్నారు. Air riads Centres కు గాను ఢిల్లీలో ఏవేవో తంటాలు పడుతుంటే ఈ పిచ్చిపనులు చేయకండి, తత్కాలికంగా నిలుపండి అన్నారు. ఎందుకు ? అనవసరమైన ఖర్చు దేనికని Emergency సందర్భ

గులోనైనా మనస్సును దిట్టముగా చేసుకొని ప్రజలయొక్క సంపూర్ణ సహకారాలను మనము తీసుకరావడానికి చేయవలసిన కర్తవ్యము చేస్తేనే దేశరక్షణ సాధ్యమవుతుందా, లేకపోతే Administrative చర్యవల్లనే అవన్నీ జరిగి పోతాయని అనుకుంటె చాలా పొరపాటు అని చెప్పారు. ఈ నాడు Emergency పేరుతో అలాంటి చర్యలే మనము తీసుకొంటున్నామేమో. దీనివల్ల జరగబోయే ఫలితానికన్న మనము ప్రజలను mobilise చేయడానికి ప్రజల్లో వుండేటటువంటి ఆత్మవిశ్వాసమును పెంపొందించుటకు ఆ డబ్బును ఖర్చు పెడితే ఉపయోగముంటుందనీ జాగ్రత్తగా ఆలోచించాలనీ ప్రభుత్వాన్ని యీ సందర్భములో కోరదలుచుకున్నాను. ఒకటి రెండు పద్దులున్నాయి. Civil Defence కు సంబంధించినటువంటి పద్దు ఒకటుంది. Civil Defence Training institute, Pay of officers, Pay of establishment, allowances, contingenies and charges అని. యిప్పుడిప్పుడే ప్రారంభించాము Institute. అధ్యక్షా, నేను చెప్పదలచుకున్నాను. నాకు ఒక భయముంది. ప్రతిసారి ఒక చిన్న ఇనిస్టిట్యూటును ప్రారంభిస్తే అది Snow-ball మాదిరి పెరుగుతునే వుంటుంది. దానికి అరుగుదల వుండదు. మన Finance Minister గారు కూడ కొంచము ఏ విధంగా మన Departments grow అయినాయో నాటి చరిత్రను పరిశీలిస్తే మన కర్థమవుతుంది. ఇది లక్షా 41 వేలతో ప్రారంభమైంది. అట్లాగే యింకొకటి Home gaurds institution అని ప్రారంభించాము. దీనికి దాదాపు ఇప్పటికి నేను లెక్కపెడితే—13 లక్షల రూపాయలు ఖర్చు పెట్టదలచుకున్నాము. ఇప్పుడున్నటువంటి విధ్యార్థీ విధ్యార్థినులకు ఇస్తున్న శిక్షణ చర్యలుగాక మనము ఈ Home gaurds పేరుతో Civil Defence పేరుతో పెడుతున్నాము. వీటివల్ల ఉపయోగమా ? ఎంతమాత్రముంటుంది, ఈ విషయాలను జాగ్రత్తగా పరిశీలించవల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయదలుచుకున్నాను. అంతకన్న time లేదు కాబట్టి ఈ సందర్భములో దీన్ని గురించి ఎక్కువ మాట్లాడడము అనవసరము గనక నేను Chance దొరికినప్పుడు వీటి Budgets ను, వీటిగురించి వివరముగా విపులీకరించ ప్రయత్నిస్తాను. ఇకపోతే 2 వది వుంది. అధ్యక్షా, మనకు Centrally Sponsored Schemes వస్తున్నాయి. మనము Sponsor చేయము వాటిని. Centre Sponsor చేసి మననెత్తిన రుద్దుతున్నదన్నమాట. ఆ Scheme ఉపయోగమా; నిరుపయోగమా ఎవరికి పట్టదు. వద్దు అని చెప్పితే ఒక కష్టము, కావాలంటే యింకొక కష్టము. ఈ Centrally Sponsored Schemes ఏవీ ప్రధానమైన Schemes కావు. మన productive capacity ని increase చేసే Schemes కావు. Take off అంటామే సాధారణంగా Economyలో India will come to a take off stage at a particular period. Take off Stage కి రావాలంటే ప్రధానమైనది మనము ఒక విధమైన నూతన దృక్పథముతో Returns ఇవ్వగలిగిన Industries ను establish చేయడమే. ఈ Centrally Sponsored

Schemes లో ఈలాంటివి ఏవీ లేవు. నేను చాలా జాగ్రత్తగా పరిశీలించి చూస్తున్నాను. ఇవి ఏమన్న మనకు ఉపయోగపడేవి వున్నవేమోనని. ఎక్కడ చూసినా నాకు అలాంటివి అగుపించకుండ వుంది. మనకు ఒక దృక్పథము అలవడింది. ముఖ్యంగా Agriculture లో Agriculture Production increase చేయాలి. ఏమి చేస్తే బాగుంటుందని మనము ఏమి చేసినా production తగ్గుతుంది, లేకపోతే పెరగవలసినంతగా పెరగడములేదు. కాబట్టి Pilot Schemes కొన్ని పెట్టాము. West Godavary అలాంటి ప్రాంతాలలో Intensive గా Cultivate చేయడానికి కొత్త scheme పెట్టాము ఇప్పుడు oil seeds గాను Integrated oil seeds development scheme అని పెడుతున్నాము. అసలు ప్రభుత్వ దృష్టికి రావల్సింది oil seeds ఆంధ్రదేశములో ముందు ఉత్పత్తి అయినంత ఇప్పుడు ఎందుకు ఉత్పత్తి అవడములేదో ఆలోచించాలి. ముందొకసారి బాగా ఉత్పత్తి అయింది. Andhra, I think was the second in the whole country in the production of oil seeds. Unfortunately, today, I am afraid we have come to the stage where we are at the fourth stage and not even the third because Madras has over-taken us in the course of these past three years. Why is it that this has happened? అని ఆలోచించి దానికి బలమైన చర్యలు తీసుకోవాలి. ఈ Integrated oil seeds development service ద్వారా దీనిని సాధించబోతున్నాం అని ప్రభుత్వం చెప్పదలుచుకుంటే I am not convinced of it అని చెప్పవలసి ఉంటుంది. Integrated oil seeds Scheme అంటే నాకు ఇంకో భయం ఏమిటంటే ఇప్పుడు ఈ స్కీము ఎవరి దగ్గరకు పోతుంది. Agricultural University లోకి పోతుందా లేక గవర్నమెంటు చేతులలో ఉంటుందా? ఇప్పుడు dual responsibility కాదా అంటే దానిని అదుపులో పెట్టే వారెవరు? రాయలసీమలో ఒక ప్రధానమైన నష్టమున్నది. ఇప్పుడు వేరుసెనగ వేస్తే ప్రతి సంవత్సరం వేరుశెనగ పాడైపోవడానికి కారణం, తక్కువ ఉత్పత్తికి కారణము అక్కడ పురుగు పడుతుంటే ప్రభుత్వం దానిని గురించి ఆలోచించినదా? ఈ పురుగును తొలగించడానికి మార్గములు కనుగొన్నదా? కనుక్కొనమని చెబితే రైతులు వేయలేదు పాపము. ఎన్ని వేల ఎకరాలకు, లక్షల ఎకరాలకు తీసుకొనిపోయి పంపులు పెట్టి గాని చేయలేరు. ఇది ఏమైనా ఒక చిన గార్డెన్ లేక చిన్న grape vine yard కాకపోయె. కాబట్టి ఇది ప్రభుత్వం తీసుకోవలసినటువంటి చర్య ఈనాడు మన ఉత్పత్తి పడిపోతున్నది. దాన్ని బాగుపరచడానికి; ఈ పురుగును తొలగించడానికి ఈ ఈ integrated oil seeds development scheme లో మాత్రం ఏ విధమైనటువంటి సూచన లేదు. అలాంటిది ఎక్కడనో పైనుంచి వచ్చినది గాబట్టి దీనిని ఆ మోతాదులో అట్లనే అమలు చేయాలని ఎంత ప్రయత్నం చేసినా సరే oil

seeds చాలా ముఖ్యమైన factor మన national economy లో అది సాధ్యమౌతుందని నేను అంగీకరించను. అట్లాగే ఇంకొకటి ఉన్నది. అది Industries పద్దులకు సంబంధించినది. ఆ పద్దులు చూస్తేనాకు చాల కోపం. ఆ కోపంఎందుకు అని కూడ మీకు చెప్పుకోవాలిగా మరి లేకపోతే ఊరికే కోపం వస్తుందని నాగిరెడ్డికి ఎప్పుడు కోపం వస్తుందని అంటారు కదా, ఎన్నోసార్లు ఇక్కడ చర్చకు వచ్చింది. ఈ rural development పేరుతో rural industries పేరుతో మనం డబ్బు కేటాయించి ఎవరికో కొందరికి దానంచేసి ఎవరికి దానం చేసినామో లెక్కలు కూడా మన దగ్గర లేకుండా ఈ దానం చేసిన డబ్బు సద్వినియోగం అయినదా లేదా అనేటటువంటి విచారం లేకుండా, reporting లేకుండా ఈనాడు మన ప్రభుత్వం నడక నడుస్తున్నదంటే సందేహించవలసిన అవసరం లేదు. మనకు unstarred questions లో ఈ sessions లో వచ్చిన answer చూస్తే అర్థం అవుతుంది. 20 లక్షల రూపాయలు ఈ హైదరాబాదులో ఉండే వాళ్ళకు పంచి పెట్టినామట, ఆ పంచిపెట్టినది ఏమైనదో, రిపోర్టు ఏమైనా ఉన్నదా అంటే రిపోర్టు ఏమీలేదు కాని, అది అంతా బాగానే పని చేస్తున్నదని మేము అనుకొంటున్నామని Industries Minister గారు చెప్పారు ఇంకొక చోట చెబుతారు కదా, Village Industries తరపున మేము కొన్ని లక్షల రూపాయలు, 12 లక్షలో, 15 లక్షలో, 20 లక్షలో ఈ తెలంగాణా ప్రాంతంలో ఇచ్చాము, ఆ loans collections overdue అయిపోయినాయని ఒక దమ్మిడీ కలెక్టు కాలేదని ఇంకొక unstarred questionకు ఆన్సర్ ఇచ్చారు. తెలంగాణాలో అంత డబ్బు ఇస్తే ఆంధ్ర దేశంలో దానికి రెండింతలు ఇచ్చారు మూడింతలు ఇచ్చారో నాకు సందేహం, ఎందుకంటే తెలివైనవాళ్ళు అక్కడ ఉన్నారు ఇలా తీసుకోవడంలో ఇవన్నీ ఉండగా ఈ దినం Cottage Industries పేరుతో మనకు rural industries projects, centrally sponsored scheme అనే పేరుతో రు 6,58,000 ఈ supplementary grant తీసుకొని వచ్చారు. What are these rural industrial projects ? Are they going to give you in return what we are planning them to be established What are your reports so far on those that have been established ? అవి మా ముందు పెడితే మంచిది. ఈ rural industries పేరుతో ఆంధ్రదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి వినియోగించే స్కీములు కావు ఇవి. వాటిని unemployment doles అనండి ఊరికే ఈ పెద్ద పెద్ద పేర్లు ఎందుకు rural industries projects అని unemploment doles క్రింద చెప్పడం మంచిది. Let us be confident of our own selves. There shall not be self-deception and also deception of others. Call the name in its proper form and see these doles to rural industries or industrialists or call them by whatever name,

potters or cobblers and so on and so forth. దీనికి రు. 6,58,000 ఖర్చుచేస్తున్నారు, అట్లాగే rural industries projects scheme అనేది ఇంకొకటి. అది ఏమిటదో! పైన ఏమో rural industries projects centrally sponsored scheme క్రింద grants to under rural industries projets scheme అనేదానికి రు.6,00,000 ఈవిధంగా నేను అన్నీ చదివితే time లేదు. కాబట్టి వాటికి కూడా మనం కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టదలచుచున్నాము. This I should say is one ofthe most wasteful expenditure that I have known and it has been happening for the past 15 years. Will the government stop it at a certain stage or not? మన దేశంలో ఆర్టిజన్స్ బాగుపడాలనీ, మన దేశంలో చిన్న చిన్న industries కొరకు పాటుపడాలని One economic factor that is most essential is to grow your bigger industries on the basis of which the purchasing power of the people will grow, on the basis of which the other smaller industries will try to sustain on their own. ఇది major economic problem ఈ major economic problem ఈ దృష్టితో ఆలోచించకుండా చేయడం చాలా ప్రమాదకరం. ఇది industrial development ను divert చేయడం mind కు divide చేయడం అనే విషయాన్ని మీ ముందు పెట్టదలచుకొన్నాను. ఇంకొకటి ఉన్నది. అదికూడ మాట్లాడేస్తే ఎట్లా ఖర్చు పెడుతున్నామనేది తేలుతుంది. ప్రజల యొక్క సహకారం తీసుకోవాలి. మనం తప్పనిసరిగా తీసుకోవాలి అధ్యక్షా, కాని సహకారాన్ని తీసుకోవడానికి గాను 20 లక్షలు ఖర్చుపెడుతున్నాము, ప్రజల సహకారాన్ని తీసుకోవడానికి 20 లక్షలు ఖర్చు. ఇది ఆశ్చర్యకరమైనది. ప్రజల సహకారం రూపాయలలో కొంటామా, కొనం. ప్రజల సహకారం అనేది ప్రజలు ఉత్సాహంగా ఇచ్చేటటువంటి సహకారం అవుతుంది కాని 20 లక్షలు ఖర్చుపెడితే వచ్చేది కాదు. Community Development Projects ను review చేసినటువంటి ప్రతి రిపోర్టులోను దాని మీద ప్రజలు enthuse కాలేదని దాని కారణంగా ఈ స్కీమ్స్ లోయస్టు క్లాస్ అఫ్ పీపుల్ కు అందడంలేదని ఆ కారణం చేతనే the majority of the people in the village call them agricultural labourers, call them poor peasants or even middle-class peasants who are not receiving any benefit of community development projects is not enthused by these projects. ఇది ప్రతి సంవత్సరం మనం review లో వ్రాసుకొంటున్నటువంటి విషయం. మనం ఆలోచించి why is there no enthusiasm inthe people అనేది question చేసుకొని దానికి అవసరమైనటువంటి socio economic పద్ధతులలో దానిని deal చేయాలి కాని బడ్జెట్ లో

20 లక్షలు కేటాయించి. ఇది అంతా ఎందుకంటే pilot projects for the utilisation of rural man power అని. ఇప్పుడు మనకు కొత్త స్కీమ్ ఒకటి వస్తున్నది. దానిని మొదలు పెట్టినా ఏమీ పరవాలేదు. అది pilot project, It is an experimental scheme అని అంటారు. We began with a pilot project. దానికి 21 లక్షలు ఖర్చు పెట్టబడింది ఇది కూడా ఒక centrally sponsered scheme నాకు ఆశ్చర్యం ఏమిటంటే centrally sponsored schemes లో ఇట్లాంటివాటికే డబ్బు వస్తున్నది. కాని ఏ రాజమండ్రి పేపర్ మిల్ కు కావాలంటేనో లేకపోతే ఏ నాగార్జునసాగర్ ప్రాజక్టుకు కావాలంటేలేక పోచంపాడు ప్రాజక్టుకు కావాలంటేనో మనకు డబ్బు ఇవ్వనని వాళ్ళు, వీటి డబ్బు ఇచ్చి అంతా మన recurring expenditure increase చేయడానికి, మనకు returns రానటువంటి వాటికి వాళ్ళు centrally sponsored scheme అనే పేరుతో మన నెత్తిన రుద్దటానికి వాళ్ళకు అధికారం ఏమి ఉన్నదని నేను అడుగుతున్నాను Therefore my concrete suggestion to the Government is centrally sponsored scheme అనే పేరుతో వాళ్ళు డబ్బు యిచ్చి ఈ డబ్బుకు ఈ రూపంలోనే ఖర్చు పెట్టి తీరాలి అని వాళ్ళు మనమీద రుద్దడానికి బదులు వాళ్లు ఇవ్వదలచుకొన్న గ్రాంట్స్ ఏవో ఆంధ్ర దేశానికి ఇదిగో ఈ సంవత్సరం మీకు 4 కోట్లు, 5 కోట్లు, 12 కోట్లు రూపాయలు grants ఇస్తున్నాము. లేకపోతే loans ఇస్తున్నాము ఈ loans మీ economy ని బట్టి మీ బడ్జెటునిబట్టి మీ అవసరాలను బట్టి మీ యిష్టం వచ్చినచోట వినియోగించుకోండి అని చెప్పి వారు ఇవ్వడం న్యాయం అవుతుంది కాని, డబ్బు ఇస్తున్నాము కదా అని అధికారం తమ చేతులలో పెట్టుకొని మనలను ఇక్కడ ఒక post office గానో లేకపోతే కొంత amount ను ఇచ్చేవారుగానో మనలను వ్యవహరించమని, మేము చెప్పినది మీరు చేసి తీరాలని ఈ పద్ధతిని central Government Loans grant ఇస్తున్నంత వరకు ఆంధ్ర దేశం యొక్క పురోభివృద్ధికి అవకాశం లేదని ఖచ్చితంగా ప్రభుత్వానికి చెప్పదలచుకొన్నాను. ప్రభుత్వం ధైర్యం తెచ్చుకొని ప్రజలయొక్క సహకారాన్ని సంపాదించి Centre ఇస్తున్నటువంటి loans గాని grants గాని వారి ఇష్టంవచ్చినట్లు, వారి scheme కు రాష్ట్రాలు ఖర్చుపెట్టాలనేటటువంటి dictatoral powersకు వారి చేతులలో లేకుండాను దానిని ఖర్చుపెట్టవలసిన బాధ్యత మనది కనుక మనకు అవసరమైనటువంటి స్కీములకు మనం ఖర్చుపెట్టడానికి అధికారం మనకు ఉండాలని కేంద్రప్రభుత్వానికి నొక్కిచెప్పాలని అది చెప్పకపోయినట్లయితే మనం రాను రాను అప్పులపాలై ఈ అప్పులను తీర్చడానికి అవసరమైనటువంటి assets grow కాక, ఈ assets grow కాకపోయినందువల్ల. More and more we will be dependent on the Central Government and therefore a stage is coming to Andhra Pradesh in its economy that we will not be an independent

unit but always be subservient to the Central Government and its economy. అలాంటి పరిస్థితి రానివ్వకుండా మన ఆర్థిక మంత్రిగారు తగినటువంటి పద్ధతులను, economic processes ను అవలంబిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను

శ్రీ ఎన్. ప్రసాదరావు, (ఖమ్మం) : అధ్యక్షా, Appropriation Bill ను మనము ఆమోదించేటప్పుడు నిన్ననే శాసనసభ పోలీసు పద్దు క్రింద 15,63,800/- రూపాయలను అంగీకరించారు, మిగతా విషయాలన్నీకూడా నాగిరెడ్డిగారు మనవి చేశారు. కాని ఈ డబ్బు పోలీసుశాఖ క్రింద ఏరూపములో ప్రభుత్వము ఖర్చుపెడు తున్నది, మళ్ళీ అదనంగా ఈ డబ్బును ఎందుకోసం కోరుతున్నది అనే విషయంలో నాకు చాలా సందేహాలు ఉన్నాయి. ఒకమాటలో చెప్పాలంటే, మన రాష్ట్రములో పరిపాలన అనేది చాలా లోపభూయిష్టంగా ఉండడంతోపాటు పోలీసు పరిపాలన మరీ నికృష్ట ముగా తయారైందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వపార్టీకి సేవజేసేదానికోసం. ఈ పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారా లేక ప్రతిపక్షాలకోసం, మొత్తం యావ న్మంది రక్షణకోసం, వారి ధన, మాన ప్రాణ రక్షణకోసం వినియోగిస్తున్నారా అనే విషయం సభవారు, మంత్రిగారు చాలా శ్రద్ధగా గమనించాలని కోరుతున్నాను, ఉదా హరణకు ఖమ్మం జిల్లాలో గత కొన్ని నెలలుగా పోలీసు పరిపాలన కాంగ్రెస్ పార్టీ పరి పాలనగా, ప్రభుత్వపార్టీకి అనుకూలమైనటువంటి పరిపాలనగా తయారైంది, ఎందుకంటె కమ్మం Circle Inspector, భద్రాచలం Circle Inspector వీరిద్దరు రక్షణ కర్తైన ఉంటె, ఆ పార్టీ సభ్యులకే, కాంగ్రెస్ పార్టీ సభ్యులకే ఉంటుంది తప్ప, కమ్యూ నిస్టు పార్టీ సభ్యుల ఆస్తులనుగాని, వారియొక్క ప్రాణాలనుగాని కాపాడడానికి ఏ రూపములోను చర్యలు తీసుకోవడంలేదు అనేది గత అనుభవములో రుజువైంది, మళ్ళీ 15 లక్షలు మంజూరుచేసినా, మళ్ళీ ఏరూపములో విపరీతమైన కార్యక్రమాలు జరుగ బోతాయో నేను చెప్పలేను, ఇప్పుడే ఒక telephone వార్త వచ్చింది. భద్రా చలం Circle Inspector మొన్న 8వ తేదీన ILTD కార్మికుడైన బొట్టు విజాన్ని rifle belt తో విపరీతంగా కొట్టాడు, దాదాపు 7, 8 దెబ్బలు కొట్టడం వల్ల ఆయన చాలా ప్రమాదకరమైన పరస్థితిలో ఉన్నాడు. ఆయనను hospitalలో పోలీసులద్వారా చేర్పించమని D. S. P.కి చెప్పితే ఆయన చేర్పించడానికి నిరాకరిం చాడు, భద్రాచలం హాస్పిటల్ లో చేర్పించుకోలేదు. కూనవరం హాస్పిటల్ లో చేర్పించు కోలేదు. ఖమ్మం hospitalలో చేర్పిస్తామంటె అక్కడకూడా permission దొరకలేదు. పోలీసు ఆఫీసర్సు కొట్టితేకూడా, వారికి రక్షణ లేనటువంటి పరిస్థితి ఉన్న దన్నమాట. కనీసం దోషులైనటువంటి పోలీసు ఆఫీసర్సుపైన చర్య తీసుకొనే పరిస్థితి కూడా పైన పోలీసు అధికారులకు లేకపోవడం అనేది కన్పడుతున్నది. ఆయన జీవిస్తాడో లేదో, తెలియనటువంటి పరిస్థితి వున్నది ఆ విషయం గురించి ఇప్పుడే

phone వార్త వచ్చింది, నేను నిన్న అక్కడనుంచే వచ్చాను. మేడుపల్లెగ్రామంలో ఖమ్మం Circle Inspector అక్కడ దాదాపు 5, 6 మంది చేలు మేపడంవల్ల చేలు పోవడం జరిగితే ఒక complaint కూడా కోర్టులో దాఖలు చేయలేదు. ఇదేమిటని అడిగితే, దానికి సాక్ష్యాలు లేవని కొన్నిసార్లు విచారించవలసిన అవసరంలేదని, కొన్నిసార్లు మీరు చెప్పగానే చర్యలు తీసుకోవలసిన అవసరంలేదని ఈవిధంగా represent చేసినవారికి చెప్పడం జరిగింది. అక్కడ ఖమ్మం Rural Police Stationలో ముఖ్యంగా ఖమ్మం Circle Inspector చేస్తున్నటువంటి ఘోరకృత్యాలు అన్నీ చూస్తే, కమ్యూనిస్టుపార్టీ సభ్యులైనటువంటివారికి ఎవరికికూడా రక్షణ లేనటువంటి పరిస్థితి అక్కడ ఏర్పడింది. అక్కడ చేలుపోవడంతోపాటు, ఆ వూరిలో ఉన్నటువంటి స్థానిక భూస్వామి లైసన్సు పొందినటువంటి తుపాకితో బెదరిస్తూ అక్కడ ఎంతోమందిని తుపాకితో చంపేస్తానని ఆ తుపాకితో విహారం చేస్తూవుంటే, ఆ తుపాకిని జప్తుచేయమని చెప్పుతూ వుంటే పట్టించుకొనేటటువంటివాళ్ళు ఎవరులేరు. పై అధికారులతో చెప్పినా అంతే, స్థానిక అధికారులతో చెప్పినా అంతే. ఇక ఎవరికి చెప్పినా ఏమీ లాభములేదు అనేటటువంటి ఒక నిరాశ, నిస్పృహ అక్కడి ప్రజలలో ఏర్పడింది. ముఖ్యంగా ఖమ్మం జిల్లా head quarters. జిల్లా head quarters చుట్టు వున్న ప్రతి గ్రామంలో కూడా ఏదో రూపములో అరాజకం జరుగుతున్నది. ఈ అరాజకంలో 2 పార్టీలు, 3 పార్టీలు ఉండేది సమస్య కాదు. అక్కడ పోలీసు అధికారులు ప్రత్యేకంగా వచ్చే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికార్ల పార్టీకి లాభము చేయాలనేటటువంటి ఉద్దేశంతో ప్రయత్నం చేస్తున్నారు. వారియొక్క ప్రోత్సాహముతోనే, అధికార పార్టీసభ్యులు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. కాని వారిని అదుపులో పెట్టడానికి సంవత్సరానికి ఎన్నో లక్షల రూపాయలు డబ్బు మంజూరు చేసినప్పటికీ, ఆ డబ్బుమాత్రం దానికి ఉపయోగపడలేదు. వచ్చే పంచాయతీ ఎన్నికలలో ప్రతిపక్షాలను అణచడం, అనేది దృష్టితో పెట్టుకొని చేసే కార్యక్రమాలకు మాత్రం ఉపయోగపడుతుంది, వెంకటాయపాలెంలో గత 2 సంవత్సరములనుంచి అదే ఘటనలు జరుగుతున్నాయి. అక్కడ ప్రతిపక్షాలకు రక్షణలేదు. పల్లంపాడులో అదే జరుగుతున్నది, కోర్టుకు హాజరవుతూవుంటే రిక్షాలలో వస్తూవుంటే, దారిలో అడ్డుపడి కొట్టితే, పోలీసుకు complaint చేస్తె ఏమీ action తీసుకోలేదు. అదే రూపములో ఆగ్రామములో Social boycott కూడా జరుగుతున్నది. అదేవిధంగా మేడెపల్లెలో ఈ ఘటన లన్నిటితోపాటు అక్కడి కమ్యూనిస్టు సభ్యులు గ్రామంనుంచి బయటికి పారిపోవలసిన పరిస్థితి వచ్చింది. ఎవరిని యేమి చేయాలని అడిగినా, ఎవరూ రక్షణ ఇచ్చే పరిస్థితిలేదు మరొక సమాచారం కూడా వున్నది. ఖమ్మంకు అయిదు మైళ్ళలో ఉన్నటువంటి కొండలవుగూడెం, అనంతసాగరం అనే గ్రామంలో పోలీసులు రాత్రి కాపలా కాస్తూ కమ్యూనిస్టు జండాలను రెండిటిని పీకివేశారు. గ్రామంలో ఉన్న అరాజక పరిస్థితుల దృష్ట్యా అనేకపోలీసులను కాపలా పెట్టారు। ఆ నలుగురు constables గ్రామములో

తిరుగుతున్నటువంటి సందర్భములో ఆజాడలకు పోయినాయి అంటే పోలీసులు ప్రత్యక్షముగా జోక్యము చేసుకొన్నారు అనేదానికి ఇంతకంటె సాక్ష్యాధారాలు ఏమి అవసరం లేదు. అక్కడ స్థానికంగా ఉండేటటువంటి కమ్యూనిస్టుపార్టీని నాశనం చేయడానికి కంకణం కట్టుకొన్న భూస్వాములు, వాళ్ళతోపాటు పోలీసులుపరికిలాయి చేసినటువంటి ఘోరకృత్యాలు ఈ జండాల విషయమే కాదు, అక్కడ చింతా వెంకటరెడ్డి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తకు రక్షణ లేనటువంటి పరిస్థితి వచ్చింది. దానికి ఎన్ని మెమోరాండాలు ఇచ్చినప్పటికిని, ఆయన ఈనాటికికూడా ఆ గ్రామానికి వెళ్ళే పరిస్థితిలేదు. దానికి గోపవరం అనే గ్రామం ఉన్నది. ఆగ్రామాలలో కుడుపువాగ సీతారామయ్య అనే ఒక కమ్యూనిస్టు కార్యకర్త ఉన్నాడు. ఆ ఊరిలో ఒక దొంగతనం జరిగితే, ఆదొంగతనం ఎవరో చేసినప్పటికి, ఆయనమీద ఆనేరము పెట్టి పోలీసు స్టేషనుకు ఆయనను తీసుకవెళ్ళి విపరీతంగా దెబ్బలు కొట్టడం జరిగింది. ఎందుకు కొట్టారని అడిగితే, అతనిమీద దొంగతనం ఆరోపణ ఉంది కాబట్టి కొట్టామని అన్నారు. నిజంగా దొంగలను రక్షించవలసిన అవసరం ఏవరికీ లేదు. కాని, కొద్దిరోజులలోనే ఆ దొంగతనం ఇంకొకరు చేసినట్లు రుజువైంది, అది రుజువు అయినతరువాత ఆదెబ్బలు తిన్నటువంటి సీతారామయ్యాకు రక్షణ యివ్వవలసింది ఎవరు? ఆయన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త అని, ఆ ఊరిలో కమ్యూనిస్టుపార్టీని లేకుండా చేయడానికి చేస్తున్నటువంటి ఘోరకృత్యం అది, దొంగతనం నిజంగా ఏవరో చేస్తే అది బయలుపడినతరువాత ఆ దెబ్బలు కొట్టడానికి కారకులైన పోలీసు ఉద్యోగులపైన ఏటువంటి చర్య తీసుకొనింది ఎవరికీ తెలియదు. ఇటువంటి ఉదాహరణలు భద్రాచలం Circle Inspector, ఖమ్మం Circle Inspectorsను కావాలని ప్రత్యక్షముగా ప్రోత్సహించి ఈ విధంగా జరుగుతూఉంటె మన రాష్ట్ర శాసనసభ ఇటువంటి పరిపాలనకుగాను డబ్బు మంజూరు చేయడం అనేది చాలా విచారకరమైన విషయము. నిజంగా ప్రభుత్వము రాష్ట్రములో శాంతిభద్రతలను కాపాడవలసిన అవసరం ఉన్నప్పుడు, ముఖ్యంగా జిల్లా headquarters అయినటువంటి ఖమ్మంలోను, ఖమ్మం చుట్టుప్రక్కల గ్రామాలలోను ఇటువంటి దౌర్జన్య పద్ధతులు సాగుతూ వుంటే, కావాలని ప్రత్యేకంగా పరిపాలకవర్గపార్టీకి వారియొక్క సభ్యులకు రక్షణ కల్పించి, వారు ఎన్ని దౌర్జన్యాలు చేస్తున్నప్పటికి, వారిమీద ఎటువంటి చర్యలు తీసుకోకుండా కమ్యూనిస్టు సభ్యులు ఎన్నిచర్యలుచేసినా, అసలు చర్యలు చేయకపోయినా కమ్యూనిస్టులమీద చర్యతీసుకోవడం జరుగుతున్నది. కమ్యూనిస్టు పార్టీకి ఒకన్యాయము, కాంగ్రెసుపార్టీకి మరొకన్యాయము మన రాష్ట్రములో అమలు జరుగుతున్నది. కమ్యూనిస్టు సభ్యులు ఎక్కడైనా తప్పుచేస్తె చర్య తీసుకోవద్దని అనను కాని ఏ న్యాయమైతే అమలు జరుపుతున్నారో అది అన్ని పార్టీలకు అనుగుణ్యమైన న్యాయాన్ని అందరికి అందుబాటులో ఉండేటటువంటి న్యాయాన్ని అమలు జరపండి ప్రభుత్వపార్టీ తప్పుచేసినా శిక్షలేదు. ఇతర పార్టీవారు చిన్నతప్పుచేసినా పెద్దశిక్ష

The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1963

వేయాలి అనే వైఖరి ఏదైతే ఉన్నదో అది చాలా అన్యాయము. ఈ పోలీసు ఆఫీసర్లు నిజంగా వచ్చేటటువంటి పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఈ ఇద్దరు Circle Inspectors చాలా విపరీతమైన ఘోరకృత్యాలు చేస్తూవుంటే ఈ ప్రభుత్వము, ఈశాసనసభ వెల్లడించిన విషయాలను దృష్టిలో పెట్టుకొని అయినా వారినుంచి ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు, సామాన్య ప్రజలకు, రైతులకు కూలీలకు వారి ఆస్తులను, ప్రాణాలను కాపాడడానికి చర్య తీసుకోవలెనని నేను కోరుచున్నాను. అందువలన డబ్బును మంజూరు చేయించుకోడానికి మంత్రిగారికి ఎంత శ్రద్ధ ఉన్నదో అ డబ్బును సద్వినియోగం చేయడానికికూడా ఆటువంటి శ్రద్ధవహించాలని ఆరకంగా పోలీసు యంత్రాన్ని నిష్పక్షపాతమైన యంత్రంగా ప్రజలందరి రక్షణ కల్పించేటటువంటి అన్ని పార్టీలయొక్క రక్షణ కల్పించేటటువంటి యంత్రంగా దానిని ఉపయోగించాలని నేను కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య : అధ్యక్షా, ఈ Appropriation Bill ద్వారా 8.60 05600 రూపాయలు మనము consolidated fund నుంచి తీసి contingency fundకు recoupe చేయడం గాని, లేకపోతే ఆ యా పద్ధతులపైన ఖర్చు పెట్టడంగాని జరుగుతున్నది. ఇప్పుడు మనం తీసేటటువంటి డబ్బు సక్రమంగా ఖర్చుపెడుతున్నామా లేదా అసలు సవ్యమైన ఖర్చేనా, లేక దుబారా ఖర్చా, దుబారా ఖర్చులేకుండా మనము రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా ఖర్చు పెడుతున్నామా లేదా అనేటటువంటిది మొదటి ప్రశ్న, అసలు అది గిటురాయిగా చేసుకొనే మనం ఖర్చుపెట్టవలసియున్నది. మొట్టమొదటి అంశము గనుక తీసుకొంటె, మొత్తము ఎలా దుబారా ఖర్చు పెడుతున్నామో, ఎలా ఆలోచన లేకుండా ఖర్చు పెడుతున్నామో పూర్తిగా అర్థం అవుతుంది. మనకు రాష్ట్ర మొత్తంమీద 5 కోట్ల రూపాయలు excise dutiesనుంచి రావలసియున్నది. ఈ అయిదుకోట్ల రూపాయలు వసూలుచేయడానికి మనవారు కొన్ని test casesలాగా కొన్ని ప్రయత్నాలు చేసినారు. మొట్టమొదటి ప్రయత్నము ఎం. ఈశ్వరయ్య అనేటటువంటి వారిపైన చేశారు. ఆయిన రు. 83,097-17 న. పై.లు గవర్నమెంటుకు excise arrears ద్వారా బాకీ ఉంటె, అదంతాకూడా వసూలుచేయడానికి, recovery చేయడానికి సరే start చేశారు. ఆ చేసినటువంటి proceedings ద్వారా మనకు జరిగినటువంటిది ఏమిటి? ఆ ప్రయత్నం విఫలమైంది. ఆ మొత్తము వసూలు చేయడం జరగలేదు సరికదా, అతని కుమారుడు కోర్టుకుపోయి దావా వేస్తే ఆ మొత్తము 83 వేల రూపాయలు రాలేదు సరిగదా, మరొక 1700రూపాయలుపైగా ఖర్చులుక్రింద మనము అతనికి కట్టవలసివచ్చిందన్నమాట. రెండవది, కె. వెంకటప్ప అనేటటువంటి ఆయనకు 33 వేలరూపాయలు బాకీ ఉంటె, excise arrears ఆ arrears రాబట్టడానికి దావావేస్తే ఆ దావాలో, మనకు వచ్చేదిపోను, మరో

3,900/- రూపాయలు అతనికి కట్టి ఇవ్వవలసి వచ్చింది. ఇక మూడవది, ఇంకొక caseలో ఈ విధంగానే arrears recoveryకి పెట్టితే, అది క్రింద court నుంచి High Court వరకుకూడా పోయింది. High Courtలో 6,300 రూ.లు మనము ఖర్చులక్రింద అతనికి కట్టిఇవ్వవలసివచ్చింది. ఈవిధంగాఅనవసరంగా దుబారా ఖర్చులు జరుగుతున్నాయన్నమాట. ఈ Appropriation Bill ద్వారా డబ్బు తీసుకొంటున్నారుగాని, మరి డబ్బు ఏ విధంగా ఖర్చుపెడుతున్నారో చూడండి. ఈ డబ్బు ఎవరినుంచి వసూలుచేసింది? ఈ Consolidated Fundకు డబ్బు ఎక్కడనుంచి వచ్చింది ? మన ప్రజానీకంనుంచి రకరకాల పన్నులద్వారా రకరకాల సెస్సులద్వారా, వచ్చినటువంటిడబ్బు అది. అలాంటప్పుడు, రావలసివచ్చినటువంటి డబ్బును కూడా రాబట్టుకోలేక, అదనంగా మనము కట్టిఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది అంటె, డబ్బు సక్రమంగా ఖర్చుపెట్టడం జరగలేదనే చెప్పవలసి యుంటుంది. ఇంకొక విషయము చూడండి, ఇది మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో చర్చజరిగింది. ఒక సమితిలోనే ఉపాధ్యాయులకు 62 వేల రూపాయలు arrears క్రింద ఇవ్వవలసి వచ్చిందని తెలిసింది. ఒక సమితిలోనే అంతఇవ్వవలసివస్తే. మరి రాష్ట్ర మొత్తంగా ఉన్నటువంటి సమితులలో arrears గనుక మనము చూచుకొన్నట్లయితే, ఎన్నిలక్షల రూపాయలు ఇవ్వవలసి వస్తుందో లెక్కలు తేలలేదు. కనుక ఈలాంటి వాళ్ళకు మనము సక్రమంగా ఖర్చుపెడుతున్నామా ? ఒకవైపు ఏమో దుబారాగా ఖర్చు పెట్టడం జరుగుతున్నది. మరొకవైపు ఏమో అవసరమైనటువంటిచోట్ల సక్రమంగా funds allot చేయక, ఇవ్వవలసినవారికి ఇవ్వకపోవడం జరుగుతున్నది. ఒక సమితిలో teachersకు 62వేలరూపాయలు arrearsక్రింద రావలసివచ్చినప్పుడు, వారికి సక్రమంగా ఇవ్వకపోతే, వాళ్ళ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఆలోచించండి. వాళ్ళు వ్యాపారస్థుల దగ్గరకుపోయి వారు విధించిన షరతులన్నిటికి లోబడి హెచ్చువడ్డీలకు డబ్బు తీసుకొని, మరల చెల్లించుకోవడం జరుగుతున్నది. ఈలాంటి విషయాలను అరికట్టడానికి, ఆయా బ్లాకులలో ఉండే teachers కు salaries అయితే నేమి, arrears అయితేనేమి, సక్రమంగా ఇచ్చేటట్లుగాను, ప్రతినెల 10వ తేదీ లోపల వారికి జీతాలు చేరేటట్లుగాను వారికి డబ్బుపంపించి ఈ Appropriation ద్వారా వారి బాధలు తీరుస్తారని నేను ఆశిస్తున్నాను.

తరువాత, ఈ Appropriation Billలో కానివ్వండి, లేక మన బడ్జెటు విషయాలలో కానివ్వండి Miscellaneous item క్రింద 22.57,500 రూ.లు ఖర్చు పెడుతున్నాము. నిన్న Supplementary Grantsలో చూచినప్పుడు, 50,000 రూ.లు ఈ పోలీసు పద్దులక్రింద contingencies క్రింద ఖర్చుపెట్టారు. నేను చెప్పేది ఈ miscellaneous accounts అన్నిటికి పూర్తివివరాలు ఇవ్వ మనికాదు, కాదే, వాటికి కొన్ని broad heads పెట్టి. వాటిక్రింద ఖర్చుపెట్టి

నటువంటి మొత్తాలను తేల్చలేకపోతే, ఈ 21,57,500 రూ. లు ఏ విధంగా ఖర్చుపెట్ట బడిందని మనము గ్రహించుకోలేము. ఇట్లా Miscellaneous పద్దును సృష్టించి అమాంతంగా దానికి లక్షలు కేటాయించడం సబబైన పద్ధతికాదు. అది Wrong Budget అనిపించుకొంటుంది. సక్రమంగా major heads క్రింద miscellaneousను contingenciesను చూపించాలి. లేకపోతే దుబారా జరిగేటటు వంటి పద్దుక్రింద వడ్డీలు ఇచ్చేటటువంటి ప్రమాదం ఉన్నది. ఇక. బాకీలు తీర్చేటటు వంటి పద్దుక్రింద వడ్డీలు ఇచ్చేటటువంటి పరిస్థితులుకూడా 2, 3 ఉన్నాయి. విశాఖ పట్టణం Integrated water supply schemeలో 1-3-38 నుంచి 3-10-60 వరకు మూడు సంవత్సరములు వడ్డీక్రింద 1,20,200 రూ.లు మనము ఇస్తున్నాము. అసలు ఇది కేంద్రంనుంచి తీసుకొన్నటువంటి డబ్బు వాళ్లు మనకు ఇస్తున్నారు. మరి మనము ఎవరికి వడ్డీకట్టి ఇవ్వవలెననేది అర్థం కాకుండా ఉన్నది. అలాంటి అన వసరమైన పద్దు పెట్టి, దానిమీద వడ్డీనికూడ కట్టి ఇవ్వవలసి వస్తున్నదంటే, అది మన financeమీద బాగా దెబ్బతీస్తుంది. ఈ విధంగా అనవసరమైనవాటికి ఖర్చుచేస్తున్న ట్లయితే అసలు అవసరమైనవాటికి ఖర్చుపెట్టడం కష్టమైపోతుంది. కాబట్టి ఈ విష యంలో శ్రద్ధతీసుకొనవలెనని మనవిచేస్తున్నాను.

తరువాత రాష్ట్రములో కరువుప్రాంతాలలో ఖర్చుపెట్టవలసినటువంటి పద్దులు ఇక్కడ ఏమీ లేవు. ఇప్పుడు మార్కాపురం తాలూకా ఉన్నది. అక్కడ అక్టోబరు 21, 22, 23, 24 తేదీలలో వర్షం పడిందితప్ప, ఇంతవరకు మళ్ళీ వర్షాలు లేవు. దానిని కరువుప్రాంతంగా ప్రకటించమంటె, మీకు వర్షాలు పడినాయి కదా అంటారు. ఆ నాలుగు రోజులుమాత్రం వర్షాలు పడి కొంత పైరులు పచ్చగా అయినమాట నిజమే. కాని ఆ తరువాత బొత్తిగా వర్షాలులేక ముంగారి పంట దెబ్బతిన్నది, తరు వాత పంటకూడా దెబ్బతిన్నది. కాబట్టి ఏమయ్యా పరిస్థితి ఈ విధంగా ఉన్నదంటే, మీకు వర్షాలు పడ్డాయికదా, కరువు లేదని చెప్పుతున్నారు. Collectorగాని, Deputy collectorగాని, మిగతా officersగాని, వాస్తవ పరిస్థితిని చెప్పకుండా, అంతా సంతృప్తికరంగా ఉన్నదని report ఇచ్చేటటువంటి విధానము పోవాలి; అక్కడవున్న వాస్తవ పరిస్థితిని తెలిపేటటువంటి సరియైన రిపోర్టును తెప్పించుకొని, అక్కడ remission ఇవ్వడానికిగాని, కరువు పనులు చేయించడంగాని ఏర్పాటు చేసి, ఆ యా ప్రాంతాలలో కరువు పోగొట్టే పరిస్థితులు కల్పించి వారికి రక్షణ కల్పిస్తే తప్ప, అవి ఎప్పటికి కరువుప్రాంతాలుగాను, వెనుకబడిన ప్రాంతములుగానే ఉండిపోతాయి. కాబట్టి, ప్రజానీకానికి ఉత్సాహాన్ని కలిగించేటటు వంటి పరిస్థితులు కల్పించి వారినుంచి చక్కని returns వచ్చేటట్లు చూడాలి, ప్రజలను ఉత్సాహవంతంగా చేసినప్పుడు, వారిని త్యాగాలు చేయమని మనము కోర వచ్చు. ఆ విధంగా లేకుంటే, త్యాగాలు చేయండి, పన్నులు ఇవ్వండి అన్నట్లయితే,

దానికి సరిఅయిన ఫలితము రాదు. ఆ విధంగా ఆశించినట్లయితే, దానికి వ్యతిరేకంగా అవుతుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా; మనం బడ్జెట్ తయారు చేసుకోవటంలో కొన్ని చిక్కులు తెచ్చుకొంటున్నామనిపిస్తున్నది. 85 లక్షల రు.లు పోచంపాడుకోసం ఉద్దేశించాము. అదిచాల హర్షించతగ్గ విషయము. దానిని పూర్తిగా బలపరుస్తున్నాను. దానిని Capital Outlay on Irrigation, Navigation, Embankment and drainage works అని ఎకౌంట్ హెడ్‌లో పెట్టి మైనర్ హెడ్‌లో "అన్‌ప్రొడక్టివ్ ప్లాను" అని ప్రారంభించారు. పోచంపాడు ప్రాజెక్టును అన్‌ప్రొడక్టివ్ వర్క్ అని మనమే వ్రాస్తే. యీ అన్‌ప్రొడక్టివ్ వర్క్‌కు మన మొంమకు డబ్బు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం అడిగే ప్రమాదం ఉంది. అది ఏవిధంగా మనమీద రిఫ్లెక్ట్ అవుతుందో ఆలోచించకపోవటం చాలా అన్యాయంగా అగుపడుతున్నది. అన్‌ప్రొడక్టివ్ వర్కుప్లాను క్రింద దానినెందుకు వ్రాశారో నాకు బోధపడటం లేదు. అది ప్రొడక్టివ్ అని క్లియర్‌గా చెబుతాము. దానికి ఎక్కువడబ్బు రావాలని చెబుతాము. కాని అది అన్‌ప్రొడక్టివ్ వర్క్ అని మైనర్ హెడ్‌లో చూపించారు. అది ఎకౌంట్ పొరపాటేమో చూడమని మనవిచేస్తున్నాను.

52వ పేజీలో మిస్‌లేనియస్ ఎకౌంట్ అని ఒకటి చూపించారు. అదిచూస్తే మాకు ఆశ్చర్యం వేస్తుంది. ఒరిజినల్ గ్రాంట్ ఒకకోటి 2 లక్షలు. ఇప్పుడు అడుగుతున్నటువంటి ఎడిషనల్ గ్రాంటు ఒకకోటి 12 లక్షలు. ఒరిజినల్ గ్రాంట్‌కన్నా ఎక్కువ అడగటం అది బడ్జెటింగ్ అవుతుందా అన్నది ఆశ్చర్యంగా ఉంది, కంట్రిబ్యూషన్ ఇస్తున్నామని చెబుతున్నారనుకోండి. అది వేరే విషయము, ఈ ఎకౌంట్‌లో వస్తున్న చిక్కులు ప్రధానంగా ఆలోచించాలి. పంచాయితీలకు జిల్లాపరిషత్తులకు ఇచ్చే కంట్రిబ్యూషన్ మొట్టమొదట మనం నిర్ణయించకుండా ఇప్పుడు తీసుకువచ్చి పెట్టటంవల్ల, అక్కడివారికి జీతాలు లేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఉంది. పంచాయితీలకు జిల్లా పరిషత్‌లకు ఇచ్చే కంట్రిబ్యూషన్ ఇప్పుడు తీసుకువచ్చి పెట్టటంవల్ల అక్కడివారు ఎరియర్స్‌లో ఉన్నారు. అక్కడ క్రిందినుండి పైవరకు జీతాలురాని పరిస్థితి ఉంది. ఎకౌంట్ యొక్క పొరపాటువల్ల వారికి గ్రాంట్స్ సకాలంలో రిలీజ్ చేయలేని స్థితిలో ఉన్నారని అర్థం చేసుకోవలసివస్తుంది, ఎకౌంటింగ్ చాలా మార్పు చేయకపోతే ప్రయోజనంలేదు. కొంత మార్పుచేశారుకాని అది మన ఎకనామీకి అనుకూలంగా లేదు. అది మన బడ్జెట్‌ను గౌరవపరచే పద్ధతిలో లేదు. కలెక్షన్ విషయంలోనేను ఎప్పుడు చెప్పినా, ఎప్పుడూ ఉన్న పద్ధతి ఇదే అంటారు. కలెక్షన్స్ విషయంలో ఆడిట్ రిపోర్టు— 63లో ఉన్నది నేను చదువుతున్నాను.

The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1963

The State Legislature has not laid down any limit under the provisions of Article 293 (1) of the Constitution within which the executive power of the State would extend to borrowing of the security of the Consolidated Fund. ప్రతి సంవత్సరం అది నేను చెప్పటం. వారు చెప్పటం ఒక కోరస్ క్రింద వస్తున్నది. వాళ్ళు ఆడిట్ రిపోర్టులో ప్రతి సంవత్సరం మీరు రూల్స్ తీసుకువస్తున్నప్పుడు ఎందువల్ల ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ తీసుకోవటంలేదని వాళ్ళు అడుగుతున్నారు. అది ప్రధానంగా అగుపడుతున్నది; లెజిస్లేచర్ సెక్రటేరియట్ కాన్‌స్టిట్యూషను ప్రొవిజన్ ఉంది అంటే, దానికి కావలసినది ఉంది అభ్యంతరం లేదు అంటారు. రూల్సు ప్రమల్‌గేట్ చేసేటప్పుడు దానికి లెజిస్లేచర్ శాంక్షన్ చేయటానికి ఒక యాక్టు కావాలంటే అది అక్కరలేదు అంటారు, కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజన్‌ను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానో అనుద్దేశపూర్వకంగానో వయొలేట్ చేస్తున్నది; శాసనసభకు ఉన్న హక్కును భగ్నపరుస్తున్నదని నేను చెప్పకతప్పదు. కలెక్షన్ చూస్తే— పన్ను వేసేటప్పుడు చాలా తక్కువ ఆదాయం వస్తుందని చెబుతారు. కాని ఎసెస్‌మెంట్ ఎక్కువ వసూలు చేస్తారు. అయితే మనకు రావలసిన డబ్బుఅంతా వసూలుకాదు. రామచంద్రారెడ్డిగారు శిస్తులో 18 కోట్లరు. వసూలైనదని, ఇంకా 6 కోట్ల రూపాయలు వసూలు కావాలని చెప్పారు. అంటే 70 పర్సెంట్ వసూలుచేస్తున్నారు. 30 పర్సెంట్ వసూలు చేయకుండా ఉన్నారు. ప్రతితడవా ఎడిషనల్ టాక్సు ఎందుకు వేస్తారు ? ఎడిషనల్‌టాక్స్‌వల్ల వచ్చే డబ్బు ఎందుకు వసూలుచేయడం అన్నది ప్రధానంగా ఆలోచించాలి. ఎప్రోప్రియేషన్ బిల్లుకు సంబంధించిన రెండు ప్రధాన విషయాలుఉన్నవి: కలెక్షన్ ఎట్లా ఉన్నది, ఎక్స్‌పెండిచర్ ఎట్లాఉన్నది అన్నది చూడాలి, కలెక్షన్ విషయంలో రి-ఎప్రయిజల్‌లో చెప్పిన విషయంసిన్నమంత్రిగారు టేబుల్ మీద పెట్టారు, దానిలో ఒకమాట చెప్పారు. ఇప్పుడున్న టాక్సస్ ప్రకారం వసూళ్ళు జరుగుతున్నాయి, ఈ ప్లానుకోసం 3 సం. లలో మేము అనుకొన్న టార్గెట్‌కన్నా 700 కోట్లరూపాయలు అదనంగా మాకు వస్తుందని సెంట్రల్ గవర్నమెంట్ చెబుతుంటే, ఆ ఎకౌంట్ ఒప్పుకోమంటారా ? లేక అది తప్పని అంటారా ? అది తప్పని మీరు నేను అనటానికి వీలులేదు. ఆ లెఖ్ఖ సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చింది. ఎక్కడ చూచినా మనకు టాక్స్ అనుకొన్నదానికంటె ఎక్కువ వసూలు అవుతున్నది. వేస్తున్నపన్నులు తక్కువని చెబుతారు. ఎక్కువ వసూలుచేస్తారు. పై స్థాయిలో ఉన్నవారినుండి పన్ను వసూలు చేయకుండా తప్పిస్తున్నారు. ఇది ప్లానింగ్‌లోగాని బడ్జెట్‌లోకాని చాలా పొరపాటైన విషయమని చెబుతున్నాను. ఇదివరకు బడ్జెట్ ఖర్చుమీద ఆడిట్ ఉంది. కాని వసూళ్ళమీద ఆడిట్ లేదు. క్రిందటి సంవత్సరంనుండి ప్రారంభిస్తున్నామని చెబుతున్నారు. కాని ఇంతవరకు ఏమి జరిగిందో మాకు తెలియదు. వసూలుకాకుండా ఎంత పోతోంది? ఏవేజన్ ఎంత అవుతున్నది. వసూలు

చేయకుండా ఉన్నప్పుడు, ఆఫీసర్ ఏమీ మాట్లాడకుండా ఏదీ అడక్కుండా ఉండేటప్పటికి, ఎవరైతే టాక్స్ మర్యాదగా ఇస్తున్నారో వారు శిక్షకు పాత్రులౌతున్నారు. టాక్స్ ఎవరైతే ఎగకొడుతున్నారో వారిని అడిగే దిక్కు లేకుండా పోతోంది. మనకు 24 కోట్ల రు.లు ఎందుకు ఎరియర్స్ ఉన్నవని అడుగుతున్నాను. ఖర్చులు వేసేవాటిల్లో చీటి ఇచ్చినట్లుగా ఒక్కొక్కదానికి ఎమోంట్స్ ఇస్తున్నామని ఇంతదాక మంత్రిగారు చెప్పారు, ఇండస్ట్రీస్‌కు సంబంధించి 25 వేలు వచ్చిందని, 15 వేలు ఒకటి వచ్చిందని మొత్తం డబ్బు అయిపోయిందని మనకు ఏమీ లాభం లేదని చెప్పారు. గ్లాసు ఫ్యాక్టరీమీద 2 లక్షలు ఖర్చుచేశామని, అది కేపిటల్ ప్రాఫిట్స్‌మీద నడుస్తున్నట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. కేపిటల్ ప్రాఫిట్స్‌అంటే—పెట్టిన కేపిటల్ నష్టంపోగా మిగిలింది ప్రాఫిట్‌గా వేసుకొనేదానికి కమర్షియల్ కన్సర్న్స్ కేపిటల్ ప్రాఫిట్స్ అంటారు. గ్లాస్ ఫ్యాక్టరీలో కేపిటల్ ప్రాఫిట్స్ ఎంతఉందంటే—మనం అందులో 2 లక్షల 50 వేల రులు పెట్టాము. లక్ష రు.లు లాభం ఉంది. అంటే ఆ డబ్బుమాత్రం మిగిలిఉన్నదన్నమాట, కాబట్టి యీ విధంగా ఎకౌంట్‌లో ఉన్న చిక్కు అగుపడుతున్నది. బడ్జెట్‌లో ప్రతిదానికొరకు డబ్బుతీసుకొని, దానికి సంబంధం లేకుండా ఇంకొకదానికి ఖర్చుచేస్తున్నారని మన ఎస్టిమేట్స్ కమిటీ, పబ్లిక్ ఎకౌంట్స్‌కమిటి అనేక తడవలు చెప్పటం జరిగింది. ఒక్కొక్కసారి యీ రి—ఎప్రోప్రియేషన్ ఎంతవరకు పోయిందంటే- 25 పర్సెంటునుండి 60 పర్సెంటుకు కూడ రి—ఎప్రోప్రియేట్ చేసిన ఎమౌంట్స్‌కూడ ఉన్నట్లు మనకు పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ పరిశీలనవల్ల అగుపడుతున్నది, ఈ విషయాలు గురించి ప్రభుత్వం ఎందుకు ఆలోచించటం లేదని అడుగుతున్నాను. ఎప్రోప్రియేషన్ బిల్లుపై అసలు బడ్జెటింగ్ ఎట్లా ఉండాలి. అందులో ఇప్పుడు ఉన్న లోపాలు ఏమిటి, ఎట్లా ఖర్చుచేస్తున్నాము. ఏమి జరుగుతున్నది అన్న విషయాలు మాట్లాడితే న్యాయంగా ఉంటుందని భావించి ఆ విషయాలు మనవి చేస్తున్నాను. నేను యీ సందర్భంలో డే టు డే వ్యవహారాలు గురించి చెప్పటం లేదు. అందుచేత మంత్రిగారు నేను చెప్పినవాటికి జవాబు చెప్పకుండా వదలివేయటం జరుగుతున్నది. ఊరికే లెఖ్ఖలు తయారుచేసి తీసుకురావటమేనా, ఆ డబ్బు ఖర్చుపెట్టటంలో జరుగుతున్న సద్వినియోగమెంతో, దుర్వినియోగమెంతో చూడనక్కరలేదా? మిస్ ఎప్రోప్రియేట్ అయినడబ్బును ఎప్పుడు వసూలుచేస్తారు? ఇందుతో ఎన్.డి.ఎఫ్. కుసంబంధించిన ఎకౌంట్ ఉన్నది. ఉయ్యూరు కరణంగారు ఎన్. డి. ఎఫ్, డబ్బువసూలు చేశారు. దానికి పిటీషన్స్ పెట్టారు తహశీల్‌దార్ వెళ్ళి విచారణ చేయకుండా వచ్చేశాడు. కలెక్టర్‌కు చెప్పారు ఆయన మాట్లాడలేదు. గవర్నమెంటుకు చీఫ్ మినిష్టరుకు "అయ్యా మిస్ ఎప్రోప్రియేషన్ అయినది; ఆ ఎకౌంట్స్ మేము ఇస్తాము. తప్పులు ఉన్నాయి అని చెప్పినా విచారించటం లేదు.ఎన్. డి.ఎఫ్ డబ్బు డిఫెన్స్‌కొరకు కష్టపడుతున్న జవాన్లకు దేశరక్షణకు ఉపయోగిస్తే న్యాయంగా ఉంటుంది కాని, ఆ పేరుచెప్పి గవర్నమెంట్ ఆఫీసర్స్ అంతా వసూలుచేయటం ప్రభుత్వపాలసీ కాదు.

అది గవర్నమెంట్ సహించదనికూడ నాకు తెలుసు. కాని గవర్నమెంట్ తాత్సారంగా చూసిచూడకుండా ఊరుకోవటంవల్ల అనేకమంది దొంగలకు అవకాశం ఏర్పడుతున్నది. ఇది ధర్మసత్రపు చీటిక్రింద ఉపయోగపడుతున్నది. అటువంటి వారిపై ఎందుకు కేసు పెట్టరు? మిస్అప్రోప్రియేషన్ జరిగిన కేసులెన్నో ప్రభుత్వ దృష్టికి తేవటం జరిగింది. మొన్న సత్యనారాయణగారు ఒక కేసు చెప్పారు, మునసబు డబ్బుతీసుకొని జమ కట్టకపోతే అతనిమీద విచారణ చేసేవారు లేరు. పెద్దపెద్ద ఆఫీసర్స్ డబ్బు కాజేశారంటే, వాటినిగురించి విచారించరు. గవర్నమెంట్ ఎడ్మినిస్ట్రేషన్‌లో డబ్బుపోతోంది, వసూలుచేస్తున్న డబ్బు మింగుతున్నారు అని చెప్పినా విచారించరు. ప్రజలనుండి వసూలుచేసిన డబ్బంతా ఎక్స్‌చెక్కర్‌కు క్రెడిట్ కావాలని నా అభిప్రాయం, అది మధ్యన కాజేసేవాడికి పోకూడదు. అట్లా జరుగుతుంటే, ప్రభుత్వం ఎందుకవల్ల ఆ డబ్బంతా రావడానికి ప్రయత్నం చేయదని అడుగుతున్నాను. అదంతా వచ్చేటట్లయితే ఈ చిక్కురాదు. Accounts ప్రకారం ప్రజల దగ్గరనుంచి 75% వసూలు చేస్తున్నారు. Arrears 30% ఉన్నది. ఆ arrears ఉండేది పెద్ద వాళ్ళదగ్గరే. 75% account అవుతున్నది. వాళ్ళదగ్గర cent percent వసూలుచేస్తున్నారు. 25% వాళ్లు కాజేస్తున్నారు. వీటిని మనం చూడకుండా తక్కినవాటిని ఆలోచించినట్లయితే యిది budget విధానంకాదు. రెండు లోట్లతో మాకు budget యిచ్చినారు, ఒకసారి supplementary budget యిచ్చారు. మళ్ళీ additional budget యిచ్చారు. Budgetకు sanctity ఉన్నదా లేదా? ఉండేటట్లయితే మొట్టమొదటే అదంతా యివ్వమనండి. మొదట 15వ తారీఖున ఒకసారి పెట్టారు. ఇంకొక తారీఖున మళ్ళీ పెట్టారు. మొత్తం వాటన్నిటిని కలుపుకొని ఆలోచించినట్లయితే అది budget అవుతుందా అని అడుగుతున్నాను. పెద్దపెద్దమొత్తాలలో ఈవిధంగా supplementary budget, additional budget తీసుకురావడం అనేపద్ధతితప్పు. ఖర్చులలో పొరపాటు జరుగుతున్నది. దుర్వినియోగం జరుగుతున్నది. వాటినిచేయకుండా ప్రజలదగ్గరనుంచి డబ్బు తీసుకురావడమే ప్రధానంగా పెట్టుకున్నట్లయితే, ఎవరు ఎక్కడ కాజేసుకు పోయినప్పటికి Department వారి lethargy లెక్కలు చేయకుండా ఉంటే చాల కష్టం అవుతుంది. Industriesలో పెట్టినడబ్బుకు లెక్కలేదు యింతవరకు. అప్పులు యిచ్చాము. వాటిని వసూలుచేయడం లేదు. ఈ డబ్బును మమ్ములను యివ్వమంటే ఏమియిచ్చేటట్లు? ఎందుకు యివ్వకూడదు. మెజారిటీ ఉన్నది కనుక తీసుకుంటాము అంటారు. కనుక సద్వినియోగం చేసి వసూలు చేసేదానికి అయినా జాగ్రత్తపడమని చెపుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అధ్యక్షా, Appropriation Bill పై ప్రప్రథమంగా నాగిరెడ్డిగారు మాట్లాడుతూ Planning లో ఒక ప్రాథమికమైన విషయం చెప్పినారు 'ఏమిటి ఈ Planning. మీకు యిన్ని రూపాయలు యిస్తున్నామని

Central Government మనకు వదిలివేస్తే మనం ఏదో ఒకదానికి ఖర్చు పెట్టుకోవచ్చు' అన్నారు. అది Planning కాదు. ఊరికే డబ్బు ఖర్చు కేటాయించడం, ఆ డబ్బును మనం యిష్టం వచ్చినట్లు ఉపయోగించుకోవడం యిది Planning క్రిందకు రాదు. కొన్ని objectives పెట్టుకొని, కొన్ని priorities పెట్టుకొని కొన్ని కార్యక్రమాలు పెట్టుకొని ఉండేది planning. అది మన Central Government గాని Planning Commission గాని చేస్తూ ఉంటారు. ఆ ప్రకారం ఈ State కు యింత అని ఈ head కు యింత అని పెట్టుకొని కార్యక్రమాలు జరుపుకుంటూ ఉంటాము అదీ planning. ఈ planning ఎట్లా జరుగుతున్నది, ఎట్లా జరగడం లేదు, priorities ఎట్లా యివ్వాలి. ఈ priorities లో కూడ ఏదైనా ఖర్చు కాకపోతే అది పద్దుకు అదనంగా యివ్వాలి. ఇవన్నీ coordination committee వగైరాల వల్ల జరుగుతున్నాయి. దీనిలో కూడ అన్ని పార్టీలకు సంబంధించిన పెద్దలు ఉన్నారు. వారుచేసే విమర్శనలను బట్టి మన కార్యక్రమాలను సరిదిద్దుకోవడం, ఒక్కొక్కసారి priorities బట్టి మార్పులు చేసుకోవడం కూడ జరుగుతుందని మనవి చేస్తున్నాను. last year అనుకుంటాను, సుందరయ్యగారు, నాగిరెడ్డిగారు Agriculture Production లో ఆ స్కీమ్సు, ఈ స్కీమ్సు అన్నారు. గ్రుడ్లకు, చేపలకు ఖర్చు అవుతున్నాయని చెప్పినారు. అప్పుడు మేము తనిఖీ చేశాము. individual schemes కూడ తనిఖీ చేసినాము. wasteful expenditure ఉంటుంది అనుకున్నప్పుడు దానిని cut చేసి ఇతర స్కీమ్సుకు యివ్వడం జరిగింది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు irrigation కు ఎక్కువ పెట్టుకున్నాము. రు. 73 కోట్లపై చిల్లర తృతీయ పంచవర్ష ప్రణాళికలో పెట్టుకున్నాము. 64.5 కోట్ల రూపాయలు electricity కి పెట్టుకున్నాము. దానిలో కూడ మీకు తెలుసు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు లెక్కప్రకారం ప్రతి సంవత్సరం 10 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికి ఎట్లా డబ్బు లేకుండా suffer అవుతున్నదో, దానికోసం ఏమి ప్రయత్నం చేస్తున్నాము అనే సంగతి పదే పదే యిక్కడ వచ్చినది. minor irrigation work కు మటుకు కొంతవరకు కేంద్ర ప్రభుత్వ సహాయం బాగానే లభిస్తున్నది అవి కూడ ఎక్కువగా కార్యక్రమాలు తీసుకోవడం, ఈ సంవత్సరానికి రు. 6 కోట్ల పై చిల్లర దానిక్రింద కేటాయించుకున్న సంగతి తమకు తెలుసు. Medium size projects కొంతవరకు suffer అయినాయి. Electricity కి రు. 64 కోట్ల వరకు పెంచుకున్నా industrial progress కావలెనన్నా, rural electrification కావలెనన్నా అవి చాలదు అని మనకు అనుభవంలో తెలిసిపోయింది. ఎట్లాగైనా 500 మెగావాట్స్‌కు reach కావాలంటే దాదాపు 83 కోట్ల రూపాయలవరకు పెంచుకుంటేగాని వీలు లేదు అనుకుని 83 కోట్ల రూపాయలు కేటాయించుకోవడం జరిగింది. 19. 20 కోట్ల రూపాయలు మన 305 కోట్ల రూపాయలలో మళ్ళీ adjust చేసుకోవాలంటే కొన్ని

sectors suffer కావలసి వచ్చినది. Education కొంత suffer కావలసి వచ్చినది; health కొంత suffer కావలసి వచ్చినది, ఈ industries లో కొన్ని co-operative schemes suffer కావలసి వచ్చినది. అందుకని development కార్యక్రమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని మనవి చేస్తున్నాను. Home guards 27,600 మందిని recruit చేయమని కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశం. కొన్ని విమర్శలు కూడ వచ్చినాయి. ఇతర రాష్ట్రాల మాదిరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో home guards ను raise చేయడంలో శ్రద్ధవహించడం లేదు, మేము చెప్పిన ప్రకారం చేయడం లేదని కొంతమందికి అభిప్రాయం కలిగింది. మొట్టమొదట 8 companies—కంపెనీ అంటే 110 మంది—సుమారు 880 మందిని చేర్చుకున్నాము తరువాత emergency, వీటన్నిటి దృష్ట్యా 50 companies చేశాము. కేంద్ర ప్రభుత్వంవారు 27,600 మందిని raise చేయాలని చెపితే మన state ఒప్పుకున్నది 5,500 మందిని మాత్రమే. 5,500 మందిలో 4,200 మంది trainingలో ఉన్నారు. కనుక recruitments కూడ stop చేయవలసియున్నది. అంతవరకు సంతృప్తిపడి ఉంటాము. sufficient strength అవుతుందనే భావం ఉన్నదని నేను వారికి మనవి చేస్తున్నాను. ఇది waste అని అనుకోడానికి వీలు లేదు. civil defence విషయంలో కూడ ఒక training centre, పెద్దల సలహాపైన మన చీఫ్ సెక్రటరీగారి అధ్యక్షత క్రింద ఉండాలని, ఇది అవసరమని నిర్ణయం జరిగింది. Oil seeds విషయం చెప్పినారు. వారు చెప్పినట్లు second plan లో మన groundnut లో, castor లో, first ఉన్నది. తరువాత అది తగ్గుతూ వచ్చినది. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. Seasonal conditions అనుకోండి, plan production సక్రమంగా చేయలేకపోవడం కారణం కావచ్చు చాల చోట్ల నాకు తెలుసు. మా area లో నేను ఉండే ప్రాంతంలో ఇదివరకు groundnut వేస్తున్నటువంటి వందల వేల ఎకరాలు మిర్చి క్రిందకో పొగాకు క్రిందకో మారిపోయింది. రైతుకు ఏది లాభంగా ఉంటే అది వేసుకుంటున్నాడు. Integrated seheme అని పెట్టింది. Integrated scheme లో కూడ వారు చెప్పిన results చూస్తే encouraging గా ఉన్నాయని చెప్పుకోవలసి ఉన్నదని మనవి చేస్తున్నాను 61–62లో 3,81,028 ఎకరాలు target పెట్టుకొన్నాము. groundnut production 69,097 tons అని target పెట్టుకున్నాము. 3,49,000 ఎకరాలు మాత్రమే సాగు అయింది. అదృష్టవశాత్తు production మాత్రం 97,958 tons వచ్చింది. అదేమాదిరి castor seeds కు కూడ ఉన్నాయి. 62–63 సంవత్సరమునకు చూచినప్పుడు acreage 7,20,000, production 1,36,000 tons అని అనుకున్నాము. Acreage 5,25,000 వచ్చింది, production మాత్రం 1,95,000 tons వచ్చింది. దీనినిబట్టి results encouraging గానే ఉన్నాయి. ఇందులో three ponts గా విభజించబడింది. Exten-

sion work on oil seeds by procuring and distributing. seeds. Research work, plant protection and oil seeds. అని మూడు భాగాలుగా విభజించి ఈ కార్యక్రమం చేస్తున్నారు. Figures చూచినప్పుడు encouraging గానే ఉన్నది, ఇంకా అభివృద్ధి జరుగుతుందనే ఆశ ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి : Act ప్రకారం, integrated scheme నుంచి ఏ భాగాలు university కి పోతాయి? ఏ భాగాలు మనకు మిగులుతాయి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అగ్రికల్చర్ యూనివర్శిటీయా? దానికేమీ సంబంధం ఉన్నట్లు అవుపడటం లేదు

శ్రీ టి. నాగిరెడ్డి : Research కి సంబంధించి, extension కు సంబంధించి వాళ్ళకు ఇచ్చితీరాలికదా ! బిల్లులో ఉన్నదాని ప్రకారం 'shall' ఇచ్చి తీరాలి.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : అది వచ్చినప్పుడు చూద్దాము. రిసర్చ్ ఎక్కడ చేసినా రిసర్చే. Correct గా జరుగుతున్నదా లేదా అనేది చూడాలి. ఇప్పుడు ఉన్నటువంటివి మూడు భాగాలు. ఇక్కడ ఇచ్చినటువంటిది, 21 లక్షల ఎకరాలకు, first item కే ఎక్కువ ఖర్చు పెట్టబోతున్నారు. Almost entire amount, first item కే ఖర్చు పెట్టబోతున్నారు. అలాగే రూరల్ ఇండస్ట్రీస్ బోర్డు గూర్చి నాగిరెడ్డిగారు చేసిన క్రిటిసిజమ్ కొంచెం uncharitable గా ఉన్నదని మనవి చేస్తున్నాను. దంపుడు బియ్యం గూర్చి నావద్ద యిప్పుడు information లేదు. అది అలా వుంచండి. కేంద్ర ప్రభుత్వం ఒక రూరల్ యిండస్ట్రీస్ ప్లానింగ్ కమిటీని వేసి వారి సిఫార్సులు అమలు జరపడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో జయప్రకాశ్ నారాయణ్ వంటి మహనీయులున్నారు వారు చేసిన సిఫార్సులను బట్టి యిది ఉపయోగకరంగా ఉంటుందనుకుంటున్నాము. దేశం మొత్తంమీద 46 ప్రాజెక్టులను పెట్టాలని నిర్ణయించి, అందులో 3 ప్రాజెక్టులు మన రాష్ట్రానికి యిచ్చారు. ఒక్కొక్క ప్రాజెక్టుకు 20 లక్షల రూపాయలు ఖర్చుపెడతారు. అది waste అనుకోడానికి వీలు లేదు. అంతేగాక, State level లో ఒక పెద్ద కమిటీ ఉన్నది. ముఖ్యమంత్రిగారు, నేను, యిండస్ట్రీస్ మంత్రిగారు, ఉద్యోగులు, భూదానానికి సంబంధించిన పెద్దలు, సర్వోదయానికి సంబంధించిన పెద్దలు, జిల్లాలలో ఎక్కడెక్కడయితే యివి ఉంటాయో అక్కడ అధికారులు యిందులో నిర్వహించవలసిన కార్యక్రమాల గూర్చి ఆలోచిస్తుంటాము, ఏ విధంగా చేస్తే బాగుంటుందో చూస్తూవుంటాము. ఇది జయప్రదం కావాలనే

మనమంతా అనుకుంటున్నాం, రాష్ట్రం మొత్తంమీద యింకా రూరల్ ఇండస్ట్రీస్ కావాలి. పెద్ద పరిశ్రమల కొరకు కేంద్రం కొంత ప్రయత్నిస్తున్నది. ఇంకా ఎక్కువగా అవి రావాలని చెప్పడంలో సందేహమేమీ లేదు. అప్పటివరకు వేచివుండడం కాకుండా ఈలోగా రూరల్ యిండస్ట్రీస్‌ను కూడా మనం అభివృద్ధి చేసుకుంటూ వెళ్ళడం అవసరం. వీటికి డబ్బు యిస్తున్నప్పుడు అక్కడక్కడ కొంత నష్టం రావడం జరుగుతూ ఉండవచ్చును. పీదవాడు నాలుగు రూపాయలు తిన్నా యిబ్బంది లేదు. అటువంటివి చూస్తూ, సరిచేసుకుంటూ మనం ముందుకు వెళ్ళాలి.

పోతే, సెంట్రల్ గవర్నమెంటుకు డిక్టేటోరియల్ పవర్స్ వున్నాయి అన్నారు. అటువంటిదేమీ లేదండి, పాపం.

శ్రీ టి. నాగిరెడ్డి : ఈ సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీములో వారు చెప్పేది కాకుండా, మరొకదానికి ఖర్చుపెడతామంటే వారు ఒప్పుకుంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : కొన్ని సార్లు ఒప్పుకోకపోవచ్చు. అయితే, యిది ఒక pattern క్రింద వస్తూవుంటుంది. ఒక్కొక్కప్పుడు యిది లాభకరం కాదు అని మనం సలహా చెప్పవచ్చు. అందులో తప్పు ఏమీ లేదు. స్కీముకు సంబంధించి డబ్బు ఇస్తూ ఉంటారు. అందుకని ఆ pattern లో పోతూవుండాలి.

తర్వాత, ప్రసాదరావుగారు, దురదృష్టవశాత్తూ ప్రావగాండా స్పీచ్ చేశారు. ఇది మామూలే అనుకోండి. అసలు మా కాంగ్రెస్ సభ్యులనుండి వచ్చే complaint చూస్తే మీకు అసలు సంగతి తెలుస్తుంది. కాంగ్రెసు ప్రభుత్వంలో కాంగ్రెసువారికే రక్షణ లేదేమోననే అభిప్రాయం మాకు వున్నది. ఇది మీరు ప్రభుత్వంయొక్క లోటు అనుకోండి, యింకొకటి అనుకోండి. కాబట్టి, ఈ దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడంలో పొలిటికల్ డిస్క్రిమినేషన్ ఏమీ లేదు. ఎవరు తప్పుచేసినా శిక్షించబడతారు. ఏదో ఖమ్మం జిల్లాలో ఎవరో—వారి పేర్లు ఇక్కడ చెప్పడం, వారు భయపడడం, మేము ఏదో సహాయం చేస్తామనే దృష్టితో—అదంతా మంచిది కాదు. ఏదైనా వుంటే లక్షణంగా కనుక్కోవచ్చు.

శ్రీ కె. యల్. నరసింహారావు : మీరు సహాయం చేస్తారనే ఆశ లేదు గాని, 'మీరు భయపడవలసిన భయంలేదు, మేము అండగా వున్నాం' అని మీరిక్కడ చెబుతున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : నేను అట్లా చెప్పడం లేదు. మీరు భయపడనూ వద్దు, నేను యింకో విధంగా చెప్పనూవద్దు. అటువంటి విషయాలు అనవసరం. అసలు,

నిన్న నాకు వచ్చిన నోటీసును చూస్తే మీకు తెలుస్తుంది, నల్గొండలో శ్రీనివాస్ అనే అతనిని రెండు వందల మంది పోయి చావబాదారట. అతనితోబాటు యింకా కొంత మందిని చావబాదారట. వారంతా యిప్పుడు ఆసుపత్రిలో పడివున్నారు. గ్రామాలలో ఉద్రేకాలు పెరిగి యిటువంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు వాటిని కంట్రోలు చేయాలి. అటువంటప్పుడు ఏ పోలీసు యినస్పెక్టరో, సర్కిల్ యినస్పెక్టరో పొలిటికల్ మోటివ్స్‌తో చేస్తున్నారనుకోవడం పొరపాటు. అటువంటి పొలిటికల్ మోటివ్స్ యీ ప్రభుత్వానికిగాని, కేంద్ర ప్రభుత్వానికిగాని లేవు. ఈ దేశంలో వున్న డెమోక్రసీ, యీ దేశంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్న పార్టీలకు వున్న రక్షణ ప్రపంచంలో ఎక్కడా లేదని నేను గట్టిగా చెప్పగలను.

(హర్షధ్వానాలు)

ప్రైమ్ మినిస్టర్ నుండి క్రిందివారి వరకు అందరికి యిష్టం వచ్చిన విమర్శలు, న్యాయమైన విమర్శలే కాదు, అన్యాయమైన విమర్శలు, అఖాండాలే కాదు, వారి యిష్టం వచ్చినట్లుగా వేస్తారే. ఇదేమైనా ఫ్రీడమా, లైసెన్సా? అనే అభిప్రాయం కూడా కలుగుతున్నది. ఏమైనప్పటికీ, మనం ఈ ప్రాసెస్‌లో డెవలప్ అవుతున్నాం. ముందు, ముందు ప్రజలు వివేకవంతులై వారే కంట్రోలు చేసే పరిస్థితులు రావాలని ఆశిస్తున్నాం. ఏమైనప్పటికి. వారు అట్లా చెప్పడం భావ్యంకాదని నేను మనవి చేస్తు న్నాను.

సుబ్బయ్యగారు మిసిలేనియస్ ఐటమ్స్ లేవు అన్నారు. అందులో details ఉన్నాయి.

వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ— 'పోచంపాడుకు 85 లక్షలు యిచ్చారు, సంతోషం. అయితే దీనిని అన్ ప్రొడక్టివ్ ఐటమ్ క్రింద వేశారేమిటి' అన్నారు. ఖర్చు పెట్టేప్పుడు అన్ ప్రొడక్టివేగదండి. అసలు స్కీము అన్ ప్రొడక్టివ్ అని కాదు.

శ్రీ టి. నాగిరెడ్డి: అన్ ప్రొడక్టివ్ స్కీము అంటే అట్లాగే అర్థం చేసుకో వలసి వస్తుంది. అట్లా కాకపోతే సరే.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అట్లా కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: మైనర్ హెడ్, మేజర్ హెడ్స్‌లో యీ విధంగా అన్ ప్రొడక్టివ్ ఐటమ్స్ క్రింద వేస్తే ఎవరైనా అవిధంగా అభిప్రాయపడ తారు: పొరపాటైన అభిప్రాయం వస్తుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : నేను డిపార్టుమెంటువారిని కూడా అడిగాను. ఖర్చు పెట్టేప్పుడు ప్రొడక్టివ్ ఏమీ వుండదు కాబట్టి ఈ విధంగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం loans తీసుకుంటుంది. మేము వాటిని బడ్జెట్‌లో చూపిస్తూనే వున్నాం—ఈ సంవత్సరం యింత తీసుకుంటామని. మీ అనుమతితోనే తీసుకుంటున్నాం. Constitution లో వున్నది. ఈ లెజిస్లేచర్‌కు ఒక లిమిట్ ప్రిస్క్రైబ్ చేయవచ్చు శాసనం ద్వారా. ప్రతి సంవత్సరం ప్రజలనుండి యింత తీసుకుంటామని చెబుతూ వుంటాము ఆ విధంగా చేస్తూవున్నాము. మీ శాంక్షను తీసుకునే చేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దీనిపై లోక్‌సభ ఎస్టిమేట్సు కమిటీవారు విచారణ చేశారు బడ్జెట్‌లో ప్రొవిజన్ వుంది కాబట్టి, ఒప్పుకున్నామనేది శాంక్షన్ కాదు. యునైటెడ్ స్టేట్స్‌లో గాని, బ్రిటన్‌లోగాని, కెనడాలో, ఆస్ట్రేలియాలోగాని ఏ విధంగా వున్నదో చూడండి. 'బడ్జెటులో శాంక్షన్ చేశాను సదా' అంటే ప్రతిదానికి మా శాంక్షన్ ఎందుకు అడుగుతున్నారు!

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : కెనడా, ఆస్ట్రేలియాలు మనకు చాలా దూరంలో ఉన్నాయి.

పోతే, యన్.డి.యఫ్. గూర్చి వారు చెప్పింది చాలా uncharitable. ఎవరో ఒకరిద్దరు చేసి ఉండవచ్చు. ఎవరు కలెక్ట్ చేసినా అంతా లెక్కకు వచ్చింది. ఎక్కడైనా ఒకటి, అరా యిటువంటివి వుంటే వుండవచ్చును. లేదని నేను అనడానికి వీల్లేదు. అటువంటివేమైనా వుంటే అవి ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. శిక్షిస్తూనే వున్నామని మనవి చేస్తున్నాను. యన్.డి.యఫ్.లో మిస్ అప్రోప్రియేషన్ జరిగిందని అనడం అంత బాగా లేదు. ఈ సప్లిమెంటరీ బడ్జెటు అనేది కేంద్ర ప్రభుత్వానికీ వున్నది, మనకూ వున్నది. మేము కోరే పద్దులు న్యాయమైనవా, కావా అనేదే తమరు చూడవలసింది. అనుకోని ఖర్చులు రావడం వలన యిది తీసుకురావలసి వస్తూవుంటుంది. పోచంపాడుకు 85 లక్షలు అనుకున్నాం. ప్రధాన మంత్రిగారు ఫౌండేషన్ వేసినతర్వాత కార్యక్రమం చురుకుగా జరిపే నిమిత్తం 50 లక్షలు యివ్వవలసివచ్చింది. ఇలాగే యింకొకదానికి అది మీ అనుమతితోనే జరుగుతున్నది తప్ప, యింకొకటేమీ కాదు. ఇది ప్రభుత్వంలో ఎవరున్నా తప్పేదేమీ కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఒరిజినల్ గ్రాంటు క్రిందనేనా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఒరిజినల్ గ్రాంటు అంటే—అది ఆ ఐటమ్‌ను బట్టి వుంటుంది. రేపు ప్రొద్దున్న నేను బడ్జెటు ప్రెజెంటు చేసినప్పుడు కాకపోతే, తరువాత శాంక్షన్ కావచ్చు. హఠాత్తుగా రావచ్చు. కనుక అందులో తప్పేమీ లేదు.

మేము ఏదయితే కంటిన్జెన్సీ ఫండు నుండి ఖర్చు పెడతామో, immediate గా first opportunity తీసుకొని దానిని సభముందు పెట్టాలి. సాధ్యమైనంతవరకు యిది రాకుండా చూడాలి. అనుకోని విధంగా వస్తే చేయాలి తప్ప యిందులో ఇంకేమి లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : సప్లిమెంటరీ బడ్జెటుకు నేను కొశ్చన్ చేయలేదు, అదిగాక యింకొక additional budget ఏమిటి? ఒకరోజు తర్వాత కూడా కాదు, అదే రోజున తీసుకువస్తున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : దానివలన నష్టమేమిటి।

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : రోజుకొకటి చొప్పున తీసుకువస్తారా, This is improper.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : సాధ్యమైనంతవరకు అంతా యిప్పుడే include చేసి యిచ్చాము. రేపు ప్రొద్దున హఠాత్తుగా యింకొకటి వస్తుంది. అటువంటప్పుడే తీసుకువస్తాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నా point ఏమిటంటే—సప్లిమెంటరీ బడ్జెటుని నేను కొశ్చన్ వేయడం లేదు. 15 రోజులకొకసారి జ్ఞాపకం వచ్చినప్పుడల్లా అడిషనల్ గా యింకొకటి తీసుకువస్తూవుంటే అది సరియైన పద్ధతి ఎలా అవుతుంది? It is not proper.

Mr. Deputy Speaker: The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1963, be read a first time."

The motion was adopted.

Sri K. Brahmananda Reddy: Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1963, be read a second time."

The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1963

Mr. Deputy Speaker: The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1963, be read a second time."

The motion was adopted.

Clause 2

Mr Deputy Speaker: The question is:

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Schedule

Mr. Deputy Speaker: The question is:

"That Schedule do stand part of the Bill."

The motion was adopted.

Schedule was added to the Bill.

Clause 1

Mr. Deputy Speaker: The question is:

"That Clause 1 do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

Preamble

Mr. Deputy Speaker: The question is:

"That Preamble do stand part of the Bill."

The motion was adopted.

Preamble was added to the Bill.

Sri K. Brahmananda Reddy : Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1963, be read a third time."

Mr. Deputy Speaker : Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Audit Report లో.. . .

The following were the important types of objections:

Non-sanctioning of estimates for works	13.3 crores
Excess over estimates for works	9.15 crores
Non-submission of detailed bills, vouchers and stamped receipts	15.6 crores
Miscellaneous	6.81 crores

ఈ objections ఎందుకు వస్తున్నాయి ? budget అదనంగా తెస్తున్నాము. Time కు తేవడం లేదు, proper wayలో తేవడం లేదు. తొందర వచ్చినప్పుడల్లా తెస్తున్నాము.ఎప్పుడు ఆలోచన వస్తే అప్పుడు తెస్తున్నాము. Re-appropriationకు తెస్తున్నాము. తప్పులు జరుగుతున్నాయి. వీటి గురించి Accounts Committee ప్రతిసారి చెబుతున్నది. వాటిని ఖాతరుచేయడం లేదు. అన్యాయంగా వున్నది. Appropriation ప్రధానమైనది. దీనిని గూర్చి ప్రభుత్వం ఏమి చేస్తుంది ?

(No reply)

Mr Deputy Speaker : The question is.

"That the Andhra Pradesh Appropriatson (No. 3) Bill 1963, be read a third time."

The motion was adopted.

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963.

Sri N Sanjeeva Reddy : Sir, I beg to move.

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963, be read a first time."

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963

Mr. Deputy Sperker : Motion moved.

శ్రీ యన్. సంజీవరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లు గురించి పెద్ద వుపన్యాసం అనవసరం. దీనిని గురించి చాలా రోజులుగా అనుకుంటున్నాము, గడచిన సంవత్సరమే దీనిని తీసుకు రావాలనుకున్నాము. Emergency వల్ల, యితర కారణాలవల్ల తీసుకురావడం పడలేదు. అసెంబ్లీ సభ్యులు తమ బాధ్యతల ననుసరించి తమ నియోజక వర్గాలలోగాని ముఖ్యపట్టణమైన హైదరాబాదుకు రావడంలో గాని ఎంతో ఖర్చుకు గురి కావలసి వుంటుంది. ఇవన్నీ శాసన సభ్యులకు తెలిసిన విషయాలే శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులుగ తాము నిర్వహించవలసిన కార్యక్రమాలు సవ్యంగా జరుపుకోడానికి, తమ బాధ్యతలు గుర్తించి ఖర్చులు భరించుకోడానికి అవకాశం కల్పించుకోడం, ఇది జీతాల బిల్లు కాదు, ఆదాయానికి కాదు, బాధ్యతలు పెరిగినందున ఈ బిల్లు తేబడినది. ఇందులో బ్రహ్మాండమైన మొత్తం పెంచలేదు. 50 రూపాయలు మాత్రమే పెంచడానికి నిర్ణయించాము. ఒక్కమన రాష్ట్రంలో మాత్రమే పెంచడం జరగలేదు. మద్రాసు, ఆంధ్రప్రదేశ్ యీ రెండు రాష్ట్రాలలోను మాత్రమే 150 రూ.లు మాత్రం యివ్వబడుతోంది. ఇతర అన్ని రాష్ట్రాలలోను పెంచడం జరిగింది. పూర్వం 30 వ సంవత్సరంలో శాసన సభ్యులకు 75 రూ.లు మాత్రమే యిస్తుండేవారు. అ తరువాత 46 వ సంవత్సరంలో స్వరాజ్యానంతరం 150 రూ.లకు పెంచడం జరిగింది. ఇప్పుడు అప్పటికంటే constituency తో ఎక్కువ close touch పెట్టుకోవలసిన బాధ్యత ఎక్కువ అయింది. 37 వ సంవత్సరంలో voters సంఖ్య చాల తక్కువగా వుండేది. 47 వ సంవత్సరంలో కూడ తక్కువ వుండేది, కాన్స్టిట్యుయన్సీ పెద్దగా వుండేది కాని, ఆ తరువాత ఎన్నికలలో adult franchise రావడం వల్ల శాసన సభ్యుల బాధ్యతలు ఎక్కువగా పెరిగాయి. తమ నియోజకవర్గంతో హెచ్చుగా సంపర్కం ఏర్పరచుకోకపోతే, constituency తో touch లో వుండకపోతే, ఆ నియోజకవర్గంలోని ప్రజల కష్ట సుఖాలు గుర్తించి, వారికి తోడ్పడకపోతే యీ ప్రజాస్వామ్యంలో ఎన్నుకోబడడం కాని,—దేనికైన కష్టాలు వస్తాయి. నియోజక వర్గాలలో, తాలూకాలలో ప్రమాదాలు వచ్చినప్పుడు ప్రభుత్వ దృష్టికి వెంటనే తేవడానికి జిల్లా కేంద్రాలకూ పలుమార్లు పోవలసి వుంటుంది. నియోజకవర్గములు తాలూకాలలో వుంటాయి. అక్కడకు జిల్లా కేంద్రాలకు, ఇంకా అవసరమైతే రాష్ట్ర కేంద్రానికి కూడ రావడం యీ విధంగా చాల ఖర్చులకు గురికావలసి వుంటుంది. 200 రూ.ల ఖర్చు ఎక్కువ కాదని నా ఉద్దేశం. న్యాయంగా పనిచేసే వారికి, నియోజకవర్గంలో వున్న ప్రజల కష్ట సుఖాలు దృష్టిలో వుంచుకొని పనిచేసేవారి ఖర్చులకు ఇది. ఇది ఆదాయం కోసం గాని, కుటుంబానికి ఉపయోగించుకోవడమునకుగాని కాదు. ఖర్చులకు 200 రూ.ల యివ్వడం బ్రహ్మాండమైన విషయం కాదని నా ఉద్దేశం. ఇటువంటివి వచ్చినప్పుడు యితరులకు N. G. O లకు ఎంత యిస్తున్నారు అని పోలుస్తారు. వారు పనిచేస్తున్నారు, శాసన సభ్యులు కూడ పనిచేస్తున్నారని నా భావం. వీరు

తక్కువ పనిచేయడం లేదు. వీరికి గంటలు లేవు. రాత్రి పగలు తిరుగుతూ వుంటారు. నియోజకవర్గాలనుంచి ప్రజలచే మాటలు పడి, భరించి కష్ట సుఖాలలో భాగస్వాములుగ వుంటూ కార్యక్రమాలు జరిపేవారికి ఖర్చులకు యిది. కాని వారి కుటుంబాలను పోషించుకోవడానికి కాదు. ఇది allowance అని నేను చెబుతాను. తాము పెట్టుతున్న ఖర్చులకు, రైలు చార్జీలు, బస్ చార్జీలు telegrams, telephones ఇలాంటి ఖర్చులకు సరిపోతే చాలునని నా ఉద్దేశం. నిజంగా పనిచేస్తున్న వారికి 200 రూ.లు ఇవ్వడము బ్రహ్మాండమైన విషయం కాదు. ఇది చాలదనే నా ఉద్దేశం. వ్యక్తుల ఆదాయం కోసం పెంచుకుంటున్నది కాదు. శాసన సభ్యులు యిందులో చేరి కూర్చుని వారి జీతభత్యాలు వారే పెంచుకుంటున్నారు అనే అపవాదుకు గురౌతామని ఎవరైనా సందేహించవచ్చు. కాని, నిజంగా పనిచేస్తున్న వారికి యిస్తే ప్రజలు హర్షిస్తారని నా ఉద్దేశం. నియోజకవర్గాలతో సంపర్కం ఏర్పరచుకొని, కష్ట సుఖాలు వింటున్న శాసన సభ్యులు 200 రూ. లు తీసుకోవడంలో స్వలాభం ఏమీ లేదని ప్రజలుకూడ గుర్తిస్తారని నా విశ్వాసము. ఇతరులతో పోల్చి చూసుకోవాలి మనది భారతదేశంలో ప్రత్యేకమైన రాష్ట్రం లేదు. గడచిన 5, 6 ఏండ్లలో ఎన్నో రాష్ట్రాలలో పెంచారు. మనరాను రాష్ట్రంలో తప్ప భారతదేశంలో వున్న అన్ని రాష్ట్రాలలోను మనకంటే చాల హెచ్చుగానే ఉన్నది. కొన్ని రాష్ట్రాలలో ప్రతినెలలో 300 రూ.లు తీసుకుంటున్నారు పార్లమెంటు సభ్యులకు 400 రూ. లు యిస్తున్నారు. Majority of the States లో 250 రూ.లు వున్నది. 3-4 రాష్ట్రాలలో మాత్రమే 200 రూ.లు వున్నది. ఇది వున్న position. మనం మాత్రం మడిగట్టుకొని శాసన సభ్యులు యింతకంటె ఎక్కువ పుచ్చుకోడానికివీలు లేదు, 150 రూ.లకు ఎక్కువ అయితే వారే భరించుకోవాలి, ఆస్తి పాస్తులుంటే ఖర్చు అయినా భరించుకోవాల్సిందే కాని ప్రభుత్వం నుంచి తీసుకోవడానికి వీలులేదు అంటే honstey and the hard work కు యిది ఒక premium అవుతుందేమోనని నా ఉద్దేశం. 200 కాదు పదో, పాతికో ఎక్కువ తీసుకున్నా న్యాయంగా పని చేశామనిపించుకుంటే రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు సంపాదించగలంగాని ఎక్కువ తీసుకొంటున్నందువల్ల యింకొక రకంగా వుంటుందని నేననుకోను. ఇవన్నీ దీర్ఘంగా ఆలోచించిన తరువాత జంకుతూ వుండడం మంచిది కాదు, చేస్తున్న పని మంచిది అనుకున్నప్పుడు సవ్యంగ ధర్మంగా, న్యాయంగా చేస్తున్నామనుకున్నప్పుడు ఖర్చులకు 50 రూ.లు ఎక్కువ యివ్వాలనుకోడంలో తప్పు లేదని నా విశ్వాసం, నేను ఆ విశ్వాసంతో తెస్తున్నాను. నెలకు 50 రూ.లు ఎక్కువ యిచ్చినంత మాత్రాన నన్ను బ్రహ్మాండంగా అభినందిస్తారనో, హర్షిస్తారనో కాదు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని, నియోజకవర్గాలలో తిరిగి పనిచేసేవారికి 200 రూ.ల ఖర్చు చాలదనే నా ఉద్దేశం. మంత్రిగా గాక, శాసన సభ్యుడుగా వున్న రోజులు వున్నాయి. నా అనుభవం కూడా వుంది. తమ బాధ్యతలను గుర్తించి పనిచేయకుండా వుండేవారికి మిగలవచ్చు గాని, రాత్రి పగలు 'తిరిగి', చదువుకొని వ్రాసి, ఉద్యోగస్తులకు, మంత్రులకు వ్రాస్తూ తమ కార్యక్రమాలలో నిమగ్నులయ్యేవారికి యీ వసతి కల్పించడం ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చేయడం

అవుతుందే కాని వ్యక్తుల లాభంకోసం కాదని నేను చెబుతున్నాను. ఇతర రాష్ట్రాలలో యిస్తున్న జాబితా కూడ నా దగ్గర ఉంది మనం చాల conservative గా వుంటున్నాము. మద్రాసు, మన రాష్ట్రం పాత పద్ధతులలో వుంటున్నాము గాని బాధ్యతలు పెరిగాయి కాబట్టి, అందుకు అనుగుణ్యంగా ఖర్చులకు సరిపడునట్లు యిదివరకు చేసుకోకపోయినా యిప్పుడైనా చేసుకోవడం చాల మంచిది. అస్సాము రాష్ట్రంలో ఇపుడు రు 250 ఇస్తున్నారు బీహారులో రు. 250 లు ఇస్తున్నారు. గుజరాతులో రు 150లు ఇస్తూ మరొక రు 100 లు consolidated allowance ఇస్తున్నారు. అంటే పేరు వది పెట్టినా రు 250 లు ఇస్తున్నారన్న మాట, తిరిగి D. A అలవన్సులు ఇస్తున్నారు. మన రాష్ట్రంతో పోల్చి చూస్తే చిన్న రాష్ట్రమైన జమ్మూ కాశ్మీరులో రు 200 ఇస్తున్నారు. కేరళలో రు 200 లు మధ్యప్రదేశ్ లో రు 200 లు ఇస్తున్నారు. ఒక్క మద్రాసు రాష్ట్రం మాత్రం రు 150 లు ఇస్తున్నారు. మనం last గా వుండాలా, వారు last గా వుండాలో అని పోటీ పడ్డాము మనం raise చేస్తే వారూ raise చేస్తారు అనుకుంటాను. మహారాష్ట్రలో రు 250, మైసూరులో రు 250 లు, ఒరిస్సాలో రు 200, పంజాబులో 300, రాజస్థాన్ లో రు 250 ఇస్తున్నారు యు. పి లో రు 300 ఉన్నది. దానిని రు 300 లకు పెంచడానికి ఆలోచిస్తున్నారని పత్రికలలో చదివాము. కాబట్టి యు. పి కూడా రు 300 లకు పోతోంది వెస్టు బెంగాలులో రు 200 లు ఇస్తున్నారు. ఒక్క మద్రాసు తప్పితే అన్ని రాష్ట్రాలలోను శాసన సభ్యులు మన రాష్ట్రంలో కంటె ఎక్కువ తీసుకొంటున్నారు. వారికన్న మన శాసన సభ్యులు తక్కువ పని చేస్తున్నారని నేను అనుకోను. వీరుకూడా తమ నియోజకవర్గాలలో తిరిగి ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియచేస్తూనే ఉన్నారు. వారు న్యాయంగా వుండాలంటే వారి ఖర్చులైనా ప్రభుత్వం, ప్రజలు భరించాలి. శాసన సభా సభ్యత్వం ఒక అధికారం, ఒక హోదా కాదు. ప్రజలకు సేవ చేయాలనే దృష్టితో అనేక కష్ట నష్టాలకు గురి కావలని వుంటుంది. రు 50 లు పెంచడమనేది పెద్ద విషయం కాదనే నా ఉద్దేశం. ఇట్లా పెంచడం వల్ల ఎంతో హెచ్చుగా బడ్జెటులో ఖర్చు అయ్యేది కూడా లేదు. ఇది కూడా పరిశీలన చేయించాము. మిగిలిన వారికి పెంచడం లేదే అంటే వారికి రు 10 లు పెంచినా కొన్ని కోట్లు ఖర్చు అవుతుంది. శాసన సభ్యులకు రు 200 లకు పెంచడంవల్ల 221 వేలు మాత్రమే ఖర్చు అవుతుంది. అదనంగా అయే ఖర్చు చెబుతున్నాను. 130 కోట్ల బడ్జెటులో రు 2,21,400 లు to be correct అంత మితిమీరిన ఖర్చు కాదని నా ఉద్దేశం. శాసన సభ్యులు ఇంకా హెచ్చుగా తిరగడానికి ప్రజల కష్టాలు ప్రభుత్వ దృష్టికి తేవడానికి వీలవుతుందన్న ఆశతో విశ్వాసంతో ఈ బిల్లు తేబడింది. దానిని అందరూ అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు శాసన సభ్యుల జీతాలను—తెలుగులో మాట జీతాలే అనుకుంటాను, పెంచడానికి బిల్లు ప్రతి

పాదిస్తూ శాసనసభ్యులయొక్క అవసరాలు ఏమిటో, ఈరోజు నియోజకవర్గాల్లో ప్రజలతో నిత్యసంబంధాలు పెట్టుకోవాలంటే ఇచ్చేది ప్రయాణఖర్చులకుకూడ చాలదు. కాబట్టి పెంచుతున్నాము అన్నారు, వాదనలు చాలానే చెప్పవచ్చును. మద్రాసు తప్ప మిగతా రాష్ట్రాలలోకూడా అత్యధికరాష్ట్రాలలో రు. 250 లు ఉన్నదని ఒకటి రెండు రాష్ట్రాలలో రు. 300లుఉన్నదని, మూడు నాలుగు రాష్ట్రాలలో రు. 200 లు ఉందని మనం 1946 నుంచి తీసుకునేరు రు. 150 తోనే బాధ్యతలు పెరిగినప్పుడుకూడా ఎందుకుండాలని చెప్పవచ్చును. శాసన సభ్యులకు ఇచ్చే రు. 150లు వారి ప్రయాణకర్చులకైనా సరిపోతాయా అనేది సమస్యకాదు. ఆ రకంగా చూస్తే రు. 200లు కాదు, రు. 500లు అయినా సరిపోతాయా అనే సమస్య వస్తుంది. మనం ప్రజాప్రతినిధులుగా ఇక్కడకు వచ్చాము. మన ప్రజలకు చాలా అవసరాలున్నాయి. గత 200 సంవత్సరాలకుపైగా బ్రిటిషు సామ్రాజ్యవాద తత్వంక్రింద నలిగిపోయివున్నాము. గత 16 సంవత్సరాలుగా ఎంత ప్రయత్నంచేసినప్పటికి ప్రజలకు కనీస జీవిత అవసరాలుకూడా ఇవ్వలేకపోతున్నాము. శాసనసభ్యుని బాధ్యత దృష్టిలో పెట్టుకుంటే ప్రజలతో నిత్యసంబంధాలు పెట్టుకోవడానికి రెండు వందలుకూడా చాలదనే వాదనలు బాగానే ఉండవచ్చును. పార్లమెంటులో నందాగారు చెప్పారు. మన దేశంలోని 45 కోట్ల జనాభాలోను 25 కోట్లమంది జనం రోజుకు అప్పుగా తెచ్చుకున్నా 7½ అణాలకంటె తలకు రానిపరిస్థితి ఉందని చెప్పారు. అంతదూరం ఎందుకు? 1958-59లో కూడ మన గవర్నమెంటు చిన్న ఉద్యోగుల విషయమై పే కమిటీ వేశారు. రు. 300లు పైగా తలకు తెచ్చుకునేవారి సంగతి, వారిని పేరుతో పిలిచినా, పట్టించుకోనక్కరలేదనే అనుకుందాము, ఆలోపులో వున్నవారు అనేకమంది, బడిపంతుళ్ళు గుమాస్తాలు మొదలైనవారు క్లాస్ IV ఉద్యోగులు, మునిసిపాలిటీలు మొదలైనవాటిల్లో ఉండేవారు సుమారు రెండ లక్షలమందికి పైగా ఉంటారనుకుంటాను. క్లాస్ IV ఉద్యోగులకు నెలకు 60-70 రూపాయలకంటె ఎక్కువ రావడంలేదు. వారికి ఎంత బాధ్యతలున్నాయనేది కాదు. ప్రజలతో నిత్యసంబంధాలు విషయంకాదు, వారుకూడా కనీసం రోజుకు 7-8 గంటలు పనిచేస్తున్నారు, వారు కుటుంబాలను రు. 150లు తోను ఇంకా తక్కువతోను ఎట్లా గడుపుకోగలరు? వారు ఈరోజు కోరేది ఏమిటి? తలకు రు. 10 లు అయినా ఎక్కువ చేయించాలని అడుగుతున్నారు, క్రొత్తగా ఇవ్వాలని అనడంలేదు. జీవన స్థాయిని పెంచాలని అడగడంలేదు. పే కమిటీ నిర్ణయించిన ప్రకారం revise చేసిన తరువాత నాలుగు సంవత్సరాలలోరు ధరలు పెరిగాయి కాబట్టి 50% వరకు కూడా పెరిగాయి. కాబట్టి ధరలు ఏమోతాదులో పెరిగాయో ఆమోతాదుకు ఇవ్వాలని కూడా అనేక కారణాలచేత అడగడంలేదు. ప్రభుత్వానికి డబ్బులేదు; అభివృద్ధి కార్యక్రమాలున్నాయి. కుటుంబానికి రు. 10లు చొప్పున చిన్న ఉద్యోగికి ఇవ్వాలని అడుగుతున్నారు. రు. 300లు లోపు తెచ్చుకునేవారికి లేక రు. 200లు లోపు తెచ్చుకునే వారికి రు. 10లు చొప్పున ఇవ్వడానికి తయారా? ఆర్థిక మంత్రిగారు అనేక వర్యా

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963

యాలు ఈ సెషన్‌లోనే చెప్పారు. చాలా ఖర్చు అవుతుంది కాబట్టి ఏమాత్రం ఆలోచించడంలేదని చెప్పారు. ధనవంతులపై వేసే పన్నులన్నీ కేంద్ర ప్రభుత్వం తన చేతులలో పెట్టుకున్నది. వారి ఉద్యోగులకు మన ఉద్యోగులకు తారతమ్యం చూపుతూనే ఉన్నారు. వారికికూడా కడుపునిండా ఇవ్వకపోయినా, ఎవరికి ఎక్కువ డబ్బు వస్తుందో వారే పెంచుకోవడం, అత్యావసరం అన్నవారికి దిక్కులేకుండా చేసే పరిస్థితి ఇపుడున్నది, ఒకే పట్టణంలో ఒకే ఆఫీసులలో ఉన్నవారికి తారతమ్యం ఉంటుంది. చిన్న ఉద్యోగులకు ఏకొంచెం పెంచాలన్నా, ఏ వృత్తివారికి పని చూపించాలన్నా రాష్ట్రాలకు డబ్బులేదు, డబ్బులేదు కాబట్టి సామాన్య రైతులపై పన్నులు వేయవలసివస్తోంది. సామాన్య రైతాంగంమీద పన్నువేయడం ఒక అలవాటుగా అయిపోతోంది, వేలు, లక్షలు ఆర్జిస్తూ ఆదాయపు పన్ను కట్టవలసినవారిలో 40% మాత్రమే వారు చెప్పిన లెక్కల ప్రకారం కడుతున్నారని కృష్ణమాచారిగారే చెప్పారు 60% కట్టడం లేదన్న మాట. Income tax, Corporation tax మొదలైన వాటిక్రింద 300కోట్లు వసూలు అవుతోందంటే కనీసం మరొక 300 కోట్లు అయినా ఎగవేత వుంటోందన్న మాట. దానిని వసూలుచేసే ప్రయత్నాలు చేయకుండా సామాన్య రైతులమీద పన్నులు వేస్తూపోతున్నారు. ఏ సమస్యపై వచ్చినా రైతులపై పన్నువేయాలి, ఇదివరకే వేశాము కాబట్టి మరల వేయడానికి సాధ్యంకాదని చెబుతున్నారు, రైతులపై పన్ను వేయాలని నేను అడగడంలేదు. వేయవలసినవారు కోటీశ్వరులు, లక్షాధికారులున్నారు. ఎక్కువ వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుదామంటూంటారు కాని, రైతులపై పన్నులు వేస్తుంటారు. ఇటువంటి పరిస్థితులలో ఈబిల్లు వస్తోంది. ప్రజా ప్రతినిధులుగా మనం ఈబిల్లును చూడవలసివున్నది. శాసన సభ్యులకు రు. 150లు సరిపోతుందా అనేది సమస్యకాదు, మేము తీసుకునేది రు. 1000 పే, ఇతర అలవన్సులు కలుపుకున్న కొంతమంది గెజెటెడ్ అఫీసర్లకంటె మేము తక్కువ తీసుకుంటున్నామని మంత్రులు కూడా అనవచ్చును. ఇది హోదా సమస్యకాదు.

(Mr. Speaker in tke chair)

ఆ హోదాలు, ఆ గౌరవాలు చూసుకుంటే ప్రభుత్వ సెక్రటరీలకంటె శాసన సభ్యులకు precedence ఎక్కువ. ఆ హోదాకు తగిన రీతిగా జీతం ఇవ్వాలంటే రెండు వందలు కాదు, రెండువేలు యివ్వాలి. రెండువేలు యివ్వడానికి వీలులేదు. రెండు వేలు కావాలని ఏ శాసనసభ్యుడూ అడగడంలేదు. ఎందుకు అడగడం లేదంటే చేసే బాధ్యతగాని గౌరవంకాని సెక్రటరీలకంటె తక్కువ ఉందనే ఉద్దేశముతో కాదు, మనం ప్రజాప్రతినిధులుగా వచ్చినప్పుడు సామాన్యమైన ప్రజలకు అనేక సౌకర్యాలు చేయడానికి మనం చేయలేని పరిస్థితిలో ఉన్నాము. రోజుకి పదెనిమిది గంటలు పనిచేసే చిన్న చిన్న ఉద్యోగస్థులకు నెలకు కనీసం అయిదురూపాయలో పదిరూపాయలో పెంచి యిదివరకున్న జీవిత స్థాయిని పడిపోకుండా ఉంచేదానికి తయారుగాలేము. మనం అభివృద్ధి

కార్యక్రమాలకు అంటూ, దేశరక్షణ అంటూ రైతాంగంమీద గత రెండు సంవత్సరాల లోపల యిదివరకు 10 కోట్లు ఉండేది యిప్పుడు 20 కోట్లకు పన్నులు పెంచినాము. ఈ పరిస్థితులలో మనం శాసన సభ్యులకుమాత్రం బాధ్యతలు ఎక్కువైనవి కాబట్టి 150 నుంచి 200కిగాని 250కి గాని జీతం పెంచుకున్నామంటే ప్రజలదగ్గర సమాధానం చెప్పుకోవడం తేలికయిన విషయంకాదు. మిగిలినవారికి వచ్చినప్పుడు వారి అవసరాలను గుర్తించాలి, పరి విషయమే కాదు, నిత్యం కుటుంబాన్ని పోషించడానికి వచ్చినప్పుడు డబ్బులేదని తేలికగా వస్తుంది, మనకు రెండు లక్షలు కావచ్చు. మూడులక్షలు కావచ్చు మాత్రం సమస్య వచ్చినప్పుడు అత్యంత అవసరమైనవాటిని మనం చేసుకోలేకుండా రైతాంగంమీన, సామాన్య ప్రజలమీద విపరీతంగా పన్నులు వేస్తూ శాసన సభ్యుల దగ్గరకు వచ్చినప్పుడు నిజమైన అవసరాలేకావచ్చు, వాటిని దృష్టిలో పెట్టుకొని 50 రూపాయలో పంద రూపాయలో పెంచుకున్నామంటే ప్రజలు హర్షిస్తారనుకోవడంలేదు. అందుచేత మిగిలినవారికి కాస్తో కూస్తో అభివృద్ధి చేస్తున్నప్పుడే, N. G. Os. కి అయిదో పదో పెంచితే ఆ సందర్భములో మనం 50 రూపాయలు పెంచుకుంటేపోనీలే మాకు 5 వచ్చింది కాబట్టి వారికి 50 రూపాయలు వచ్చిందని ఊరుకుంటారు. వారికి ఏమీలేదు, రెండవ ప్రక్కన రైతాంగంమీద 10 కోట్లు అదనంగా పన్ను వేసి ఆపన్నులను వేస్తూనే వుంటాం, కాని మా శాసన సభ్యుల అవసరాలు పెరిగాయి కాబట్టి రెండు లక్షలు పోగా మిగిలినదే ప్రజలకు ఖర్చు పెడుతున్నామని చెప్పవచ్చు. కాని ఈవాదన లన్నీకూడా ప్రజలముందు చెప్పి ఒప్పించడం సాధ్యమవుతుందా? ఆ దృష్టితో చూసినప్పుడు మిగిలిన రాష్ట్రాలలో ఏమి చేసినారనే సమస్యకాదు. 150 రూపాయలు ఖర్చులకు పూర్తిగా చాలకపోవచ్చు, ఉన్నదానితో పరకంగా వారు కడుపు మాడ్చుకొని యిబ్బందిపడుతున్నారో అదేరీతిగా మనంకూడ బ్రతుకవలెనన్న పరిస్థితి ఉంది. సోషలిజం తెచ్చి తారతమ్యాలను తొలగించదామనుకొని పదిహేను సంవత్సరాలైనా ఆచరణలో జరగడంలేదు. లేనివాడు లేనివాడుగానే ఉంటూ ఉన్నవాడే అదనంగా డబ్బు చేసుకొనడానికి వేరే మార్గాలుంటాయి. ఒకప్రక్కన సామాన్యరైతులమీద వితరీతంగా పన్నులు పెంచారు, లక్షాధికార్లమీద, కోటీశ్వర్లమీద పెంచితే అభ్యంతరం లేదు. Graded tax పద్ధతిని నిరాకరిస్తూ వచ్చారు. ఒకప్రక్క సామాన్యరైతులమీద కోట్ల కొలది పన్నులు పెంచుతూ రెండవప్రక్కన ధరలు పెరుగుతూ ఉంటే చిన్న చిన్న ఉద్యోగస్థులను జీవితస్థాయి పెంచడంకాదు, కనీసం ధరలు పెరుగుతున్న మోతాదులో అయిదో పదో యిచ్చి పడిపోతున్న జీవితస్థాయిని మరింత పడిపోనీయకుండా చేయాలంటే చేతకాదని ప్రభుత్వం ఒకప్రక్క చెబుతూ రెండవ ప్రక్కన శాసన సభ్యులు యిబ్బంది పడుతున్నారని జీతాలు పెంచడం సవ్యంకాదు, కాబట్టి యీ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ కె. పున్నయ్య (పాండూరు) : అధ్యక్ష మహాశయా, ఈ రోజున మనం చర్చిస్తున్నటువంటిన్నీ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించినటువటివిన్నీ శీర్షానం బిల

పరుస్తూ చాల ముఖ్యమైన విషయాలు చర్చిస్తున్నామని అనుకోవాలి. దేశంలో అనేక క్లిష్టపరిస్థితులు ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. మరి, N.G.Os. జీతాల సందర్భంలో కూడా ప్రభుత్వం ఉపేక్షించడంలేదు. ఆ విషయంకూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని నా అభిప్రాయము. వారి జీతాలకు శాసనసభ్యుల జీతాలకు సంబంధమే లేదని నా ఉద్దేశము. శాసనసభ్యులు చేస్తున్న కార్యక్రమాలు, వారి పరిస్థితుల దృష్ట్యా వారి జీతాలు పెంచాలా లేదా అనే సమస్య మన ఎదుట ఉంది. చాలా కాలంనుంచి కూడా సభ్యులు చాలామంది జీతాలు పెంచాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. ముఖ్యమంత్రిగారికి కూడా చాలా రోజులనుంచి తెలియపేస్తున్నాం. అసలు తీర్మానం ఎప్పుడో రావలసినటువంటిది. ఇప్పటికైనా వచ్చినదని సంతోషపడుతున్నాము. రెండు మూడు సంవత్సరాల క్రితం రావలసినదిగా ఉంది. అప్పటినుంచి తెలియజేస్తూ ఉంటే ముఖ్యమంత్రిగారు కాలయాపన చేస్తూనే యిప్పటికైనా తీర్మానం తెచ్చినందుకు అభినందిస్తున్నాను. ఈ సందర్భంలో మిత్రులు రామగోపాల్ రెడ్డిగారు మరొక మిత్రులు కూడా ఒక సవరణ ప్రతిపాదించినారు. ఎటు తిరిగి ప్రభుత్వంవారు శాసనసభ్యుల జీతాలు పెంచాలనే అభిప్రాయంతో ఉండినప్పుడు ఆ పెంచేది 200 రూపాయలనే దానికంటె మిత్రుడు రామగోపాలరెడ్డిగారు సవరణలో సూచనచేసినట్లు కనీసం 250 రూపాయలకైనా పెంచితే సంతోషంగా ఉంటుంది. ఇది గౌరవ సభ్యులు అందరి యొక్క అభిప్రాయమని నా ఉద్దేశ్యము. అయితే ప్రతిపక్ష సభ్యులు మాటవరుసకు చెప్పారో ఏమో ? వారికి మాత్రం శాసనసభ్యుల జీతాల సందర్భంలో సానుభూతి లేదా ? జీతాలు పెంచాలనే అభిప్రాయం లేదా ? కాంగ్రెసుపార్టీ సభ్యుల జీతాలు మాత్రమే పెంచాలని అనడంలేదే. మొత్తం శాసనసభ్యులందరి యొక్క అవసరాల దృష్ట్యా వారు నిర్వహించవలసిన కార్యక్రమాల దృష్ట్యా అవసరం. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వచ్చిన విజిటర్లను మర్యాదచేయవలసిన అవసరముంది ప్రతిరోజు నియోజక వర్గాలలో తిరగాలి. జిల్లా అంతటా పర్యటన చేయవలసిన అవసరం ఉంటుంది. చాల అవసరాల దృష్ట్యా హెడ్ క్వార్టర్సుకి రావలసి ఉంటుంది. అనేక సందర్భాలలో అధికారులతో, మాట్లాడుతూండడం సమితులలో పర్యటన చేయవలసిన అవసరం, జిల్లా పరిషత్తు కార్యక్రమాలు చూడవలసిన అవసరం ఉంటుంది. వీటన్నిటికి యిస్తున్న 150 రూపాయాలు చాలుతుందా ? కేవలం సభ్యులు తిరిగే ప్రయాణపు ఖర్చులకి 150 రూపాయాలు సరిపోలేదా ? కేవలం కాంగ్రెసుపార్టీ సభ్యులే తిరగడంలేదు. తక్కిన శాసనసభ్యులుకూడా తిరుగుతున్నారు. అందరి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇప్పటికైనా 200 రూపాయాలుకాదు 250 రూపాయాలను ఏర్పాటు చేస్తే చాల సంతోషంగా ఉంటుంది. నా యొక్క వినయ పూర్వకమైన సలహాను అంగీకరించి సభ్యులను సంతోషపెడతారని ఆశిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963

శ్రీ సి. బాలిరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. M.L.A. లకి ఇచ్చే గౌరవ వేతనాన్ని రు. 200/ లకి పెంచాము అని ఒక బిల్లును ప్రవేశపెట్టారు. M. L. A. ల బాధ్యత ఎంత పెరిగినది. ఎంత కష్టపడుతున్నారు ఎంత ఖర్చు పెట్టుకొంటున్నారు అని ఎప్పుడైనా ముఖ్యమంత్రి గారుగాని, ఇతర మంత్రులుగాని మాతోపాటు బస్సులలో quartersకి గాని తాలూకాలలో కారులలో ప్రయాణముచేస్తే తెలుస్తుందని మనవి చేస్తున్నాను శాసనసభ్యుడు లక్ష 24వేల జనాభాకు ప్రతినిధి. అందువల్ల రు. 200/లకు పెంచాలనే తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాను. అది రు. 300/లుగా వుండాలని నా అభిప్రాయము. (నవ్వులు).... ఈ లక్ష 24వేల జనాభాలో ఉద్యోగస్థులు, కూలీలు, రైతులు అందరు వున్నారు. వారందరికి కావలసిన కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులైన మాకుచెప్పుకొంటారు. వేరే విధముగా బ్రతకండి అని చెప్పితే దానికి సదుపాయాలున్నవనుకోండి కాని వీరు full time workers అయిపోయారు. ఇలా చదువుకొనే రోజులలో వినియోగించి వుండే అన్ని క్లాసులు బాగా Pass అయివుందునుకదా అని అనుకొంటూ వుంటాను. ట్రిక్టర్సు పుస్తకము కావాలని ఒక ఆయన ఉత్తరము వ్రాశాడు. నిన్నటినుంచి రు. 20/లు ఖర్చుపెట్టి టాక్సీలో తిరిగితే ఒక పుస్తకమే ఇక్కడ దొరికినది. ఇటువంటి పనులు ఎన్నో చేయాలని ఉత్తరాలు వస్తూవుంటాయి. వాటన్నింటికి బత్తా ఇస్తారా అంటే లేదు. సభ్యులకు ఇచ్చేది జీతముకాదు. గౌరవవేతనము అని చెబుతున్నాను. లేకపోతే సభ్యులకయ్యే బిల్లులన్నింటిని Pay చేసే పద్ధతిలో మార్పుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పబ్లిక్ విమర్శచేస్తారని, పేపర్సులో బ్రహ్మాండముగా వేస్తే చిన్న ఉద్యోగులు విమర్శ చేస్తారని కొంతమంది రు. 200/-లు అక్కరలేదు. రు. 150/-ల తోనే బ్రతుకుతాము అని చెబుతున్నారు. వాస్తవముగా ప్రతి వారికి ఎన్ని అప్పులు వున్నవో చెప్పమనండి. మంత్రులు రు. 10,000/-లు తీసుకొంటున్నారు. వారు ఏమైన తగ్గించుకొన్నారా కాని శాసనసభ్యులకు మాత్రము రు. 150/-లే వుండాలా ? అందువల్ల ఇంకొక రు. 50/-లు ఎక్కువ చేసినందువల్ల సంతోషపడరు. రు. 300/-లు చేయాలి. అలాచేస్తే వీరు తిరిగే దానికి, బిల్లులు చెల్లించుకొనే దానికి వీలువుంటుంది. Privilegesకి సంబంధించి మీరు సెక్రటరీలకంటె పెద్దవారు అని చెబుతున్నారు. కాని ఆచరణలో ఏమి సదుపాయాలున్నవి ఆలోచన చేయడములేదు. మా సంగతి అటుంచి కాంగ్రెసు మెంబర్సును అడగండి. ఇంగ్లండులో పార్లమెంటు మెంబర్సు జీతాలను ఎక్కువ చేయాలని అడిగితే 1,500 పౌండ్లనుంచి 2,000 పౌండ్లకు వెంటనే ప్రధాన మంత్రి అభ్యంతరములేకుండా ఒప్పుకోవడము జరిగింది. మద్రాసులో తక్కువగా వుంది అని కొందరు చెప్పారు. వారు అడ్డపంచెకట్టుకొని, అర్ధచొక్కా తొడుక్కొంటారు. తెలంగాణాలో ఆ మాదిరిగా వున్నారేమో చెప్పమనండి. ఏ సోషలిష్టు దేశములో అయినా రు. 150/-ల జీతము వున్నదేమో చెప్పమనండి. ఆర్థిక ఇబ్బందులున్న మాట వాస్తవమే. చిన్న ఉద్యోగస్థులకుకూడ వేతనాలను ఎక్కువ చేయాలని చెబుతు

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963

న్నాను వేరే మార్గాలను చూడండి. గుమాస్తాలు మన మాదిరి తాలూకాలలో తిరుగుతున్నారా అంటే లేదు. అటువంటి పరిస్థితులలో రు. 250/-లు చాలదు. అందువల్ల రు. 300/-లకు పెంచాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు దీనికి ఒప్పుకొంటారని విశ్వసిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, ఈ బిల్లును హృదయ పూర్వకముగా బలపరుస్తున్నాను. గౌరవ సభ్యులు బాలిరెడ్డిగారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెల్పుతున్నాను. (నవ్వులు) ....

అధ్యక్షా, మద్రాసునుంచి పూజ్యులు సుందరయ్యగారు వస్తున్నారు. అలాగే విశాఖపట్టణమునుంచి విశ్వనాథంగారు వస్తున్నారు. అలాగే గుంటూరునుంచి వావిలాల గోపాలకృష్ణయ్యగారు వస్తున్నారు. అపొజిషన్ అంటే ప్రభుత్వముతో పోట్లాడి దేశములో మంచిపనులను చేయించాలి. కాని ఇది శాసనసభ్యులకు ఇస్తున్న గౌరవ వేతనము. ఋషిలాంటి సుందరయ్యగారు దీనిని Oppose చేస్తున్నానని అన్నారు కాని హృదయ పూర్వకముగా పరిస్థితులు తెలిసి మాట్లాడారు.

అధ్యక్షా, ఒక లక్ష 50వేల జనాభాకు ప్రతినిధులుగా వున్నాము. కనీసము నెలకు 10 రోజులైన మా నియోజక వర్గాలలో తిరగాలి. Workers వుంటారు. కాంగ్రెసు పార్టీకి 10 మందేవుంటారు. కాని కమ్యూనిస్టు పార్టీకి 100 మంది వుంటారు. ఎన్నికలు అయిపోయిన తరువాత మళ్ళీ పనులు మాచేత చేయించాలికదా అధ్యక్షా. ఆ ఏరియాలలోకి వెళ్ళేసరికి బళ్ళలోగాని, బస్సుల్లోగాని వారేముందు వుంటారు. వారిని గౌరవించే బాధ్యత మాపైన వుంది. ఎందుకంటే మేము గెలిచాము. వారు మాకు ఓట్లు ఇవ్వకపోయినా తప్పనిసరిగా వారిని గౌరవించాలి. నాకు ఇచ్చే రు. 150/-లు ఖర్చు అయిపోతున్నవి. నా ఏరియాలో తిరుగుతున్నానో లేదో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని అడగండి. ప్రతి నెల రిపోర్టును పంపిస్తున్నాను ఇంతచేసినప్పటికి ప్రతిపక్షము నన్ను ఓడించేద్దామని ప్రయత్నముచేస్తూ వుంటారు. కాని ఓడించలేరు అధ్యక్షా. రు. 200/-లకు మన ప్రియతమ నాయకుడు సంజీవరెడ్డిగారు పెంచారనుకోండి. కాని బాలిరెడ్డిగారు రు. 300/-లకు పెంచాలని చెప్పారు. మన ఆర్థికపరిస్థితి బాగాలేదు. కాబట్టి కనీసము రు. 250/-లకయినా పెంచి శాసనసభ్యుల గౌరవాన్ని కాపాడతారని ఆశిస్తున్నాను. ఇక 15 సంవత్సరాలనుంచి ప్రజా ప్రతినిధిగా వుంటున్నాను. ఇక చదువులేని వాణ్ని నాలాంటి వాడిని కమ్యూనిస్టులో, స్వతంత్రపార్టీ వారో కుట్రచేసి ఓడించేస్తారనుకోండి. నాకు చదువులేదు. ఆస్థిలేదు. అందువల్ల సేవచేసిన నాలాంటి వారికి retire అయిన కాలములో పెన్షన్‌కూడ ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. (నవ్వులు) ... ...

Sri C. D. Naidu :With the permission of the honoured Chair, I seek tolerance from all my brother Members of this House who are supporting this Bill, to say a few words.I oppose this bill with a very delicate heart because it is of a delicate nature. But I oppose it with a certain amount of seriousness because it relates to me and to the Members of this Assembly and therefore it relates to us. Our status is of a peculier nature in the society; our association with all sections of people exist and we are also indirectly associated with the problems of various sections of people. We have been endeavouring very sincerely through our hard work to better the conditions of the poorer sections of the society but we are sure that we have not been able to achieve satisfactory results. As the same time, I realise the dignity and status attached to a Member of the Assembly apart fron the duties also. There is justification for an increase in the salary to our Members but there are various other sections of people in our society whose needs are more immediate and deserve to be looked into earlier than ours. In this connection, I may remind my brother Members and appeal to them that we are representatives of people first and it is our duty to help others before we help ourselves. In bringing this legislation, I am afraid that we are trying to help ourselves. I am sure in some capacity or other we have asked and requested our people to sacrifice and wait irrespective of the party to which we belong. Now with the same intention, I appeal to all the Members of this House to wait and sacrifice for some time before we can think of any increase in our salaries. Let us wait for better times. As public men and as Members of the Assembly representating the people, we are bound to give weight to public opinion. I am confident that at this juncature the public would only be against this

move because whether there is justification or not, they are against the quantum of rise in the salary. I am sure all the Members would agree with me that people of all sections would be allergic to such an increase in salaries, not with regard to the quantum, but with regard to the principle behind the increase of the salary when the salaries and emoluments of the other sections of people are not raised.

We know that there is heavy taxation, that there is a rise in the cost of living and prices are going up. In the initial Bill that was given to us, in the objects and reasons of the Bill, cost of living was included as a reason, but later it was removed. But the fact is established and wellknown that that has been covered up in the second Bill that has been given to us Therefore I oppose this Bill and I appeal to the Members to consider the various aspects of the matter and withdraw the Bill for the present. And there will come a time later when we can introduce the Bill and when we can pass it unanimously.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం) : ఈ దినం ముఖ్యమంత్రిగారు తీసుకు వచ్చిన ఈ శాసన సభ్యుల యొక్క జీతాలబిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తూ కొన్ని విషయాలను తెలియజేయదలచుకొన్నాను. ముఖ్యమంత్రిగారు శాసనసభ్యుల యొక్క కర్తవ్యాన్ని గురించి, వారి నియోజకవర్గములలో కాని, ప్రజలకుగాను చేస్తున్న కార్యక్రమాలగురించి విస్తారంగా చెప్పారు. శాసనసభ్యుల యొక్క బాధ్యతలు హెచ్చుగా వున్నివన్న సంగతి అందరకూ తెలిసినదే, ప్రజాస్వామ్యంతో దేశం యొక్క భవిష్యత్తుఅంతా శాసనసభ్యులపైన ఆధారపడి వుంది. శాసనసభ్యులు జాగ్రత్తగా, నిష్కల్మషంగా పనిచేస్తే దేశాభివృద్ధి కార్యక్రమాలు ముందుకుపోవటానికి అవకాశం వుందని ప్రజాస్వామిక దేశాలు చెబుతున్నాయి. శాసనసభ్యుల యొక్క జీతాలను ఇతర ఉద్యోగస్థుల జీతాలతో పోల్చిచూడటం సరైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. శాసనసభ్యులు తమ నియోజక వర్గాలలో పనిచేయుటానికి అయితేనేమి, తమ నియోజకవర్గాలలో ప్రజల కష్టసుఖాలు ప్రభుత్వదృష్టికి తీసుకురావటానికైతే నేమీ ఎంతో కష్టపడవలసివుంది. వారుతమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించటానికి

ఎంతో ఖర్చు పెట్టవలసివస్తుంది. మనది బీదదేశం కనుక 200 రు. 300 రూపాయలు అని ఆలోచిస్తాము, అభివృద్ధిచెందిన దేశాలలో అయితే పార్లమెంటు సభ్యులకు వేయిరూపాయలు పి. ఎ. కాక యింకా ఎంతో ఎస్టాబ్లిష్‌మెంట్ వుంటుంది. అంత మాత్రాన దేశానికి నష్టంలేదు, శాసనసభ్యులు ఎంతోకష్టపడి పనిచేసి తీసుకవచ్చే శాసనాలపైననే దేశంయొక్క భవిష్యత్తు ఆధారపడి వుంటుందని ప్రజాస్వామ్యదేశంలో మనం చూస్తున్నాము. అందువల్ల మనం జీతములు పెంచుకొంటున్నామని దీనిని ప్రజలు వ్యతిరేకిస్తారని నేను అనుకోను. వారు సంతోషిస్తారని నేను భావిస్తున్నాను, 2 లక్షలు హెచ్చుఅయినంతమాత్రాన పెద్దనష్టం లేదు. శాసనసభ్యులు కేవలం ఉత్తర ప్రత్యుత్తరాలు ఇవ్వటానికి 40, 50 రూపాయలు postal charges అవుతాయి. అందువల్ల శాసనసభ్యులను ఉద్యోగులతో, ఇతరులతో పోల్చటానికే అవకాశం లేదని సుందరయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. లక్షలాది ప్రజలచేత ఎన్నుకోబడిన మనం, వారు మనకు ఇచ్చిన గౌరవంవల్ల వారికంటె మీదుగా వున్నామనే గర్వంతో వున్నప్పుడే మనం ముందుకు పోగల్గుతాము. తమచేతుల్లో వుందికాబట్టి శాసనసభ్యుల జీతాలు పెంచుకొంటున్నారు అనేఉద్దేశ్యమే వుంటే పది సంవత్సరాలక్రిందట 500 రూపాయల జీతం కావాలనుకొంటే మాత్రం అడ్డేవారు ఎవరు ? ఎవ్వరూకూడ దీని విషయం వేరుగా తలంచరనే నేను భావిస్తున్నాను. ఉద్యోగస్థుల విషయంలో మన కాంగ్రెసు ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు వారికష్టసుఖాలు తెలుసుకుంటూ అవసరమనుకున్నప్పుడల్లా వారికి జీతాలు పెంచడానికి తగుచర్య తీసునుంటున్నవి. నిజముగా ఈ ఉద్యోగస్థులవిషయంలో మన ప్రభుత్వాలకంటే ఇంకే ప్రభుత్వాలుకూడ అంతశ్రద్ధ తీసుకోవని మనవి చేస్తున్నాను. మన కాంగ్రెసు ప్రభుత్వ వుద్యోగస్థుల పిల్లల విద్య విషయంలో తగుశ్రద్ధతీసుకుంటూ ఎంతచిన్న వుద్యోగస్థునికైనా 100 రూపాయల జీతం వుండాలని ఒక ఆశయం పెట్టుకున్నది. అందువల్ల వారు యీ విషయంలో మనమేదో అశ్రద్ధచేసి మనజీతాలనే పెంచుకుంటున్నామన్న ఆలోచనకు మాత్రం తావు లేదని, ప్రజానీకం సక్రమంగా అర్థంచేసుకుంటారుకాబట్టి ఇతరరాష్ట్రాలవారిస్తున్నట్లు మనప్రభుత్వంకూడా శాసనసభ్యులకు రు. 200 వరకిస్తె బాగుంటుందని నేను చెబుతూ ఈ బిల్లును సమర్థించుతున్నాను.

శ్రీ ఎం. రాజగోపాలరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏ భావాలను వ్యక్తంచేశారో ఆ భావాలను నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను, కాని వారు 200 రూపాయలన్నారు. అందుకు నా అభిప్రాయం భిన్నంగా వుంది. వారు నిజంగా ధైర్యశాలురు, ఈ విషయంలో ఎవ్వరేమనుకుంటారోనని కాని కమ్యూనిస్టువారు ఈ విషయంలో వ్యతిరేకంగా మాట్లాడుతారేమోనని కాని లక్ష్యం చేయకుండా వారు ఏది నిజంఅనుకున్నారో, న్యాయమనుకున్నారో నమ్మి ఆ విషయాలను ప్రకటించినారు,

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963

ఇక్కడ రెండువిషయాలున్నవి. ఒకటి ఎమర్జెన్సి, రెండవది డెవలప్ మెంటు, నిజంగా మనదేశంలో ఎమర్జెన్సి లేకపోతే, డెవలప్ మెంటు చురుకుగా జరుగకపోతే నేనుమాత్రం రు. 150 లకు బదులు రు. 100 లు చాలనేవాణ్ణి. కాని దేశములో ఎమర్జెన్సీవల్ల, డెవలప్ మెంటు యాక్టివిటీస్ ప్రతిగ్రామంలో జరుగుటవల్ల ప్రతిగ్రామానికి పోవలసిన పరిస్థితి ప్రతి శాసనసభ్యునికి కలుగుతుంది. శాసనసభ్యులు అప్పుడప్పుడు గ్రామాలకువెళ్ళి డెవలప్ మెంటు కార్యక్రమాలను పరిశీలించినట్లయితే అక్కడి ఉద్యోగులు తమ లోపాలెక్కువగా ఉంటే వీరువెళ్ళి ముఖ్యమంత్రిగారితోనో, శాసనసభలోనో మాట్లాడుతారన్న భయంతో చురుకుగా నమ్మకంగా పనిచేయవచ్చు. ఈ బిల్లు ప్రవేశపెట్టడం కాంగ్రెసుసభ్యులకు కాదుగాని ప్రత్యేకంగా ఇది అపోజిషన్ వాళ్ళకు ప్రయోజనకరంగా వుంటుందని అనుకుంటున్నాను. ఎందుకంటే కాంగ్రెసులో 16 మంది మంత్రులున్నారు. వారు ప్రతి గ్రామం టూరు చేస్తున్నారు. ఇదంతా Government expenditure మీద జరుగుతున్నది. కాని ఆ విధంగా ప్రతిపక్షాలకు అవకాశాలు లేదు. కనుక ఈ గౌరవ వేతనాలు పెంచినట్లయితే ప్రతిపక్షం వాళ్ళు ప్రతిగ్రామం వెళ్ళి ఈ డెవలప్ మెంటు పనిలో పాలుగొనగలరన్న వుద్దేశం ఇందులో వుంది. ఈ కాలంలో ఎవ్వరెంత పని చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో కలుగుతుంది. కాని ఎవ్వరికి ఎంతజీతం తీసుకుంటున్నారన్న పద్ధతి పోయింది. కనుక కాంగ్రెసుమీదనే లాభపడి ఓటు ఇస్తాం అన్న అభిప్రాయం దాదాపు అంతరించింది. కనుక ప్రజలు ఈ కాలములో ఎవ్వరెంత చేస్తున్నది కనిపెట్టుతున్నారు. కరీంనగరుజిల్లాలో మొదట 99 పర్సెంటు strength వుంటే రాను, రాను, 60 పర్సెంటు తగ్గింది. చివరికి ఈవేళ చూచినట్లయితే అక్కడ శాసనసభ్యునిగా రావడానికికూడ విలువలేకుండా వున్నది. దీనికి ముఖ్యకారణం పబ్లిక్ తో touch పూర్తిగా పోవడమే. మేము గ్రామానికి ఓటుకొరకు వెళ్ళితే "అయ్యా మీరు ఏమి పనిచేస్తున్నారు. మా గ్రామాలకు ఎప్పుడు రాకున్నా చివరకు సంవత్సరానికి ఒకసారైనా మీ ముఖములు చూపరా" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నేను ప్రతిపక్ష సభ్యుడిగా రెండు ఎన్నికలలో ఎన్నికైనాను. ప్రజలు తిరిగి, తిరిగి మీరు మా గ్రామాలకు వచ్చి మా పరిస్థితులను తప్పకుండా చూడవలెనని అడుగుతున్నారు. అందుకునేను వారితో సంవత్సరానికి ఒకసారి తప్పక ప్రతిగ్రామమునకు వస్తానని వాగ్దానం చేసినాను. కనుక నేను ప్రతిగ్రామం, ప్రతిరోజు తిరుగుతున్నాను. అందువల్ల నాకు నెలకు మోటర్లో తిరుగడంద్వారా వెయ్యిరూపాయలు ఖర్చగుతుంది. కనుక ఈ విషయంలో ప్రతివారు ఈ బిల్లును సమర్థించాలి. రు. 250 లేక రు. 300 ఒక పెద్దవిషయం కాదు. ఇందుకుగాను 2 లక్షల రూపాయలుమాత్రం ఖర్చగుతుంది. దీన్ని 6లక్షల రూపాయలు ఎక్కువకావచ్చని ముఖ్యమంత్రిగారు సూటిగా ప్రశ్నించారు. 130 కోట్లుబడ్జెట్టు గల ప్రదేశానికి 6 లక్షలరూపాయలు ఎక్స్పెండిచర్ అవుతుంది, కాని దీనివల్ల ఎంతో

అభివృద్ధి సాధించవచ్చు. తన నియోజకవర్గంలోని ప్రతిచోటికి, ప్రతి శాసనసభ్యుడు వెళ్ళుటకు వీలుపడుతుంది. ఈ వేళ శాసనసభ్యుల్ని తమ కాన్‌స్టిట్యుయెన్సీలోని ఏ గ్రామాలు ఎన్నిసార్లు వెళ్ళి దర్శించారని అడిగితే వారు 'అయ్యా, మా movements పరిమితమై పోయాయని చెప్పుతారు. చివరకు సైకిళ్ళమీద వెళ్ళే వ్యక్తులకుకూడ నెలకు రు.300 లకు తక్కువ అవుతున్నవని నేను మాత్రం అనుకోను. స్వతంత్రపార్టీనుండి నాయుడుగారు మాట్లాడుతూ మన జీతాలు ఇంకా తగ్గించవచ్చంటున్నారు, కాని నిజంగా వారికి ఏ గౌరవవేతనం లేకపోయినా వారి పార్టీనికూడ నడిపించగలరు. అంతేకాకుండా ఎన్నికలలోకూడ బాహాటంగా పోటీ చేయగలుగుతారు. ముఖ్యంగా ఇప్పుడు బీదవర్గంనుండివచ్చినవారే సిన్సియర్ వర్కర్సుగా పనిచేస్తున్నారు. కనుక ఈ ఎక్కువచేసిన ఆరు లక్షలు అంత మొత్తం కాదని 300 రూపాయల సవరణ ఏదైతే వుందో ఆ సవరణను అంగీకరించితే ఒకమంచి వాతావరణం సృష్టించి ప్రతిపక్షాలకుకూడ ప్రతిగ్రామానికి వెళ్ళేటట్లుగా ఒక అవకాశం కల్పించినవారవుతారని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఈ కాలంలో ఒక్కొక్కగ్రామంమీద ఒక లక్షరూపాయలు ఈ పంచవర్ష ప్రణాళికలలో పెడుతున్న సంగతి శాసనసభ్యులందరికీ తెలుసు. మంజూరుచేసినంత మాత్రాన, కేటాయింపులు జరిగినంతమాత్రాన, ఆమోదము పొందినంతమాత్రాన పనిజరుగుతుందని విశ్వసించుటకు వీలులేదు. ఎందుకంటే వీళ్ళపై 500 రూపాయలుకూడ సక్రమంగా వినియోగించబడడం లేదని, గ్రామాలలో ప్రతి మనిషీ ఉపన్యాసాలిస్తున్నారు. అందుకోసం గ్రామాలవరకు మనముపోయి ఆ రూపాయలు ఏ విధముగా ఖర్చుగుతున్నవి' ఎవ్వరేమి చేస్తున్నారని శాసనసభ్యులు వెళ్ళి చూచెందుకు కనీసం 300 రూపాయలు అవసరమున్నవని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, మనకిప్పుడు ఇబ్బందులున్నవని ఎక్కువఖర్చగుతున్నదని. గనుక శాస్త్రజీతం పెంచుకుంటే బాగుంటుందన్న అభిప్రాయం కనబడుతుంది. గాంధీగారు 'Unto the last' అన్నారు. అయితే ఇప్పుడు మనము 'Unto Thyself' అంటే మనకు ఐశ్వర్యము ఆరోగ్యము సర్వేజనాన్ సుఖనోభవంతు అనే దానికి వస్తున్నాం మనం శాసనసభ్యులుగా వచ్చినందుకు అట్టడుగునవున్న జనముతో మన identify అయినవారియొక్క నిజమైన ప్రతినిధుల మగుతాము. కాని మనయొక్కహోదాలు పెంచుకోడానికి ప్రయత్నిస్తే లాభం లేదు. అయితే మనసేవలో హోదా పెరుగవలెను. మన త్యాగంలో హోదా పెరుగవలెను. మననిజాయితీలో హోదా పెరుగవలెను. కాని మనజీతాలలో హోదా పెరిగినంత మాత్రాన లాభంలేదు. ఈ విషయం ప్రజలముందుకు తీసుకు వెడితే, అంతనచ్చినదిగా కనబడదు. 1936వ సం॥లో శాసనసభ్యులు 75 రు.లు చేసుకున్నారు. తర్వాత 1946వ సం॥లో 150 రు.లు చేసినారు. ఇప్పుడు ఎక్కువ పనులున్నవని చెప్పి జీతాలు

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963

ఎక్కువ పెంచబడుతున్నవని చెప్పుతున్నారు. రు. 75 లున్నప్పుడు 150 రూపాయలున్నప్పుడు ఒక రెవిన్యూ డివిజను అంతకూడా ఒక కాన్‌స్టిట్యుయన్సీకింద వుంది. కాని ఇప్పుడు ఒక్కొక్క రెవిన్యూ డివిజనుకు 6 లేక 8 మంది మెంబర్సు వున్నారని జ్ఞాపకము చేసుకోవాలి. అసలుసమస్య అదికాదు, ఇవాళ మనకు ఇబ్బందులున్నవా లేవా అనేది. నన్నడిగితే నాకు ఎంతమాత్రం ఇబ్బందులు లేవని చెప్పగలను. ఈ విషయంలోనే బాధపడడం లేదు. మొహమాట పడడం లేదు. దిగులు పడడంలేదు. ఇప్పుడు రామగోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసంలో తాను తిరుగడానికి వెయ్యిరూపాయలు అవుతున్నవని చెప్పినారు. అది నిజం కావచ్చు, అందువల్ల అవుతాయి. నేనైతే ప్రతిగ్రామానికి నడచివెళ్ళుతున్నాను. ప్రజలమధ్య తిరుగుతున్నాను, మాల, మాదిగ యిండ్లకు వెళ్లుతున్నాను. వారు పెట్టిన అన్నము తింటున్నాను. వాళ్ళ యొక్క కష్టసుఖాలు తెలుసుకుంటున్నాను. అందువల్ల అసలువారికి రోజూవుండే కష్టాలు ఏమిటో తెలుసుకొనుటకు నాకు అవకాశం కలుగుతున్నది. కాని మనము ఎప్పుడైతే జీతాలు పెంచుకుంటున్నామో సౌకర్యాల సుకుమారత్వం పెంచుకుంటున్నామో వారు మనకు దూరమగుతారు. వారి సంగతి మనకు జ్ఞాపకం వుండదు. ఫస్టుక్లాసులో ప్రయాణం చేసేవారికిని థర్డుక్లాసులో ప్రయాణం చేసేవారికిని ప్రజలతో ఎంత సన్నిహితత్వము ఉంటుందో ఒకసారి మనం ఆలోచించుకుంటే బోధపడుతుంది. మనం దేనికి వచ్చాం, ప్రజా ప్రతినిధులుగా వుండటానికి వచ్చాం. ఈ రోజున భారతదేశములో వున్నటువంటి ఆదాయం లెక్కవేస్తే — నందాగారు చెప్పారు. నందాగారిని వదలిపెట్టండి. ఆంధ్రరాష్ట్రము సంగతి వచ్చినప్పుడు Economic Bureau వారు లెక్క చెప్పారు. ఏమన్నారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి : Third Class లో ప్రయాణం చేస్తానంటున్నారు- ఇక్కడ Assembly లో Bill draw చేసేప్పుడు కూడా third class bill draw చేస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారికి తెలియదు పాపము-Secretariat కు పోయి అడగండి. నేను చెప్పేది పొరపాటు అయితే నన్ను క్షమించమనండి- తనది పొరపాటు అయితే క్షమాపణ చెప్పుకోమనండి— నేను third class లో travel చేస్తాను- third class తీసుకుంటున్నాను— నా జీతంలో voluntary తగ్గింపు తగ్గించుకుంటున్నాను. Daily Allowance లో కూడా రూపాయి తగ్గించుకుంటున్నాను అన్న సంగతి వారికి తెలియదేమో- మళ్ళీ చెబుతున్నాను- అందువల్ల నా జీవితములో చెప్పేది ఒకటి చేసేది ఒకటి కాదు— ముందుచేసి తరువాత చెప్పడం జాతీయోద్యమములో తిరిగినప్పుడు నేర్చుకున్నాను— కమ్యూనిస్టు పార్టీలో ఉన్న

ప్పుడు అదే నేర్చుకున్నాను. జీవితంలో నిజాయితీలో పొరపాటు లేకుండా ఉండాలని నేర్చుకుంటున్నాను. అందువల్ల పదైతే గాంధీగారు.... ..

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి : అధ్యక్షా, He is casting aspersions.

Mr. Speaker : No, No. He is not casting aspersions against anybody. He is only talking about himself.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : గాంధీగారు voluntary poverty కావాలని చెప్పారు. దీనికి అంకితం అయినాము, దీనిలో పోయేటటువంటి ఆశ వుండేటట్లయితే అంతకన్న జీవితానికి అక్కరలేదని చెబుతున్నాను- నేను మనవి చేసేది రు. 150/- లు చాలవని ఒప్పుకున్నాము— బాగానే ఉంది— నేను కూడా యిప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో చాలదని- కాని మనకు అధికారం వుంది గనుక రెండు లక్షలు అవుతాయి గనుక మరము సంతకము చేసుకుందామా ? లేకపోతే మనకన్న అవస్థ పడుతున్న జనం వున్నారు. మీ అందరిని శాసనసభకు మా కష్టాలు తీర్చాలని పంపించామని వారు చెబితే, మీ కష్టాలు సంగతి మాకు జ్ఞాపకము లేదు- మా కష్టము సంగతి జ్ఞాపకం ఉంది- మేమే సరిపుచ్చుకుంటున్నాము— అందువల్ల శాసనసభ్యులు చేయవలసిన పనిని ఉంచాక లక్ష్మణదాసుగారు చెప్పారు, వుత్తరాలు వ్రాయడానికి కష్టముందని నిజమే. అట్లా అయితే ఒక పని చేయమనండి. నేను అడిగాను. ఉత్తరాలకు డబ్బు వాడుకునే బదులు మీరు post బిళ్ళలు యివ్వండి సరిపోతుందని వీలు లేదన్నారు. జనమందరికి త్యాగం అని చెబుతున్నాము. నాయకుడుగారు చాలా ప్రధానమైన సంగతి చెప్పారు. అందరికి త్యాగం, త్యాగం, త్యాగం అని చెబుతున్నాము. ఏ సందర్భం వచ్చినప్పటికి planning కు త్యాగం, దేశరక్షణకు త్యాగం చేయమంటున్నాము. మనకు వుండవలసిన త్యాగం మరిచిపోయి జనాన్ని మనకోసం త్యాగం చేయమంటున్నాము. ఇంకొక మాట వుంది. మనము యితర రాష్ట్రాలను ఎందుకు ఆదర్శముగా తీసుకోవాలని అంటున్నాము. మదరాసు రాష్ట్రము administration ఆదర్శముగా వుంది, efficiency ఆదర్శముగా వుంది, planning ఆదర్శముగా వుంది, జీతాలలో కూడా ఆదర్శముగా వుంది. మిత్రులు చెప్పారు. వారి dress ఎంత వుండేది. వారి simplictity ని మనము నేర్చుకొన్నట్లయితే చాలా వున్నత స్థాయికి పోతాము. హైదరాబాదుకు వచ్చిన తరువాత యిదివరకున్నటువంటి.......

శ్రీ కె. అప్పారావు : అధ్యక్షా, అన్ని త్యాగాల విషయము చెప్పారు. పెళ్ళి కూడా త్యాగం చేసినట్లు చెప్పలేదు.

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1363

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అది personal విషయం. అందులో త్యాగం ఏమున్నది ?

శ్రీ పి. సుందరయ్య : అవసరమైతే యింకా చాలా వివరాలు చెబుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడు నా సమస్య కాదు. ప్రజల సమస్య మాట్లాడుదాము. అదీ నేను చెప్పేది. నా మార్గాన మీరు ప్రజల సమస్యను ఆలోచిస్తే నేను చాలా వినమ్రుడనై విన్నతులను సమర్పిస్తాను. అభ్యంతరం లేదు. కాని ఇవ్వాళ ఏ ఊరు పోయినా, ఎక్కడికి పోయినా ఏమండీ! మా చిన్న సంగతి యేమి చేశారు? ఒక గుమాస్తా అడుగుతాడు నా జీతము సంగతి ఏమైందని. బజారులో ధర పెరిగింది. మనము జీతాలు యెక్కించుకుంటున్నాము. కాని వారికి ధర పెరగలేదా? అతనికి జీతం లేకపోతే బాధపడడం లేదా? మనకు వున్నంత కుటుంబం అతనికి లేదా? హరిజనులకు ఆ కుటుంబం లేదా? చిన్న కుటుంబాలవారికి ఆ సమస్య లేదా? అందరి కుటుంబాల సంగతి ఆలోచించడానికి మనలను యిక్కడికి పంపిస్తే మీ కుటుంబాల సంగతి తెలియదు. మాకు అధికారం వుంది, కాబట్టి మా కుటుంబానికి కావలసిన డబ్బు మేము పెంచుకుంటున్నామంటే మనలను ప్రజలు ఏమంటారు? ప్రజల తరఫున వచ్చామని జ్ఞాపకం పెట్టుకోవాలి. అందుకోసం అడుగుతున్నాను. ఈ బిల్లుతో సరాసరి ప్రజల దగ్గరికి వెళ్లుదాము. ఇంకా యే బిల్లు అక్కరలేదు. అసెంబ్లీ మెంబర్సులో, జీతాలు పెంచుకోడానికి మేము తయారు అవుతున్నాము, మీరు మాకు ఓటు యిస్తారా అని దానిమీద 'రిఫరెండం' అడగండి. మన బ్రతుకు తేలిపోతుంది. ఇప్పుడు నాలుగుగోడలమధ్య కూర్చుని యెవరూ లేకుండా పూర్తి రక్షణతో యిక్కడికి యెవరూ రావడానికి వీలులేదు. యివ్వాళ జనానికి అవకాశముండి, మేము జీతాలు పెంచుకుంటున్నాము. మీరు ఏమి అభిప్రాయం యిస్తారంటే, వీని చుట్టుప్రక్కల కూడ కదలకుండా నిలవేసేవారు. దేశములో planning, development వస్తున్నాయి. ఇంకా రావాలని కోరుతున్నాను. దేశములో standard పెరగాలని కోరుతున్నాము. పెరుగుతుంది. ఆ standard ను మనము యెప్పుడు పెంచుకోవాలి ? రాజకీయ జీవితములోకి మనము ఒక ఆశతో వచ్చాము. మన భూమికోసం కాదు, మన క్షేమముకోసము కాదు మన కడుపుకోసము కాదు. ఈ దేశములో వున్నటువంటి అట్టడుగువాడు ఒక ఇల్లు కలిగి ఒంటినిండా గుడ్డ కలిగి ఇంటినిండా బిడ్డలతో, కడుపునిండా తిండి వున్నట్లయితే వాడు ఆ తిండితో ఆ ఇంట్లో పడుకొని హాయిగా నిద్రపోతూవుంటే వాడి ప్రక్కన నిలబడి ఎంత హాయి అయిన స్వరాజ్యం వచ్చిందిరా, యిందుకుగాను నేను త్యాగం చేసింది అనుకునేలా వుండాలి గాని వాడు ఎట్లా పోయినా నా యింటిలో నేను కంబళి కప్పు

కొంటాను. Pillow వేసుకుంటాను. అందుకోసం Assembly members జీతాలు తక్కువ అయినాయి, పెంచండి పెంచండి అంటే? రెండు లక్షల రూపాయలు ప్రధాన సమస్య కాదు. నేను కూడా అంగీకరిస్తాను. దీనికి కాదు దీనిలో ఒకటుంది అధ్యక్షా, నీ చేతిలో అధికారముంది కాబట్టి నీవు పెంచుకుంటావా? ప్రజలందరు అక్కడ వుండి నిన్ను పంపించారు. మేము చచ్చిపోతున్నాము, మా సంగతి ఏమంటున్నారు, రోజు రోజు ధరలు పెరిగిపోతున్నాయి. అవుతారా లేదా అంటున్నారు. కాని మీ ధరల సంగతి మాకు తెలియదు కాని మా సంగతి మేము చూచుకుంటాము. అందువల్ల జీవితంలో ప్రధానమైనటువంటిది unto the caste లేకపోతే unto thyself. ఇది తెల్సుకోవలసినటువంటిది. అందరికి ఐశ్వర్యమా? నాకు క్షేమమా? అనే దానిలో యిది ప్రధానమైన principle గనుక దీనిని వ్యతిరేకిస్తున్నానని చెబుతున్నాను.

శ్రీ పి. గున్నయ్య : Point of order అధ్యక్షా, ఇప్పుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు సభా సాంప్రదాయకంగా మాట్లా.......

Mr. Speaker : దయచేసి కూర్చోండి. ఏమి point of order. ప్రతి దానికి point of order ఏమిటి?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, గోపాలకృష్ణయ్యగారు చెప్పారు యే విధంగా మనము ఈ సమస్యను approach కావలసిన విషయాన్ని గురించి ముఖ్యమంత్రిగారు చాలా వివరముగా చెప్పారు. అసలు యిప్పుడు యిచ్చేది సరిపోతుందా లేదా అనేది సమస్య కాదు. ఈనాడు ప్రజలయొక్క సమస్యలను మనము పరిష్కారము చేయడములో సతమతమౌతుంటే అనేక చోట్ల ప్రజలలో అసంతృప్తి కలిగినటువంటి సందర్భములో మన సమస్యను మనము ముందు పరిష్కారం చేసుకోవలసిన అవసరం వుందా? అనేది మనను ఎదుర్కొంటున్న విషయము. మనము ఈ రోజు రు. 150/- ల నుండి రు. 200/- లకు చేసుకొనకపోతే ఈ 10, 15 సంవత్సరాల నుండి శాశనసభను నడుపుతున్నాము. ఇంతవరకు constituencies కు పోతున్నారు. ప్రజల సమస్యలను తీసుకొని పని చేస్తూనే ఉన్నారు. బ్లాకులు కూడా ఉన్నాయి. వీటి ద్వారా ప్రజల సమస్యలు మన దృష్టికి రావడానికి మనము పరిష్కారము చేయడానికి కూడా వుపయోగముగా వుంది అలాంటప్పుడు యిప్పుడు ప్రత్యేకంగా ఈ సమస్యను పరిష్కారం చేయాలి. అయ్యో రు. 250–/ లన్నా లేకపోతే లాభం లేదు. రెండు లక్షల రూపాయలేకదా అని ఒకరు చెబుతూ వుంటే, ఒకటి రెండు లక్షలు యేమిటి 120 కోట్ల Budget లో యింకో రెండు లక్షలు, నాలుగు లక్షలు యెక్కువైతే

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963

మాత్రము యేమని రామగోపాలరెడ్డిగారు అంటున్నారు. అందువల్ల యిది ఎంత దూరము పోతుందో ఒకసారి ఆలోచించాలి. మదరాసు రాష్ట్రంలో పెంచుకోలేదన్నారు. నిజంగా మంచిపని చేశారనిపిస్తుంది. ఒక్క రాష్ట్రమైనా ముందు శాసనసభ్యుల సమస్యను శాసనసభ పరిష్కారం చేయాలనే సమస్యను కాకుండా ప్రజల సమస్యలను ముందు పెట్టుకొని వాటి పరిష్కారమైన తరువాత చేసుకోవచ్చుననే స్థితిలో వుంది. లక్ష్మణదాసు గారు చెప్పారు- మన ఆశయం మామూలుగా అందరికి కూడా రు. 100/-లకు తక్కువ కాకుండా చేయవలెనని. కనీసం అంతవరకు చేస్తే తరువాత మన విషయం ఆలోచించు కోవచ్చు. అది చేయలేదు, ఆశయంగానే వుండిపోయింది. మన పని నెరవేర్చుకోడానికి పూనుకుంటున్నాము. ఎందువల్ల? ఏదో కొద్దిమంది వున్నాముకదా అని. కొద్దిమంది వున్నంత మాత్రాన ఎంత అవుతుందనే దానికంటే మనము ఎక్కువమంది దగ్గరకు పోయే సరికి సమాధానము చెప్పవలసిన అవసరం వస్తుంది. సమాధానం చెప్పడమే కాదు, న్యాయంగా మనము చూసుకున్నప్పటికి యిన్నాళ్ళ నుండి రాజకీయ పార్టీలు వేటిమీద అయితే ఆధారపడ్డామో, ఏ త్యాగాలమీద అయితే ఆధారపడ్డామో ఆ త్యాగం ఈనాడు స్వతంత్రము వచ్చిన తరువాత అక్కరలేదనేటటువంటి పరిస్థితి వస్తే తప్ప, త్యాగాల విషయము దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఈ రకంగా అవస్థలు పడుతున్నప్పటికి ప్రజల సమస్యలను తీసుకొని పని చేయడములో ఇది పరిపోదని అనుకోవద్దు. ఏ పరిస్థితు లలోనైనాసరే దీనిని ఎక్కువ చేసుకోడానికి వీలులేదు ముఖ్యంగా రైతులమీద పన్నుల భారం పెరిగిందని ముఖ్యమంత్రిగారు అంగీకరిస్తున్నారు దీనిని తగ్గించాలని తీవ్రమైన ఆందోళన జరిగే పరిస్థితులలో దీనిని పెంచుకోవడమనేది సవ్యంగా వుండదు గనుక దీనిని ఏ పరిస్థితులలోను కూడా పెంచకుండా రు. 150/- లే వుండేట్లు చూడాలని తెలియ జేస్తున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి : అధ్యక్ష మహాశయా ? దీనిగురించి రెండు అభిప్రా యాలు వుండడానికి అవకాశంవుంది. ఎందకంటే ప్రజలతో సంబంధించిన వారము మనము-ఇప్పుడు మనము చేస్తున్నది ప్రజలు చేస్తున్నారు. కాబట్టి మన జీతాలు మనమే పెంచుకుంటే ఏమనుకుంటారో అని, సందేహంవుండడం న్యాయమే--కాని మనము తప్ప యింకొకరు పెంచడానికి వీలువుంటే తప్పకుండా—గవర్నరు పెంచడమో, పార్ల మెంటు పెంచడమో—అసెంబ్లీ సభ్యుల జీతాలు పార్లమెంటు పెంచవచ్చును అని వుంటే—పెంచివుండేవారు. చట్టప్రకారం మన సంగతి మనమే ఆలోచించుకోవలసిన దౌర్భాగ్యమైన పరిస్థితి Constitutionలో వుంది కాబట్టి యిప్పుడు ఆలోచించు కుంటున్నాము—కాని యింకొకరికి అధికారంవుంటే వారికి చెప్పేవారము న్యాయము చూడుమని- కాబట్టి మన జీతాలు మనమే పెంచుకుందామా అంటే, చట్టములో అది

తప్ప యింకొక మార్గంలేదు కాబట్టి మనము ఆలోచించుకోవలసి వస్తుంది. దీనిని పెద్ద బ్రహ్మాండంగా తీసుకోవడం మంచిదికాదనుకుంటాను.

అందులో ఎలక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకొని మనం ఇప్పుడు ఈ సమస్యను మొదలు పెడితే చాలా నేరో సర్కిల్‌లో పడిపోతాము. ఇది మంచిదికాదు. ఎన్నికలకు వెళ్ళినప్పుడు ప్రజలు ఉద్రేకంగా ఏమో అనుకొంటారని గోపాలకృష్ణయ్యగారు అన్నారు. గోపాలకృష్ణయ్యగారు ఉద్రేకపడ్డారు కాని హైదరాబాదు పట్టణంలో ఇన్ని లక్షల మందిలో రోజుకు అయిదు అణాలు, అర్ధ రూపాయికూడా కూలీలేనివారు ఎంతమంది వున్నారో, పది పదిహేనుమంది పిల్లలుగల కూలీలు ఎంతమంది వున్నారో గ్రహించే గోపాలకృష్ణయ్యగారు రోజుకు పదిహేను రూపాయలు తీసుకొంటున్నారే దానికి వారు ఏమి సమాధానం చెబుతారని అడుగుతున్నాను. దీనిగురించి ఉద్రేకపడితే లాభంలేదు. రోజుకు అయిదు అణాలు, అర్ధరూపాయి కూలీకూడా లేని లక్షల మంది ఈ పట్టణములో ఈ వీధుల్లో పదిమంది పిల్లలతో నలిగిపోతున్నారు. రోజుకు పదిహేను రూపాయలు తీసుకొని వారిగురించి ఏమి అనుకొంటున్నారో ఇప్పుడూ అదే అనుకొంటారు. ఎలక్షన్ స్పీచ్ అసెంబ్లీలోచేస్తే ఎలా ? ఎన్నికలు వచ్చినప్పుడు గోపాలకృష్ణయ్యగారు తప్పకుండా ఉపన్యాసం ఇస్తారు. మేముకూడా ఇస్తాము. ఈ బిల్లును సమర్థించికూడా ఉపన్యాసాలు ఇచ్చి మళ్ళీ ఇన్ని సీట్లూ గెలవగలమనే విశ్వాసంతో ముందుకు పోతాము కాని భయపడతామని అనుకోకండి. ఏ హోదాలో వున్నవాడు కానివ్వడు, తనకు న్యాయంగా రావలసిన జీతభత్యాలు తీసుకొని న్యాయంగా పనిచేస్తే దేశాన్ని ఉద్ధరించిన వాడే అవుతాడు అక్రమంగా ఇంకో రకంగా సంపాదించుకోకుండా వుంటేచాలు. 50 రూపాయలు వద్దనుకొంటే వద్దనుకొందాం, నాకు తెలుసు చాలామందికి అవసరం లేదు. తల్లో, తండ్రో ఇచ్చిన ఆస్తివుండ వచ్చును. లేదా భార్యాబిడ్డల జంఝాటన లేకపోవచ్చు, లేక మళ్ళీ ఎన్నికలు వచ్చేవరకూ కాన్సిట్యుయన్సికి పోకపోతే ఖర్చు వుండదు. కాబట్టి చాలా మందికి అవసరం లేకపోవచ్చు. అవసరం లేకపోతే తీసుకొని తీరాలని బలవంతం ఏమీలేదు. గోపాలకృష్ణయ్యగారు ఒక్క రూపాయి తగ్గించుకొన్నారు. పదిహేను రూపాయలు తగ్గించుకొని ఒక్క రూపాయి తీసుకొంటేమాత్రం వద్దని ఎవరైనా బలవంతం చేస్తారా ? బిల్లు పాసైనంత మాత్రాన చేసిందంతా కంపల్సరిగా తీసుకుతీరాలనిలేదు. గోపాలకృష్ణయ్యగారు ఒక రూపాయి తగ్గించుకొన్నట్లుగా ప్రతి సభ్యునకు జీతం తీసుకోకుండా వుండటానికి, బత్తాల్లో తగ్గించుకోటానికి హక్కు వుంది. చేసినచట్టం శాసనసభ్యులందరకూ చేసినా ఎవరినీ నీవు తీసుకుతీరాలని బలవంతం ఏమీలేదు. దీనిని వ్యతిరేకిస్తున్నవారు. అవసరం లేనివారు తప్పకుండా వదులుకోటానికి వీలుంది. కానీ ఒకరితో ఒకరు మోటివ్స్ మాత్రంవద్దు. ఇది కుటుంబాన్ని పోషించుకోటానికి కాదు, ఆస్థి సంపాదించుకోటానికికాదు, బంగారంకొని ఇంట్లో పెట్టుకోటానికి

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963

కాదు. ఆనెస్ట్‌గా పనిచేయాలంటే కాన్‌స్టిట్యుయన్సీకి పోయి ప్రజలలో టచ్ పెట్టుకో వాలంటే, వారి కష్టసుఖాలు ప్రభుత్వానికి తెలియచేయాలంటే మరో 50 రూపాయలు కావాలి. 50 రూపాయలు ఇవ్వటం ఎందుకు, ఎమినిటీస్ క్రియేట్ చేయండి అని కొందరు అన్నారు. పోస్టేజ్ ఇవ్వండి, టైపిస్ట్‌ను ఇవ్వండి, స్టెనోగ్రాఫర్‌ను ఇవ్వండి అని అంటారు స్టెనోగ్రాఫర్స్‌ను హైదరాబాదులో పెట్టుకొని లేచింది మొదలు పిటిషన్స్ వ్రాసే శాసనసభ్యులు కొందరు వుండవచ్చు. కొందరు పూర్తిగా తాలూకా లలో రాత్రింబవళ్లు తిరిగేవారు వుండవచ్చు. కొందరు వాక్చాతుర్యం బ్రహ్మాండంగా, ఉద్రేకంగా మాట్లాడేవారు వుండవచ్చు. శాసనసభ్యులందరూ ఒకే రకంగా వుండరు. కొందరు ఫీల్డ్ వర్కర్స్‌గా వుంటారు; రాత్రింబవళ్లు తిరుగుతారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటారు. తహసిల్దారుకు కలెక్టరకు చెబుతారు. ఇంకా అవసరం అయితే వారి వారి పార్టీ లీడర్స్ ద్వారా ఇక్కడ చెబుతారు. వారికి టైపిస్ట్ అవసరంలేదు. వారికి స్టెనోగ్రాఫర్స్ అవసరంలేదు. కాని They are also doing service. ఈ రోజువారు కాన్‌స్టిట్యుయన్సీలలో వుంది, హరిజన వాడలలో వుంది వారి కష్ట సుఖాలు చూస్తున్నారు. మేము ఎక్కడకు వెళ్ళినా భోజనం పెడతారని అన్నారు. ఈ శాసనసభ్యులకు అందరూ భోజనాలు పెట్టేవారే వుంటారా ? గోపాలకృష్ణయ్యగారు పుణ్యాత్ములు కాబట్టి పోయిన చోటల్లా పుణ్యాత్ములు వుండి భోజనాలు పెట్టే స్నేహి తులు వుండవచ్చు కాని ఎంతమంది శాసనసభ్యులకు ఇలాంటి అవకాశాలు దొరుకు తాయి ? పోయినచోటల్లా భోజనాలు పెట్టి, సన్మానాలు చేసేవారు ఎంతమంది వుంటారు? అలాంటి వసతులన్నీ చేస్తే అసలు జీతమే అక్కరలేదు. కాబట్టి అందరిని ఒకే రకంగా చూడకూడదు, ఎవరిపైనో రాళ్లు వేసుకోవలసిన అవసరం లేదు. కాబట్టి motives attribute చేసుకోకుండా వుంటే మంచిది. యాజ్ ఎ ప్రిన్స్‌పుల్ కమ్యూనిస్ట్‌పార్టీ కానివ్వండి, ఇతరులు కానివ్వండి, ప్రజల దగ్గరకుపోతే నువ్వు 50 రూపాయలు పెంచు కొన్నావే అని అంటారని జంకుతారు. జంకటానికి విలువుంది, కాని జంకవలసిన పని లేదని నా ఉద్దేశం. ఆనెస్ట్‌గా కష్టపడి పని చేయటానికి ఆ ఖర్చులు అయినా భరించ టానికి 50 రూపాయలు అవసరమని అనుకొంటున్నాము. ఇది ఫామిలీకి ఒక ఆదాయ మని. కుటుంబ పోషణకు అని, ఆస్తి సంపాదించటానికి అనికాదు. ఆ దృష్టితో చూడటం మానండి. పేదవారికి ఇవ్వలేదని అంటారా, ఇస్తాము. వారికికూడా 40 లక్షలు, 50 లక్షలు, కోటి రూపాయలు ఎన్. జి. వో. లకు ఉపయోగపడితే on the floor of the House అది చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెబుతున్నాను. నేను ఎగ్జామిన్ కూడా చేయలేదు. వారికి ఇవ్వకూడదని మా ఉద్దేశంకాదు. కోటి రూపా యలతో వారికి రిలీఫ్ ఇవ్వటానికి వీలుంది. Just now I am looking into a file. Disparities సర్దుబాటు చేద్దాం అని ఫైనాన్స్ మినిస్టరుగారు చూసిన

తరువాత నేను చూస్తున్నాను. ఆ విషయం ఆలోచిస్తున్నాను. శాసనసభ్యులకు 50 రూపాయలు ఇచ్చి తృప్తి పరుస్తే చేతులు ఎత్తుతారు అని అనుకొనే పిచ్చివారం కాము మేము. మాకూ పొలిటికల్ ఎక్స్‌పీరియన్స్ వుంది. ప్రభుత్వంలో రైప్డ్ పొలిటీషియన్స్ వున్నాము. ప్రజల దగ్గరకు పోయి సేవచేయటానికి ఇది అవసరమని అనుకొన్నాము. ప్రజలు ఏమో అనుకొంటారని జంకవద్దు. నేను అందరకూ చెబుతున్నాను. ప్రజలతో ఇంకా సన్నిహితత్వం పెట్టుకొందాము. 50 రూపాయలతో ఇంకా రెండు సార్లు ఎక్కువ టూర్ చేసి ప్రజల కష్టాలు తెలుసుకొందాము. అంతేగాని తప్పు అనుకొంటే 150 రూపాయలు తీసుకొంటే ఎంతతప్పో 200,250 రూపాయలు తీసుకొన్నా అంతే తప్పు. జీతభత్యాలు మానుకొని మహాత్మాగాంధి మాదిరి రోజుకు అయిదు అణాలు, అర్ధ రూపాయి ఖర్చుతో పనిచేయగల్గితే గోపాలకృష్ణయ్యగారి కంటే ఇంకా ధైర్యంగా నేను చప్పట్లు కొట్టగలను. కాని అది చేయలేము. మహాత్మాగాంధిలాంటి మనుషులు వుంటారు. వారు మొదటి తరగతివారు. ఇక రెండో తరగతివారు తమకు వచ్చే ఆదాయాన్ని న్యాయంగా ఖర్చుపెట్టుకొని వేరువిధంగా ఆదాయాన్ని కోరకుండా వుండేవారు. వీరిద్దరు గాక అవసరం వచ్చింది తనకు వచ్చే ఆదాయం గాక ఇంకా హెచ్చు ఆదాయం తీసుకొందామని థర్డ్‌క్లాస్ వుంది. యం. ఎల్. ఎ.ల లోనే కాదు, ఉద్యోగులలోనే కాదు, ధనవంతులలోనే కాదు. మానవ నైజం అది. మహాత్మాగాంధి లాంటివారు ఎప్పుడో పుడుతారు. తమకువున్న సర్వస్వాన్ని త్యజించి దేశానికి సేవచేసేవారు. మధ్య తరగతివారు న్యాయంగావుండి సేవచేస్తే చాలు అనుకొనేవారు. ఇక మూడోవారి సంగతి చెప్పనక్కరలేదు. కనుక మనం 150 రూపాయలు తీసుకొంటే ఎంత తప్పో 250 రూపాయలు తీసుకొన్నా అంతే తప్పు. 16 రూపాయలు తీసుకొంటున్న శాసనసభ్యులది ఎంత తప్పో 15రూపాయలు తీసుకొంటానని చెప్పిన గోపాలకృష్ణయ్యగారిది అంతే తప్పు; అది తప్పు అయితే. కాబట్టి ఏదీ తప్పుకాదని నా అభిప్రాయం.న్యాయంగా పనిచేయటానికి మనం ప్రయత్నిస్తున్నాము. ఇంకా ప్రజలతో సన్నిహిత సంబంధం పెట్టుకొటానికి ప్రయత్నిస్తున్నాము. అలాగే కొద్ది మొత్తంలో చేయగల్గింది ఏమైనా వుంటే మిగిలినవారికికూడా చేస్తాము. వారు మనకు విరోధులు కారు. ఇప్పుడువున్న ఎన్. జి. వో.లు గాని, మిగతా ఉద్యోగస్థులుకాని అంతా పల్లెటూర్లనుండి వచ్చినవారే. వీరంతా వారి అన్నలో, బావలో, బావమరుదులో, తమ్ముళ్ళో, అంతేకాని ఎక్కడనుండో ప్రత్యేకంగా వచ్చినవారు కారు. ఎక్కడో ఆకాశంనుండి ఊడిపడ్డవారు కారు. మనకు విరోధులైన చైనా దేశంనుండి దిగుమతి అయిన వారుకారు. వారూ మన కుటుంబాలలోని వారే. వారికి చేయకూడదనే ఉద్దేశం ఎవరికీ లేదు. ధరలు ఏ విధంగా అదుపులో పెట్టాలని. కోపరేటివ్ స్టోర్స్ పెట్టి ఏ విధంగా సహాయం చేయటానికి వీలుంటుందనేది ప్రభుత్వం ఆలోచిస్తున్నది కాని వారిని హింసించి మనకు ఏవో చేసుకోవాలని మాత్రం కాదు. మద్రాసును ఆదర్శంగా చెప్పారు. అక్కడ ప్లానింగ్ అద్భుతంగా

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963

వుందన్నారు. పొరిగింటి పుల్లకూర ఎప్పుడూ రుచిగానే వుంటుంది. ఇక్కడ వున్నది అసభ్యంగా వుందని పక్కింట్లో శృంగారంగా వుందనుకోవటం మనకు ఆచారమై పోయింది., అలవాటు అయిపోయింది. అది ఆంధ్రుల ప్రత్యేకత. ఎవరినికుండా జుట్టుపట్టుకొని క్రిందకు లాగేవరకూ మనం సంతోషపడము. ఇక్కడ వుండేదంతా అసహ్యం అసభ్యం, అనుకొంటూ వుండే దౌర్భాగ్య మనస్తత్వం మనం మార్చుకొంటే మంచిది. లోపాలు వున్నాయి. లేవని నేను చెప్పను. మద్రాసు ఆదర్శ ప్రాయంగా వుండటానికి కారణాలూ వున్నాయి. చిన్న స్టేటు, డిఫిషిట్ అయినా మలబారు పోయింది, తగాదా ప్రాంతమయిన ఆంధ్రను వారు తొలగించుకొన్నారు. కాంపాక్టుగా 45 వేల స్క్వేర్ మైల్స్‌వున్న స్టేటు. 3 కోట్ల 50 లక్షల ప్రజలతో వెల్ నిట్ ఎడ్మినిస్ట్రేషన్ ఫర్ ఎసెంచరి వున్నవారు మనకు ఎన్నో వచ్చాయి. కర్నూలులో రాజధాని పెట్టుకోవలసి వచ్చింది ప్రత్యేకంగా. Agitated, excited, ఆంధ్రప్రాంతాన్ని separate చేసుకొని వచ్చాము. తెలంగాణాను—Poverty stricken backward areaను, merge చేసుకొన్నాము. ఇలాంటి ప్రాంతాన్ని సరిదిద్దుకుంటూ ఎన్నో integration services, రకరకాల శాసనాలు చేసుకుంటూ ముందుకు పోతుంటే మనని మనం (belittle) కించ పరచుకొని అక్కడ బ్రహ్మాండంగా స్వర్గం సృష్టించదని ఇతరులు చెప్పినట్లు ఈ శాసనసభలో గోపాలకృష్ణయ్యగారు చెప్పడం మనస్సుకు నొప్పి అనిపించింది. లోపాలు ఉన్నవి. ఏదైనా ఉంటే సరిదిద్దుకొందాము. కాని, ఆంధ్రరాష్ట్రం అంతా వెనుకబడిందనో, అంతా దుర్మార్గంగా నీచంగా ఉన్నదనో, అనుకునే మనస్తత్వం మార్చుకోమని వారిని ప్రార్థిస్తున్నాను. ఈ బిల్లును ఏకగ్రీవంగా ప్యాస్ చేయండని ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker: The question is :

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963, be read a first time."

The motion was adopted.

Sri N. Sanjeeva Reddy: Sir, I beg to move :

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963, be read a second time."

Mr. Speaker : Motion moved. (Pause)

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualification (Amendment) Bill, 1963, be read a second time."

The motion was adopted.

Mr. Speaker: There are four amendments given notice of by the Members.

Clause 2

Sri C. D. Naidu : Sir, I beg to move :

"Delete clause 2."

Sri Vavilala Gopalakrishnayya : Sir I beg to move:

"In clause 2 for the words "two hundred rupees" substitute the words" one hundred and fortynine rupees."

Sri M. Ramgopal Reddy : Sir, I beg to move :

"In clause 2 for the words "two hundred rupees" stitute the words "two hundred and fifty rupees."

Sri M. Ramgopal Reddy : Sir, I beg to move :

"In clause 2 for the words "two hundred rupees" subsubsubstitute the words "three hundred rupees."

Mr. Speaker : Amendments moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఇప్పుడు ముఖ్య మంత్రిగారు మాట్లాడుతూ చెప్పారు. మద్రాసు రాష్ట్రాన్ని తీసుకొని ఎందుకు చెప్పానంటే

Mr. Speaker : Do not enter into controversy.

Sri Vavilala Gopalakrishnayya : I am not going to enter into controversy, I can assure you. మద్రాసుస్టేటు వారే జీతాలు మార్చుకోలేదు, గనుక వారు ఫస్టా? మనం ఫస్టా? అందుకు చెప్పాను. గాని మనరాష్ట్రం తక్కువగా ఉందని చెప్పుకొనడానికి తయారుగాలేను. ఎన్నిలోపాలు ఉన్నా ఇక్కడ కావాలంటే సంజీవరెడ్డిగారితో 'ఛీ' అంటే 'ఛీ' అని పోట్లాడుకొంటాము గాని ఇతరచోట్లకు పోయినప్పుడు మన రాష్ట్రముతో సమానమైన రాష్ట్రం లేదని చెప్పడానికి సంసిద్ధముగాఉన్నాను. అది మీరు జింగోఇజం అనండి లేక మరేమైనాఅనండి, కాని కళ్ళు మూసుకొని ఇక్కడ మనమంతా బాగున్నామని చెప్పుకొనుట సరైనటువంటిదికాదు.

మిష్టర్ స్పీకర్ : వారుకూడా చెప్పారు. ఒప్పుకున్నారు లోపాలు.

Sri N. Sanjiva Reddy : But dont compare........

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అందుకు చెప్పుటలేదు. రు. 150/-లు జీతం వారు తీసుకొన్నారని మనం తీసుకొన్నాముగాని, firstన ఉండేదాంట్లో వాళ్ళు, మనమూ అన్నారు గనుక నేను చెప్పాను. వారు ఆవిధంగా ఇస్తున్నారు ; మనం ఈ విధంగా ఉండడానికి ప్రయత్నించవద్దని అన్నాను, గాని వారు ఘనకార్యాలు చేశారని కాదు. వారికన్న మనము చేసినవి చాల పనులు ఉన్నవి. ఎక్కువ effective గా చేశాము. అందువల్ల నేను controversy కోసం చెప్పడంకాదు; ఇది personal explanation గాని, clarification గాని అనుకోండి. ప్రజలనుచూసి భయ పడడంకూడ కాదు. ప్రజలకు భయపడకుండ మనం అనేకం చేశాము ఒక్కొక్కసారి పబ్లిక్ మీటింగ్సులోకిపోయి ప్రజలకు ఇష్టంలేని విషయాలైనప్పుడు ప్రజలు రాళ్ళువేసినా నిలబడిన సంఘటనలున్నాయి. సంజీవరెడ్డిగారికికూడ ఒక సంఘటన తెలుసు. రాజకీయ సంఘటనలో అనేకవేల మందిలోకిపోయి నిలబడి అవునో కాదో తేల్చుకునేందుకు తిట్టితే తిట్టారని నిలబడ్డాము, అభిప్రాయభేదం ఉంటే ఫోనివ్వమని వదలిపెట్టినవి ఉన్నవి, కాని ఎక్కడా జంకడమనేదిలేదు. 1919లో జాతీయోద్యమం ప్రారంభించినరోజు నుంచి ఈ నాటివరకు నిర్భయత్వంతో ఉన్నాముగాని ఎప్పుడూ జంకలేదు ఇది subjectiveగా తీసుకొనుటకాదు, ఈ సమస్య objective గా తీసుకొంటున్నాను. Objectiveగా ఉన్న realitiesను తీసుకోవాలి. ఏదో ఈ elections కోసం చెప్పడంలేదు. Electionsలో ఈ తడవ సంజీవరెడ్డిగారు ఓడిస్తానన్నా.రు

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఆమాట అనలేదు, ఓడిస్తానని అననేలేదండీ (నవ్వులు)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అట్లా అయితే సరే.

Mr. Speaker : Please do not speak in that spirit !

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అందువల్ల ఎలెక్షన్సు కోసం ఎలెక్షన్సు కావాలనికూడ కాదు, కాని మనం దేనికైతే జీవితాలను అంకితంచేశామో గాంధీగారు చెప్పినది ఒకటే ఉన్నది. గాంధీగారితో కొన్నివిషయాలలో అభిప్రాయభేదం ఉన్నప్పటికీ basic principlesలో నా lifeలో వారు ఇప్పటికీ వున్నారు. Voluntary poverty ఒకటే. మనిషికి నష్టాలు వస్తున్నప్పుడు దానికి నివారణోపాయం ఏమంటే తనకంటే కష్టాలలో ఉన్న వారిని జ్ఞాపకం తెచ్చుకోమన్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : గాంధిగారి పేరు ఏందుకు తెస్తారు ? He is too big a person to be brought in this small affair, We are all too far away from Mahatma Gandhi. Gandhism theory పైన అసెంబ్లీలో ఉపన్యాసం చెప్పడానికి పనికివస్తుందేగాని-how many of us including Gopalakrishnayya are able to follow him? Therefore, let us not bring in that great man for this small debate of salary and try to exploit his name.

Sri Vavilala Gopalakrishnayya : It is very unfortunate, Sir, I am not going to exploit anybody. నన్ను గురించి కొన్ని సమస్యలు తెచ్చారు గనుక నేను చెప్పాల్సివచ్చింది ; లేకపోతే చెప్పనక్కరలేదు

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : మాసమస్యలు చెప్పండి, గాంధిగారిపేరు తేవద్దు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నాకు ఏ inspiration ఉన్నదో, ఆ inspiration జ్ఞాపకం చేస్తున్నాను. అంతకన్న ఏమిలేదు. ఆరోజున ఎప్పుడైతే జాతీయోద్యమంలో దిగామో, ప్రధానమైన ఆదర్శములున్నవి. వాటిని గురించి ఆలోచించుకొన్నప్పుడు......

Mr. Speaker : It is all besides the point. After all you have given notice of an amendment. Why go on replying

to all the points raised by the Chief Minister, Speak on the amendment. Unfortunately we have no time.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను చెప్పేది బయటి పరిస్థితులు ఏమీటా అని ఆలోచిస్తే రు. 100లు వచ్చేదానికి 1 రూ. చేర్చడమా ? తగ్గించడమా, అనేది జీవితంలో ప్రధానమైన సమస్య. అందువల్ల అదనంగా చేర్చుకుందామా ? ఉన్నదానితో సంతృప్తిపడదామా అనేది తేల్చుకోవాలి, అందరి సంతృప్తితోటి మన సంతృప్తి ఉంటుంది గనుక ఇందులో రు 150 లు as it is గాఉంచమంటే అది సరైన అమెండ్ మెంటు కాదుగనుక తోసివేస్తారేమోననే అభిప్రాయంతో 1 రూ, తగ్గించాలని చెప్పిన ఉద్దేశం అది. కనుక as it isగా ఉంచాలన్నాను.

Mr. Speaker :— I suppose, no more members are speaking:

The question is :

"In clause 2 for the words "two hundred rupees" substitute the words " three hundred rupees".

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

(3) "In clause 2 for the words " two hundred rupees." substitutc the words "two hunddred and fifty rupees".

The amendment was adopted.

Mr. Speaker :—The amendment No. 2 of Sri Vavilala Gopalakrishnayya is out of order. Now, I shall put the amendment No. 1 of Sri C. D. Naidu to vote.

The question is :

(1) "Delete clause 2."

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"That Clause 2, as amended, do stand part of the Bill."

The motion was declared adopted.

Sri Vavilala Gopalakrishnaiah demanded a poll and the House divided :

Ayes : 125 Noes : 44

The motion was adopted.

Clause 2, as amended, was added to the Bill.

Clause 1

Mr. Speaker : The question is :

" That Clause 1 do stand part of the Bill "

The motion was adopted.

Clause 1 was added to the Bill.

Preamble

Mr. Speaker : The question is :

"That Preamble do stand part of the Bill.

The motion was adopted.

Preamble was added to the Bill.

Sri N. Sanjeeva Reddy : Sir, I beg to move :

"That the Andhra Pradesh Pavment of Salaries and

Removal of Disqualifications (Amendment) Bill, 1963. be read a third time."

Mr. Speaker : Motion moved.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఈ బిల్లు సందర్భములో ఒక విషయం చెప్పారు. ఇదివరలో ఆర్థిక మంత్రిగారు వప్పుకొనకపోయినా, ఇప్పుడు ముఖ్యమంత్రి గారయినా 1 కోటి రూపాయలైనా N. G. Os. విషయంలో ఆలోచిస్తున్నామని చెప్పినదానికి అభినందిస్తున్నాము. ఆ కోటికి ఇంకొక కోటి కలిపితే కొంతవరకు కోరిన దానికి సమీపంలోకి వస్తుంది ; రావచ్చును. దానితోపాటు ముఖ్యమంత్రిగారు ఈ చర్చలో ఒక విషయం తెచ్చారు. ఈ బిల్లు ప్యాస్ చేస్తే, ఆ ప్రకారం నిర్బంధించడంలేదని కావలసినవారు తీసుకోండి, అవసరంలేనివారు మానివేయండి అని చెప్పారు. మాపార్టీ వరకు ఇదివరకు తీసుకొనేటటువంటి దానిలోకూడ మా పార్టీ కార్యక్రమాలకోసం, ప్రజాకార్యక్రమాలకోసం మా ప్రయాణం ఖర్చులు, అవిగాక నెలకు రు. 40, 50ల వరకు ప్రతిఒక్కరూ ఇతర ఇబ్బందులు ఎన్నివున్నా, ఇవ్వడం జరుగుతోంది. ఇప్పుడు ఇది ప్యాసయినతరువాత ఈ డబ్బు తీసుకొనకుండా గవర్నమెంటు ఖజానాలోకి పంపి అక్కడనుంచి దుర్వినియోగంలోకి పోయేదానికిమాత్రం మేము బాధ్యులంకాము. ఈ డబ్బు తీసుకొన్న తరువాతకూడ మరింత అదనంగా మా పార్టీ కార్యకలాపాలకు ప్రజా కార్యక్రమాలకు ఖర్చుపెట్టక తప్పదు, అది జనరల్‌గా మాపార్టీవిధానం. అది ఇప్పటినుంచియేకాదు ; 10, 15 ఏండ్లనుంచీ చేస్తూవచ్చాము. అందుచేత ఒకప్రక్క మేము మొదటి ఉపన్యాసంలో చెప్పినప్పుడు ఈ రోజున వున్న పరిస్థితులలో అనేక అవసరాలు వున్నప్పటికి ఇది పెంచడం మంచిదికాదని చెప్పాము. ఇప్పుడు ఇచ్చే దానిలో కుదించుకుంటే సరిపోతుంది. పెండ్లికానివారు, వావిలాల గోపాలకృష్ణయ్య లాంటివారుగాక, పెళ్ళిఅయినవారికి, బిడ్డలు ఉన్నవారికికూడ ఇతర ఆస్థులు లేకపోయినప్పటికీ, ఇది కుదించుకుంటే సరిపోతుంది, సాధ్యంకాదని అనడంలేదు. కొంతమందికి సాధ్యంకాకపోవచ్చును ; ఆస్తులు ఇతర ఆదాయాలు ఉన్నవారి విషయంలోకి పోవడం లేదు. ఏమయినప్పటికీ ఇది ప్యాస్ చేసినప్పుడు దీనిని ప్రజా కార్యక్రమాలకు మాపార్టీ వినియోగిస్తుంది. అయితే పార్టీకమిటీలో కూర్చొని. ఇది తీసుకొనడమా, లేదా, అనేది నిర్ణయించిన తరువాత ఈ అదనంగా పెంచినది తీసుకోమని పార్టీ నిర్ణయిస్తే ఆ నిర్ణయం ప్రకారం తీసుకుంటే అది మాస్వంత వ్యవహారాలకు కాకుండా, ఎక్కువ భాగం పార్టీ నిర్మాణ కార్యక్రమాలకోసం ఖర్చు పెట్టబడుతుంది. ఆ విషయాన్నికూడ ఈసభలో చెప్పవలసిన అవసరం ఉన్నదని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ సి. బాలిరెడ్డి : అధ్యక్షా, నేను U. D. F తరపున విన్నపం చేయదలచుకొన్నాను. ఈ ఎక్కువ డబ్బు పూర్తిగా ప్రజాసేవకే ఉపయోగించాలనుకున్నాము. అసెంబ్లీలోనే మా పార్టీ ఉన్నది కాబట్టి ఇతరత్రా ప్రజానీకానికి సంబంధించి, ఊరికే సభ్యులుగా గాక, సేవచేయదలచుకొన్నాము. ఈ డబ్బు మాత్రమే కాదు, ఇంటినుంచి కూడ డబ్బు తెచ్చుకొని ఖర్చుపెట్టుకునే అలవాటు పడిన పార్టీ మాది. (నవ్వు) కాబట్టి ఈ డబ్బు కూడ ప్రజాసేవకే ఉపయోగిస్తామని చెబుతున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి : I am glad, Sir. ఎవరో తీసుకోవద్దు అనుకునే వారికి చెప్పానుగాని ఇది తీసుకొని ఎక్కువ సేవ చేయమనే నా కోరిక కూడ. ఇది తీసుకొనకుండా వదిలిపెట్టినంత మాత్రాన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంయొక్క ఆర్థిక పరిస్థితులు బాగుపడతాయని కాదు. తీసుకొని ఎక్కువ సేవ చేయడానికి అవకాశం ఉంటుందని చెప్పాను. మానివేయమని చెప్పింది కాదు. ఈ బిల్లు 3rd reading pass చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker : The question is·

"That the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1963, be read a third time."

The motion was declared adopted.

Sri P. Sundarayya : I press for a division.

The House divided.

Ayes 125 : Noes 40.

The motion was adopted.

THE ANDHRA PRADESH (TELANGANA AREA) LAND REVENUE (AMENDMENT) BILL, 1963

(As reported by the Regional Committee)

Sri N. Ramachnndra Reddy : Sir, I beg to move :
"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue

(Amendment) Bill, 1963 (as reported by the Regional Committee) be read a second time.

Mr. Speaker : Motion moved.

Mr. Speaker : Have you anything to say ?

Sri N. Ramachandra Reddy : Nothing, Sir.

Sri A. Venkateswara Rao : Sir,....

Mr. Speaker : Just a minute, please be brief. There are four more Bills. If the House is prepared to sit till about 2.00 P. M. today, it will be possible for us to finish them off. Otherwise, we have to sit in the afternoon also At 5.00 P. M. today, we have a meeting.

Sri T. Nagi Reddy : Are there many more Bills for tomorrow ?

Mr. Speaker : Yes.

Sri T. Nogi Reddy : We have no objection; instead of sitting in the afternoon again, we can as well finish off these bills now itself, as early as possible.

శ్రీ కె. యల్. నరసింహారావు : రేపు ఒకటే బిల్లు ఉన్నది. దానిని సెలక్టు కమిటీకి పంపిస్తున్నారు. ఇప్పుడు అయినంత వరకు తీసుకొని తతిమ్మాది రేపు చూడ వచ్చును.

Mr. Speaker : There is time. I have no objection.

Sri N. Sanjeeva Reddy : I would like to tell the House that the King of Jordon is arriving here at 2.30 P. M. If we sit till 2.00 P. M., we will have then to go home, have

our lunch and then proceed to aerodrome to receive the guest. I am afraid some of the hon. members also wish to come to the aerodrome. Even for those of us who are having cars, it may not be possible to reach the aerodrome before 2.30 P. M., if the House sits till 2.00 P. M. When an honoured guest is coming, we are expected to be at the aerodrome and it would be impossible for us to go, if we sit here till 2.00 P. M.

Mr. Speaker : Then we will go on as much as possible now. Tomorrow within the two hours alloted, we must be able to finish off the remaining work of today

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, చాలా రోజులనుండి తెలంగాణాలోని షిక్మీదారుల వైపునుండి ప్రభుత్వానికి మెమోరాండము లిచ్చి, వత్తిడి చేసిన ఫలితంగా ఈ బిల్లు మన ముందుకు రావడం జరిగింది. షిక్మీదారులకు కొన్ని హక్కులు ఉన్నప్పటికి వారంతట వారు తమ హక్కులు ఉపయోగించకుండా చాలా కాలంగా వారు అలాగే ఉండటం జరుగుతూ ఉంది. ఎంతోమంది షిక్మీదార్స్ భూములు కొన్నప్పటికీ, అవి కాగితాలమీద వ్రాయకుండా. సేల్ డీడ్స్ వ్రాయకుండా, రిజిష్టర్ కాకుండా ఉంది, మళ్ళీ పట్టేదారీ అనేక తరాలుగా యీ షిక్మీదారుల దగ్గర నుండి వసూలుచేసుకోవటం జరుగుతున్నది. ఈ సందర్భంలో షిక్మీదారులు ప్రభుత్వంమీద వత్తిడి తీసుకురావటం చాలా కాలంనుండి జరుగుతూ ఉంది. ప్రభుత్వం యీ అవసరం గుర్తించి తప్పనిసరిగా యీ షిక్మీదారులు కంపల్సరీగా పట్టేదార్లు అయ్యేటట్లు టెనన్సియాక్టులోని సెక్షన్ 38-ఇ-లోని మోస్తరుగా, ఆ లైన్సులో తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే రీజినల్ కమిటీలో కూడ ప్రభుత్వానికి నచ్చజెప్పటానికి ప్రయత్నం చేయుటం జరిగింది. అంతేకాకుండా రీజినల్ కమిటీలో ఇంకో మార్పు కూడ తీసుకురావటం జరిగింది. షిక్మీదారు కొంత డబ్బు డిప్యూటీ కలెక్టర్ ఏర్పాటుచేసిన నిర్ణీత టైమ్‌లో చెల్లించని ఎడల లాండ్ రెవిన్యూ ఎరియర్స్‌గా తీసుకోడానికి అవకాశం కల్పించబడింది. ఆ రకంగా యీ బిల్లు తెచ్చినందుకు రెవిన్యూ మంత్రిగారు అభినందనీయులు, కేవలం ఈ చట్టం చేసినంత మాత్రమున లాభంలేదు. ఈ చట్టాన్ని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా అమలు జరపాలని కోరుతున్నారు. ఈ బిల్లులో ఒకవైపు లాండ్ రెవిన్యూ ఎరియర్స్‌గా వసూలు చేయటానికి అవకాశం కల్పిస్తూ రెండవవైపు "మొట్టమొదట ఇతర ఆస్థిమీద దానిని

వసూలు చేయబడుతుందని, ఇతర ఆస్థి లేకపోతే ఆ భూమిమీద వసూలుచేయబడుతుందని వ్రాశారు. అది అనవసరము. లాండ్ రెవిన్యూ రికవరీ యాక్టుక్రింద వసూలు చేయబడుతుంది అన్నప్పుడు దానికి పద్ధతులు ఉండనే ఉన్నవి. ఆ ప్రకారం చేసుకోవచ్చును గాని, ఇందులో రెండు పద్ధతులు సూచిస్తే రెవిన్యూ ఉద్యోగస్థులు ఇందులో రెండవ పద్ధతి కూడ పెట్టారు గాబట్టి, యీ రెండవ పద్ధతి మీదనే పోతామని అంటారు. ఆ రెండు విషయాలు డిలీట్ చేయాలి. మిగతాది అంతా మేము అంగీకరిస్తున్నాము. ఇప్పుడు షిక్మీదారులు కొన్ని వేలమంది ఉన్నారు. కాబట్టి యీచట్టం ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ప్రభుత్వం అమలుజరపాలని కోరుతున్నాను. వాళ్ళందరికీ యీ హక్కులు కల్పించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి : అధ్యక్షా. ఇప్పుడు తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ లాండ్ రెవిన్యూ అమెండ్‌మెంట్ బిల్లుకు స్వాగతం ఇస్తూ నేను అందులో ఉన్న కొన్ని లోపాలను మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలో ఇనాము, మక్తా బంజరు ఇజారా గ్రామాలు కొన్ని వందలు ఉన్నవి. ఆ వందల గ్రామాలలో కొన్ని వేల కుటుంబాలు ఆ భూములు చేసుకొంటున్నారు. కొన్ని లక్షల ఎకరాల భూమి వారి చేతిలో ఉంది. 1317 ఫసలీలో ప్రభుత్వం యీ షిక్మీదారీయొక్క హక్కులు గుర్తిస్తూ చట్టం చేశారు. అది చేసి పది, పన్నెండు సంవత్సరాలు అయినప్పటికీ మొత్తం తెలంగాణాలో ఉన్నటువంటి తొమ్మిది జిల్లాలలో వున్న ఆ రైతులకు షిక్మీదారీ హక్కులు ఇవ్వబడలేదు. దానిని దృష్టిలో ఉంచుకొని డిప్యూటీ కలెక్టరు చొరవ తీసుకుని బంజరు ఇనాము గ్రామాలలో ఉన్న రైతులకు యీ షిక్మీదారీ సర్టిఫికేట్స్ ఇవ్వటం, వారిని పట్టాదార్లుగా గుర్తించటం జరగాలి అన్నది ఇందులో ప్రధానంగా తీసుకువచ్చారు అది సంతోషకరమైన విషయము. ఇది ఒక సంవత్సరంలో అమలు జరగాలని ఉంది. అది కూడ సంతోషించవలసిన విషయమే అయితే అది ఒక సంవత్సరంలో జరుగుతుందన్న ఆశ నాకు లేదు. మన డెవలప్‌మెంట్ కమిటీకి రెవిన్యూ మంత్రిగారు వచ్చి మునుముందు తహశీల్‌దార్స్‌కు కలెక్టర్స్‌కు ఈ పని ఒక సంవత్సరంలో పూర్తిచేయవలెనని ఆ విధంగా పూర్తి చేసినట్లయితే, వారి రికార్డుదృష్టి యందుంచుకుని వారికి ప్రమోషన్ ఇవ్వటం గాని. ప్రెయిజెస్ ఇవ్వటం గాని జరుగుతుందని ఉత్తర్వులు ఇవ్వబడతాయని చెప్పారు, చాలా సంతోషము. ఆ విధంగా చేస్తే, తహశీల్‌దార్స్, కలెక్టర్స్ పాటుపడి ఆ లాండ్ రికార్డ్స్ అన్నీ కంప్లీట్ చేస్తారు. ఆ విధంగా ప్రభుత్వం జి. ఓ ఇష్యూ చేసి ఎప్పటికప్పుడు చెక్ చేసి ఒక సంవత్సరంలో యీ పనులు ముగిసేటట్లు తగు చర్యలు తీసుకోవాలని మనవిజేస్తున్నాను. ఇనాము బంజరు మక్తా గ్రామాలలోని చాలామంది రైతులు షిక్మీదారులుగా గుర్తించబడలేదు, కొందరు పన్నెండు సంవత్సరాల క్రిందట

తహశీల్ దార్స్ డిప్యూటీ కలెక్టర్ వద్ద అప్లికేషన్ పెట్టారు. అప్పుడు ఆ పట్టేదార్లు ఇనాందార్లు, బంజరుదార్లు వెళ్ళి వీరు షిక్మీదారులు కారని చెప్పిన ఫలితంగా పది సంవత్సరాల నుండి కలెక్టర్ ఆఫీస్ లో తహసీల్ ఆఫీసులలో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నవి. భువనగిరి తాలూకా గుళ్ళగూడెంలో 1400 ఎకరాలు ఉంది. పటేల్ గూడెంలో 1600 ఉంది ఈనాటివరకు అక్కడి షిక్మీదారుల హక్కు గుర్తించబడలేదు. వారు కోర్టుల చుట్టూ తిరిగి వేసారి పటేల్ గూడెంలో ఆ బంజరుదార్లకు 40 వేల రు.లు ఇచ్చి ఆ భూమి కొన్నారు ఈ తొమ్మిది జిల్లాలలో ఇటువంటి భూమి వందల ఎకరాలు ఉన్నవి ఒక సంవత్సరంలోపల ఖచ్చితంగా యీ పనంతా పూర్తికావాలని తహశీల్ దార్లకు, కలెక్టరుకు జి. ఒ ఇష్యూచేసి,ఒక సంవత్సరంలోపల పూర్తిగా వారి పట్టా హక్కులు గుర్తించి వారిని పట్టేదార్లుగా చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

श्री रामचन्द्रराव देशपांडे (नारायणखेड) : अध्यक्ष महोदय । मैं इस संबन्ध में सिर्फ दो छोटी सी सूचनाओं करना चाहता हूं ।

मैंने सीलेक्ट कमेटी में भी यह सूचनाओं रखने का प्रयत्न किया था । कमसे कम इस समय इनको स्वीकार करलियाजाये तो अच्छा होगा । क्लाज़ २ में मेरी सूचना यह है कि :

After the words "in the prescribed manner" (inClause 2 (Section 67-A (ii), add the following :

'and after providing a reasonable opportunity to the effected Pattedar to make representations, if any '

Mr. Speaker : Have you given any amendments ?

Sri Ramachandra Rao Deshpande : No. I am making my suggestions. It is left for the hon. Minister to accept them if he so feels. But let me make my observations on the Bill

My next suggestion is : In Clause 2 (67-A(iii), delete the existing sub-clause and substitute the following sub-clause in its place :

'Where a Shikmidar is declared to be a pattedar in respect of any land under clause (i) or Clause (ii) and has received the price payable thereof from the shikmidar,the Deputy Collector shall give notice to the pattedar and the Shikmidar who is declared as pattedar and to all other persons who appear to him to be interested, of the date, time and place at which he proposes to enquire into the matter and on the completion of the enquiry, he shall determine the reasonable price payable for the land by the Shikmidar to the former Pattedar.'

जिन लोगों को सरटिफिकेट इश्यु हो चुके हैं में उनके संबन्ध में नहीं कहरहा हुं । लेकिन जिनको भविश्य में सरटिफिकेटस इश्यु होंगे कमसे-कम उनको समय दें कि यदि वे कुछ कहना चाहें तो कहें और इनके बाद सरटिफिकेटस इश्यु हों तो अच्छा होगा ।

इसके बाद क्लासेस ३ और ४ के संबन्ध में मेरी यह सूचना है कि सब-क्लास ४ को निकाल दियाजाये और ३ को इस प्रकार रीड्राफ्ट करलें तो अच्छा होगा ।

"Delete the sub-clause while retaining the proviso with the amedment substitute the figures 1963 for the figure 1952.

इन छोटिसी सूचनाओं को यदि स्वीकार करलियाजाओ तो मैं समझताहूं । कि इस विधेयक को अच्छी तरह से कार्यान्वित करने में मदद मिलेगी ।

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, దీనిలో నేను పెద్ద ఉపన్యాసం చేయవలసిన అవసరం లేదనుకొంటున్నాను. ఇన్‌ఫార్మల్‌డిస్కషన్స్‌లో. రిజినల్‌కమిటీలో క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అందరూ మేక్సిమమ్ బెనిఫిట్స్ ఏవైతే కోరారో, వాటన్నింటిని అంగీకరించాము. ఆసామీకి రావలసిన బెనిఫిట్స్ వారికి అనుభవంలో వచ్చుటకు, అవసరమైన అమెండ్‌మెంట్స్ అన్నీ ఒప్పుకోవటం జరిగింది. కనుక ప్రత్యేకంగా ఇప్పుడు సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. వేరే ఎగ్జిక్యూటివ్ ఇన్‌స్ట్రిక్షన్స్ తప్పకుండా ఉద్యోగులకు ఇవ్వటం జరుగుతుంది. సాధ్యమైనంత త్వరలో యీ ఆసామీ షిక్మీలను అందరినీ పట్టేదార్లుగా మార్చడానికి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది.

Mr. Speaker : The question is.

That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963 (as reported by the Regional Committee) be read a second time.

The motion was adopted.

Clauses 2 and 1 and Preamble

Mr. Speaker : The question is :

That Clauses 2 and 1 and Preamble do stand part of the Bill.

The motion was adopted.

Clauses 2 and 1, and Preamble were added to the Bill

Sri N. Ramachandr Reddy : Sir, I beg to move.

"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963 (as reported by the Regional Committee) be read a third time.

Mr. Speaker : Motion moved. (Pause)

Mr. Speaker The question is :

That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963 (as reported by the Regional Committe) be read a third time.

The motion was adopted

THE ANDHRA PRADESH (TELANGANA AREA) TENANCY AND AGRICULTURAL LANDS (AMENDMENT) BILL 1963

(As reported by the Regional Committee)

Sri N. Ramachandra Reddy : Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment)Bill,1963 as reported by the Regional Committee, be read a second time".

Mr. Speaker : Motion moved (Pause)

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1963 as reported by the Regional Committee, be read a second time."

The motion was adopted

We shall have this tomorrow. There are also amendments to this Bill.

1.30 P. M The House then adjourned till Half-past Eight of the clock on Friday, the 13th December, 1963.